అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

శుక్రవారం 6-10-2023

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 9 | సంచిక : 228 | Published from Karimnagar, Rangareddy, Hyderabad, Khammam | 12 పేజీలు | వెల : 6.50



అనుదినం... జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
శుక్రవారం 6-10-2023
12 పేజీలు వెల : 6.50
సంపుటి : 9 సంచిక : 228
Published from Karimnagar, Rangareddy, Hyderabad, Khammam


అభివాదం చేస్తున్న సుభాషిణి అలీ
మాట్లాడుతున్న మరియం ధావలే

బీజేపీని గద్దెదించాల్సిందే
మహిళా రిజర్వేషన్ చట్టంతో మోడీ మరో మోసం

మహిళా వ్యతిరేకి బీజేపీని గద్దెదించాల్సిందే నంటూ దేశ రాజధాని ఢిల్లీలో వేలాది మంది మహిళలు కదంతొక్కారు. ఆర్ఎస్ఎస్, బీజేపీ పాలన నుంచి మహిళలను, దేశాన్ని రక్షించాలని పిలుపునిచ్చారు. "బీజేపీ-ఆర్ఎస్ఎస్ కో హటావో, మహిళా , దేశ్ కో బచావో" నినాదంతో దేశ రాజధానిని ముట్టడించారు.బీజేపీ-ఆర్ఎస్ఎస్ పాలనలోని మహిళా వ్యతిరేక, ప్రజా వ్యతిరేక విధానాలను బట్టబయలు చేసేందుకు మూడు నెలల పాటు దేశవ్యాప్త ప్రచారం తరువాత మహిళలు రాజధానికి చేరుకున్నారు.. ప్లకార్డులు చేబూని మోడీ సర్కార్‌కు వ్యతిరేకంగా నినాదాలు హెూరెత్తించారు.

- ఇది ఎప్పటికి అమలులోకి వస్తుందో తెలియదు : ఐద్వా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీమతి టీచర్, మరియం ధావలే
- చలో ఢిల్లీ మహిళా ర్యాలీలో కదంతొక్కిన మహిళా లోకం
- ప్రజా సంఘాలు, సీపీఐ(ఎం) ఎంపీల సంఘీభావం

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో గురువారం జంతర్ మంతర్లో నిర్వహించిన "చలో ఢిల్లీ" ర్యాలీకి కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు వేలాది మంది మహిళలు హాజరయ్యారు.మహిళల హక్కులపై దాడి, దేశంలోని ప్రజాస్వామ్య, లౌకిక తత్వాలు బలహీనపడటాన్ని వ్యతిరేకించారు. జంతర్ మంతర్ వద్ద జరిగిన బహిరంగ సభకు ముందు దేశ రాజధానిలోని వివిధ ప్రదేశాల నుంచి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ర్యాలీలు చేపట్టారు. ర్యాలీలో ఐద్వా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పీకే శ్రీమతి టీచర్, మరియం ధావలే మాట్లాడుతూ మహిళా రిజర్వేషన్ చట్టంతో మళ్లీ మహిళలను మోసం చేసేందుకు మోడీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విమర్శించారు. ఇది ఎప్పటికి అమలులోకి వస్తుందో తెలియదని అన్నారు. 2014లో మహిళలను ఆకట్టుకునే వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన బీజేపీ అత్యంత ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేసిందని ధ్వజమెత్తారు. ధరల పెరుగుదల, నిరుద్యోగం, ఆకలి, హింసకు మహిళలే ఎక్కువగా బాధితులని అన్నారు. వంట గ్యాస్ ధర పెంచి మహిళలకు బీజేపీ మరిన్ని కష్టాలను తెచ్చి పెట్టిందని విమర్శించారు. మహిళలపై హింస, దాడులు పెరుగుతున్నాయని, ఎన్సీఆర్బీ రిపోర్టులు ...11లో



హైదరాబాద్‌లో

దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ
జర్నలిస్టులపై ఉపా చట్టమా? ఇది ప్రాథమిక హక్కులకు భంగమే

- మీడియా స్వేచ్ఛను హరిస్తే ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసినట్లే
- న్యూస్‌క్లిక్‌కు మద్దతుగా జర్నలిస్టులు నిర్వహించిన నిరసన ర్యాలీలో జస్టిస్ సుదర్శన్‌రెడ్డి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

జర్నలిస్టులపై ఉపా చట్టం కింద కేసు నమోదు చేస్తారా? ఇది రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులకు భంగం కల్గించడమేనని సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి బి.సుదర్శన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ కొనసాగుతోందని విమర్శించారు. పాలకులు మీడియా స్వేచ్ఛను హరించడమంటే, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనన్నారు. దేశ రాజధాని ఢిల్లీలో న్యూస్‌క్లిక్ మీడియా సంస్థపై, జర్నలిస్టులపై జరిగిన దాడులను నిరసిస్తూ గురువారం హైదరాబాదులో ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్, టీయూడబ్ల్యూజే దాని అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. మీడియా సంస్థలు, జర్నలిస్టులపై కేంద్ర ప్రభుత్వ ఉక్కుపాదాన్ని నిరసిస్తూ రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో జర్నలిస్టులు గర్జించారు. మీడియా స్వేచ్ఛను హరిస్తే ఖబడ్దార్, ఢిల్లీ పోలీసుల వైఖరిని ఖండిస్తున్నాం. భావ ప్రకటన స్వేచ్ఛను కాపాడుదాం, రాజ్యాంగ హక్కులను గౌరవిద్దాం అంటూ జర్నలిస్టులు చేసిన నినాదాలు మారుమ్రోగాయి. ఆయా ప్రజాసంఘాలు, సామాజిక కార్యకర్తలు ఈ ఆందోళన కార్యక్రమానికి సంఘీభావం ప్రకటించారు.. అనంతరం ట్యాంక్ బండ్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఐజేయూ అధ్యక్షులు కే.శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నియంతృత్వ వైఖరిని ముక్తకంఠంతో ఖండించాలని కోరారు. కేంద్రంలో ప్రభుత్వం ...10లో

ప్రజాస్వామ్యంపై దాడి

- న్యూస్‌క్లిక్‌పై దాడిని ఖండిస్తూ ప్రముఖ రచయితలు కార్యకర్తల ప్రకటన



న్యూఢిల్లీ : న్యూస్‌క్లిక్ కార్యాలయాలు, జర్నలిస్టులపై జరిగిన దాడిని ఖండిస్తూ ప్రముఖ రచయితలు, కార్యకర్తలు ఒక ప్రకటన చేశారు. అంతర్జాతీయ బుకర్ ప్రైజ్ గ్రహీత గీతాంజలి శ్రీ, రామన్ మెగసెసె అవార్డు గ్రహీతలు పి.సాయినాథ్, అరుణా రాయ్, రచయితలు కె.ఆర్.మీరా, పెరుమాళ్ మురుగన్, రామచంద్ర గుహ, వి.గీత, గాయకులు టి.ఎం.కృష్ణలు ఢిల్లీ పోలీసుల చర్యను ఖండిస్తూ ఈ ప్రకటనపై సంతకాలు చేశారు. నిజాన్ని నిర్భయంగా చెప్పే జర్నలిస్టులను ప్రభుత్వం వేధిస్తోందని, దూషణలకు గురి చేస్తోందని ఆ ప్రకటనలో వారు ...10లో

ఎఫ్ఐఆర్ కాపీని అందజేయండి

- ఢిల్లీ పోలీసులకు కోర్టు ఆదేశం
- విచారణకు రావాలని జర్నలిస్టులకు ఢిల్లీ పోలీసులు మళ్లీ సమన్లు



వివరాలు 10లో..

జర్నలిస్టుల అరెస్టుల పై ఐక్యరాజ్యసమితి ఆందోళన

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో



దేశంలో మీడియా స్వేచ్ఛపై జరుగుతున్న దాడి, జర్నలిస్టుల నిర్బంధంపై ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల కమిషనర్ కార్యాలయం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. "ఢిల్లీలోని జర్నలిస్టులపై దాడులు ...10లో



దేశాన్ని కాపాడాలంటే బీజేపీని ఓడించాలి


- స్టీల్‌ప్లాంట్ రక్షణ పోరాటానికి 'ఇండియా'లో పార్టీలను సిద్ధం చేస్తాం : సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి
- విశాఖలో ఉక్కు రక్షణ సభకు భారీగా తరలొచ్చిన ప్రజలు

గ్రేటర్ విశాఖ :దేశ ప్రజల సంపదైన వైజాగ్ స్టీల్‌ప్లాంట్, ఇతర ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవాలంటే కేంద్రంలో బీజేపీని 2024 ఎన్నికల్లో ప్రజలు ఓడించాలని సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి పిలుపునిచ్చారు. అప్పుడే రాజ్యాంగాన్ని కాపాడుకుని మతోన్మాదులను తరిమికొట్టినవాళ్లమవుతామని అన్నారు. గురువారం సాయంత్రం కూర్మన్నపాలెం ...10లో

హస్తం హవా
మొరాయిస్తున్న కారు

- వాడుపట్టిన కమలం
- స్థిరంగా గాలి పటం
- కీలకంగా మారనున్న కమ్యూనిస్టుల ఓట్లు
- అంచనాలు వెల్లడించిన లోక్‌పోల్





నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

వచ్చే ఎన్నికల్లో అనుహ్య ఫలితాలు రాబోతున్నట్టు లోక్‌పోల్ సర్వే వెల్లడించింది. కర్నాటక ఎన్నికల్లో ఆ సంస్థ అంచనాలు నిజం కావడంతో తెలంగాణ ప్రజల్లో ఈ సర్వే పట్ల ఆసక్తి నెలకొంది. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ హవా కొనసాగనుందని పేర్కొంది. ఇప్పటికే తెలంగాణలో ఆ పార్టీ అధికారంలోకి వస్తుందని టాక్ వినిపిస్తోంది. కర్నాటకలో కాంగ్రెస్ పార్టీకి 129-134 స్థానాలు, బీజేపీకి 59-65 స్థానాలు వస్తాయని గతంలో ఆ సంస్థ అంచనా వేసింది. ఎన్నికల ఫలితాల్లోనూ అదే నిజమైంది. ఆగష్టు 10 నుంచి సెప్టెంబరు 30 వరకు రాష్ట్ర వ్యాప్తంగా లోక్‌పోల్ సర్వే నిర్వహించింది.ముఖ్యంగా బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య ఎన్నికల పోరు నెలకొన్నట్టు తెలిపింది. ఎన్నికల హామీలు అమలు చేయడంలో వైఫల్యం, స్థానిక నేతలపై ప్రజల అసంతృప్తితో బీఆర్ఎస్ ప్రభుత్వంపై పెరిగిన వ్యతిరేకత కారును వెంటాడుతున్నదని సర్వే పేర్కొంది.అధికార పార్టీ ఎమ్మెల్యేలు సొంత పార్టీ నేతలను పట్టించుకోకుండా ఏకపక్షంగా వ్యవహరించడాన్ని ఎత్తిచూపింది. ఎమ్మెల్యేలను ఓడించాలనే కసి గులాబీదళంలో పెరిగిందనే అంశాన్ని ప్రస్తావించింది. దీంతో హ్యాట్రిక్ సాధించాలనుకుంటున్న కారుకు బ్రేకులు పడబోతున్నాయనే సంకేతాలను ఇస్తోంది. ఎన్నికల్లో కచ్చితంగా కారు మొరాయించే అవకాశం ఉందని పేర్కొంది. లోక్‌పోల్ సర్వే ఫలితాల్లో బీఆర్ఎస్‌కు, కాంగ్రెస్‌కు మధ్య 16 సీట్ల తేడా చూపింది. ఎన్నికల్లో ఏమాత్రం తేడా వచ్చినా ఫలితాలు తారుమారయ్యే అవకాశం ఉన్నది. ఈ నేపథ్యంలో కమ్యూనిస్టుల ఓట్లు కీలకంగా మారనున్నాయని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. కమ్యూనిస్టులు ఎటు వైపు ఉంటారో, ఆ పార్టీకి గెలుపు అవకాశాలు ఎక్కువగా ఉంటాయని చెబుతున్నారు. దాదాపు 35 నుంచి ...11లో

నేటినుంచి ముఖ్యమంత్రి అల్పాహారం
నియోజకవర్గానికి ఓ పాఠశాలలో అమలు

- దసరా తర్వాత అన్ని స్కూళ్లకు విస్తరణ
- 27,147 బడుల్లో 23 లక్షల మందికి ప్రయోజనం
- మెనూ విడుదల చేసిన ప్రభుత్వం
- ఒక్కో రోజు ఒక్కో వంటకం
- రావిర్యాలలో ప్రారంభించనున్న మంత్రులు హరీశ్‌రావు, సబిత



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం మరో వినూత్న పథకానికి శ్రీకారం చుట్టనుంది. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు పౌష్టికాహారంతో కూడిన అల్పాహారాన్ని అందించాలని నిర్ణయించింది. శుక్రవారం రంగారెడ్డి జిల్లా మహేశ్వరం ...11లో

మతరాజకీయాలు చేసే వాళ్లు అవసరమా?
ఢిల్లీ, గుజరాత్ పెద్దలకు గులాంగిరి చేసేవాళ్లను నమ్మొద్దు : మంత్రి కేటీఆర్

- షాద్‌నగర్, వికారాబాద్ నియోజకవర్గాల్లో పర్యటన



నవతెలంగాణ-వికారాబాద్ ప్రతినిధి

ప్రజల బాగోగులు మరిచి ఢిల్లీ, గుజరాత్ పెద్దలకు గులాంగిరి చేసే వారిని ఎన్నికల్లో గెలిపిస్తే రాష్ట్రం ఎలా అభివృద్ధి చెందుతుందని పురపాలక, ఐటీ శాఖ మంత్రి తారక రామారావు (కేటీఆర్) అన్నారు. సీట్లు అమ్ముకునే వాళ్లు, ఓట్లు కొనే వాళ్లు మనకొద్దన్నారు. మతాలపై రాజకీయాలు చేసే వారు మనకు అవసరమా అని ప్రశ్నించారు. గురువారం ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని షాద్‌నగర్, వికారాబాద్ నియోజకవర్గాల్లో కేటీఆర్ పర్యటించారు. షాద్‌నగర్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. కొత్తూరులో మున్సిపాలిటీ భవనాన్ని ప్రారంభించారు. వికారాబాద్ నియోజకవర్గంలో రూ.180 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయా నియోజకవర్గాల్లో ఏర్పాటు చేసిన బహిరంగ సభల్లో కేటీఆర్ మాట్లాడారు. దేశంలో, రాష్ట్రంలో 11 సార్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్.. అభివృద్ధి చేసిందేమీ లేదని, పైగా మళ్లీ అధికారం ఇవ్వాలని కోరడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్రంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి మరగుజ్జు రాజకీయం చేస్తున్నారని ఆరోపించారు. ప్రజలను తప్పుదారి ...11లో



ఎన్నికలకు రెడీ...
పారదర్శకంగా నిర్వహించేందుకు సిద్ధం

- ఇంటి నుంచే వయో వృద్ధులు, వికలాంగులకు ఓటు అవకాశం
- మద్యం, డబ్బు కట్టడికి హైటెక్నాలజీతో నిఘా వివరాలు 10లో..
- నిబంధనల మేరకే 22 లక్షల ఓట్ల తొలగింపు : సీఈసీ రాజీవ్ కుమార్

సాహిత్యంలో నార్వే రచయితకు నోబెల్
వినూత్న నాటకాలు, గద్య రచనలకు గొంతుకగా గుర్తింపు



స్టాక్‌హెూం : నార్వే రచయిత జాన్ ఫోస్సేకు ఈ ఏడాది సాహిత్యంలో నోబెల్ పురస్కారం దక్కింది. సోమవారం నుంచి వరుసగా నోబెల్ జ్యూరీ ఒక్కో రంగంలో పురస్కారాలను ప్రకటిస్తున్న సంగతి తెలిసిందే. సాహిత్య రంగంలో నోబెల్ పురస్కారానికి జాన్ ఫోస్సేని ఎంపిక చేసినట్టు జ్యూరీ గురువారం ప్రకటించింది. ఆయన వినూత్న నాటకాలు, గద్య రచనలు మాటల్లో చెప్పలేని ఎన్నో అంశాలకు గొంతుకగా మారాయని జ్యూరీ పేర్కొంది. 1959లో నార్వే పశ్చిమతీరంలో ఫోస్సే జన్మించారు. నాటకాలు, నవలలు, కవితా సంకలనాలు, వ్యాసాలు, చిన్న పిల్లల పుస్తకాలు , అనువాదాలతో వివిధ శైలిలో ఆయన రచనలు కొనసాగాయి. గద్యరచనలో గొప్ప పుస్తకం సెప్టోలజీని 2021లో పూర్తి చేశారు. డెట్ ఆండ్రీ నామ్నెట్, ది అదర్ నేమ్, ఉదా ఎర్ ఇన్ అన్నన్ వంటి వినూత్న రచనలు చేశారు.

చంద్రబాబుకు రిమాండ్ పొడిగింపు

- సెంట్రల్ జైలు నుంచి వీడియోకాన్ఫరెన్స్ ద్వారా కోర్టుకు హాజరు వివరాలు 10లో..

సమస్యలపై సర్కార్ స్పందించాలి
కలెక్టరేట్లను ముట్టడించిన ఆశాలు

- అడుగడుగునా పోలీసుల మోహరింపు
- హనుమకొండలో జుట్టుపట్టి లాగేసిన వైనం
- రంగారెడ్డిలో లాఠీచార్జి
- ఈడ్చుకెళ్లి పోలీసుస్టేషన్లకు తరలింపు
- లాఠీలకు వెరవని ఆశాల పోరాటం



తమ సమస్యల పరిష్కారం కోరుతూ.. 11రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడంతో ఆశా వర్కర్లు గురువారం తెలంగాణ వాలంటీర్ కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో కలెక్టరేట్లను ముట్టడించారు. సీఎం వెంటనే స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో ఆశాలను, సీఐటీయూ నేతలను పోలీసులు అడ్డుకోవడంతో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. కార్యాలయాల లోపలికి చొచ్చుకెళ్లేందుకు యత్నించిన వారిని అడ్డుకుని అరెస్టు చేశారు. రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ వద్ద లాఠీచార్జి చేశారు. హనుమకొండలో ఆశాల జుట్టు పట్టి లాగేశారు. ఈడ్చుకెళ్లి వ్యాన్లలో కుక్కి స్టేషన్లకు తరలించారు. ఈ క్రమంలో పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాలు 11లో..


హనుమకొండలో ఆశాలపై పోలీసుల వీరంగం

నవతెలంగాణపై స్పందన
ఫోన్ చేయాల్సిన నంబరు : 9490099016

పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నవతెలంగాణలో మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తెస్తే.. పత్రికకు మరింత పదునుపెట్టే వీలుంటుంది. ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటలవరకూ పత్రికపై మీ అభిప్రాయాలను 9490099016కు తెలియచేయవచ్చు. మీరు చెప్పేది స్పష్టంగా, సూటిగా, క్లుప్తంగా ఉండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే మా అడ్రస్ : స్పందన, నవతెలంగాణ తెలుగు డైలీ, ఎం.హెచ్ భవన్, ప్లాట్ నెం.21/1, అజామాబాద్, ఆర్టీసీ కళ్యాణ మండపం దగ్గర, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్ - 20.



హైదరాబాద్‌లో.. బంగారం ధరలు (10 గ్రాములకు రూ.లలో)

24 క్యారెట్లు	57,160	▼	210
22 క్యారెట్లు	52,400	▼	190
కిలో వెండి	73,100	▲	400



చికెన్ ధరలు
హైదరాబాద్
బ్రాయిలర్ చికెన్

ఫారం రేటు	రూ. 126
రిటైల్ (లైవ్)	రూ. 148
స్కిన్‌తో	రూ. 215
స్కిన్‌లెస్	రూ. 244

స్టేట్‌మెంట్ మినహా సాక్ష్యాధారాలేవీ..?
మనీష్ సిసోడియా బెయిల్ పిటిషన్‌పై సుప్రీం



న్యూఢిల్లీ: ఢిల్లీ మాజీ ఉప ముఖ్య మంత్రి మనీష్ సిసోడియా బెయిల్ పిటిషన్‌పై విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు గురువారం కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ కేసులో అప్రూవర్‌గా మారిన నిందితుడు దినేష్ అరోరా స్టేట్‌మెంట్ మినహా సిసోడియాకు వ్యతిరేకంగా సాక్ష్యాలు ఎక్కడ ఉన్నాయని ప్రశ్నించింది. నగదు ఎవరి నుంచి ఎవరికి ఎలా చేరిందనే అంశంపై పూర్తి సాక్ష్యాధారాల లింకులను సమర్పించలేదని పేర్కొంది. లిక్కర్ గ్రూపుల నుండి మనీస్ సిసోడియాకు ముడుపులు అందాయని దర్యాప్తు సంస్థ పేర్కొందని, అయితే ఆ నగదు ఎలా చేరిందని జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ ఎస్.వి.ఎన్ భట్టితో కూడిన ద్విసభ్య ధర్మాసనం ప్రశ్నించింది.

"మీరు రూ.100 కోట్లు, రూ.30 కోట్లు అని రెండు అంకెలు చెప్పారు. వారికి ఇది ఎవరు చెల్లించారు. నగదు చాలా మంది చెల్లించవచ్చు. మద్యానికి సంబంధించినదే కానవసరంలేదు. సాక్ష్యం ఎక్కడ ఉంది. దినేష్ అరోరా కూడా నగదు తీసుకున్న వ్యక్తే. గ్రహీత. ఒక్క దినేష్ అరోరా ప్రకటన తప్ప.. ఈ కేసులో సరైన రుజువులు ఏవి" అని జస్టిస్ ఖన్నా ప్రశ్నించారు.

ఈ కేసులో విజయ్ నాయర్ మాత్రమే ఉన్నారని, మనీష్ సిసోడియా పాత్ర లేదని ధర్మాసనం ప్రశ్నించింది. మనీలాండరింగ్ చట్టం కింద సిసోడియాను ఎందుకు అరెస్ట్ చేశారని ప్రశ్నించింది. అప్రూవర్‌గా మారిన ఓ వ్యక్తి ఇచ్చిన వాంగ్మూలాన్ని సాక్ష్యంగా పరిగణించలేమని వ్యాఖ్యానించింది. ఈ కేసులో సిసోదియాకు వ్యతిరేకంగా సరైనా ఆధారాలను చూపించలేకపోయారని కోర్టు స్పష్టం చేసింది.

అయితే ఈ కేసులో నిందితుడిగా ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) పేరును చేర్చేందుకు ఈడీ కసరత్తు చేస్తున్నట్టు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. దీనిపై న్యాయసలహాలు కూడా తీసుకుంటున్నాయని సమాచారం.

న్యాయవాదుల నుండి అభిప్రాయాలను సేకరించిన తర్వాత ఈడి ఈ అంశంపై తుది నిర్ణయం తీసుకోనుందని ఆ వర్గాలు తెలిపాయి. అదే సమయంలో మనీష్ సిసోడియా కేసులో పూర్తి సాక్ష్యాధారాలు సమర్పించలేదని సుప్రీంకోర్టు ప్రశ్నించడం గమనార్హం.

పశ్చిమ బెంగాల్ మంత్రి నివాసంపై ఈడీ దాడి

కోల్‌కతా: పశ్చిమబెంగాల్ ఆహార శాఖ మంత్రి రతిన్‌ఘోష్ నివాసంపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడి) దాడులు చేసింది. మధ్యంగ్రామ్ మున్సిపాలిటీలో రిక్రూట్‌మెంట్ కుంభకోణానికి సంబంధించి మంత్రి నివాసంలో గురువారం ఉదయం నుంచి ఈడీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. మనీలాండరింగ్ కేసు విచారణలో భాగంగా కోల్‌కతాలోని మంత్రి నివాసంతో పాటు 13 ప్రాంతాల్లో తనిఖీలు చేస్తోంది. గతంలో రతిన్ ఘోష్.. మధ్యంగ్రామ్ మున్సిపాలిటీ ఛైర్మన్‌గా పనిచేశారు. ఆ సమయంలో పెద్దసంఖ్యలో అనర్హులకు ఉద్యోగాలిప్పించినట్లు ఈడి పేర్కొంది. వీటి కోసం ఘోష్‌తోపాటు అతని సహచరులు అభ్యర్థుల నుంచి లంచం తీసుకున్నారనే ఆరోపణలపై ఈడీ విచారణ చేపడుతోంది. ఇప్పటి వరకు ఎవరినీ అరెస్ట్ చేయలేదని అధికారులు తెలిపారు.

రేవంత్ సమక్షంలో చేరిక



హైదరాబాద్: యాదవ సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు, మాజీ కార్పొరేటర్ బద్రినాథ్యాదవ్ బీఆర్‌ఎస్‌ను వీడారు. సనత్‌నగర్ నియోజక వర్గానికి చెందిన ఆయన గురువారం కాంగ్రెస్‌లో చేరారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి.. బద్రినాథ్యాదవ్‌కు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయనతోపాటు పలువురు నేతలు, కార్యకర్తలూ హస్తం.. గూటికి చేరారు. ఈ సందర్భంగా బద్రినాథ్ మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్‌లో పనిచేసే నాయకులకు గుర్తింపు లేదనీ, బీసీలకు కనీస విలువ కూడా ఇవ్వరన్నారు. వీలైతే తనకు అవకాశం ఇవ్వాలని కోరానని, పార్టీ ఏ నిర్ణయం తీసుకున్నా కట్టుబడి పని చేస్తానని తెలిపారు. త్వరలో సనత్‌నగర్ నియోజకవర్గంలో సభ నిర్వహించనున్నట్టు తెలిపారు. రేవంత్ రెడ్డితో పాటు, కాంగ్రెస్‌లోని ఇతర అగ్రనేతలు హాజరవుతారని చెప్పారు. యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు అనిల్ కుమార్ యాదవ్ చొరవతో బద్రినాథ్ కాంగ్రెస్‌లో చేరారు.

మణిపూర్‌లో మళ్లీ హింస

- ఇంఫాల్‌లో రెండు ఇండ్లకు నిప్పు
- పారిపోయిన నిందితులు.. మంటలు ఆర్పేసిన ఫైర్ సిబ్బంది
- పలు రౌండ్లు కాల్పులు జరిపిన పోలీసులు
- ఘటన జరిగిన ప్రాంతంలో భద్రత కట్టుదిట్టం



ఇంఫాల్ : ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో అల్లర్లు, నిరసనల సెగలు ఇంకా చల్లారటం లేదు. ఇంఫాల్ పశ్చిమ జిల్లాలో హింస చెలరేగింది. ఆందోళనకారులు రెండు ఇండ్లకు నిప్పు పెట్టారు. అల్లర్లను అదుపులోకి తీసుకురావటానికి పోలీసులు పలు రౌండ్లు కాల్పులు జరిపారు. బుధవారం రాత్రి పది గంటల సమయంలో పటోసి పోలీసు స్టేషన్ పరిధిలో ఈ ఘటన చోటు చేసుకున్నదని పోలీసులు వెల్లడించారు. ఈ ఘటన అనంతరం నిందితులు అక్కడి నుంచి పారిపోయారనీ, ఇండ్లకు నిప్పు పెట్టటంతో ఆ ప్రాంతంలో ఆందోళనకర వాతావరణం చోటు చేసుకున్నదని చెప్పారు. భద్రతా బలగాలు, అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకొచ్చారని అన్నారు. ఈ ఘటన అనంతరం మెయిటీ తెగకు చెందిన మహిళ గ్రూపు ఆ ప్రాంతంలో గుమికూడటంతో భద్రతా బలగాలు వారిని నిరోధించాయని పోలీసు అధికారులు తెలిపారు. ఆందోళనకర ఘటనల నేపథ్యంలో భద్రతను కట్టుదిట్టం చేశామనీ, అదనపు భద్రతా సిబ్బందిని మోహరించామని వివరించారు. ప్రస్తుతం ఇక్కడ పరిస్థితి అదుపులో ఉన్నదన్నారు. ఈ ఏడాది మే 3 నుంచి మణిపూర్‌లో మెయిటీ, కుకీ వర్గాల మధ్య కొనసాగుతున్న జాతి హింస కారణంగా రాష్ట్రవ్యాప్తంగా 180 మందికి పైగా ప్రాణాలు కోల్పోయిన విషయం విదితమే. అలాగే, వందల సంఖ్యలో ఆందోళనకారులు, ప్రజలు గాయపడ్డారు. కేంద్రం, రాష్ట్రంలో రెండు చోట్లా అధికారంలో ఉన్న బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వాలు మాత్రం ఇక్కడి అల్లర్లకు అడ్డుకట్ట వేయలేకపోతున్నాయని అక్కడి పౌరులు, సామాజికవేత్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

బయ్యారంలో స్టీల్ ఫ్యాక్టరీ పెడతామని మోడీ చెప్పలేదు

కేసీఆర్, కేటీఆర్‌నే చెప్పారు.. హామీని నిలబెట్టుకోండి

- అభివృద్ధి పనుల ప్రారంభానికి ప్రధాని వస్తే టూరిస్టు అంటారా? : కిషన్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో–హైదరాబాద్

బయ్యారంలో స్టీల్ ఫ్యాక్టరీ పెడతామని ప్రధాని నరేంద్ర మోడీ ఏనాడూ చెప్పలేదనీ, గత ఎన్నికల్లో అక్కడ ఫ్యాక్టరీ పెడతామని కేసీఆర్ ప్రభుత్వమే హామీ ఇచ్చింది కాబట్టి ఉక్కు కర్మాగారాన్ని నెలకొల్పాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు. బయ్యారంలో ఉక్కు కర్మాగారం పెట్టాలంటే ప్రజల ధనంతో పెట్టాలన్నారు. ప్రపంచంతో పోటీ పడి స్టీలు తయారీ చేయాలంటే అది సాధ్యం కాదని కమిటీలు చెప్పాయన్నారు. విశాఖ స్టీలు కంపెనీ కొంటామన్న మాటలు ఏమయ్యాయని కేసీఆర్‌ను ప్రశ్నించారు. గురువారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రధానమంత్రి అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడానికి వస్తే మోడీని పట్టుకుని టూరిస్టు అని మాట్లాడటం ఎంత వరకు సబబు అని ప్రశ్నించారు. ఢిల్లీని ప్రధాని వస్తాడని తెలిసినా, ఆహ్వానం ఉన్నా రాకుండా ఫాంహౌజ్, ప్రగతిభవన్‌లలో పండేటోళ్లకు మోడీని విమర్శించే హక్కు లేదన్నారు. గిరిజన యూనివర్సిటీ, పసుపు బోర్డు, క్రిష్ణా ట్రిబ్యునల్‌కు క్యాబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. గిరిజన రిజర్వేషన్ల పొరపాటు, యూనివర్సిటీ ఏర్పాటు తాత్సారానికి రాష్ట్ర ప్రభుత్వమే కారణమని విమర్శించారు. కానీ, కేంద్రాన్ని బదనాం చేయడంలో కేసీఆర్‌కున్నంత తెలివి ఎవరికీ లేదనీ, అబద్దాలు ఆడే విషయంలో కేసీఆర్ కుటుంబానికి ఆస్కార్, నోబెల్ అవార్డులను ఇవ్వొచ్చని అన్నారు. కృష్ణా ట్రిబ్యునల్ ఆలస్యానికీ కేసీఆర్‌నే కారణమన్నారు. సీఎం కేసీఆర్ వైఖరి వల్లనే కృష్ణా ట్రిబ్యునల్ విషయంలో ఆలస్యం జరిగిందన్నారు. దీనివల్ల ప్రాజెక్టు వ్యయం రూ.22 వేల కోట్లు పెరిగిందని చెప్పారు. కేసీఆర్ తీరు వల్లనే కృష్ణా జలాల వాటా విషయంలో తెలంగాణకు అన్యాయం జరిగిందన్నారు. మన నీళ్లు, మన కొలువులు మనకే అని సాధించుకున్న తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వం నీళ్ల, నిధులు, నియామకాల విషయంలో బాధ్యతారాహిత్యం వ్యవహరిస్తున్నదని విమర్శించారు. ఉద్యోగాల విషయంలో యువతకు వెన్నుపోటు పొడిచిందన్నారు.

అధికారాలకు లోబడి ఉండాలి

- సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఎల్. నాగేశ్వరరావు
- సెక్యులరిజం, రాజ్యాంగ మౌలిక స్వరూప భావనలకు బెదిరింపులపై ఆగ్రహం

న్యూఢిల్లీ: సెక్యులరిజం, రాజ్యాంగ మౌలిక స్వరూపం అనే భావనలకు బెదిరింపులపై హైకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యాంగాధికారులు తమ అధికారాలకు లోబడి ఉండాలని సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఎల్.నాగేశ్వరరావు అన్నారు. ఆలిండియా లాయర్స్ యూనియన్ తెలంగాణ కమిటీ ఆధ్వర్యంలో 'రాజ్యాంగం మరియు మనం ప్రజలం' అనే అంశంపై నిర్వహించిన జాతీయ సెమినార్‌లో జస్టిస్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని పున్ణపరిశీలించడంపై మాట్లాడారు. ఈ కార్యక్రమానికి అతిథిగా హాజరైన ఒడిశా హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎస్. మురళీధర్ లౌకికవాదానికి ప్రస్తుత ముప్పులపై పదునైన రీతిలో ప్రసంగించారు. మాట్లాడటంలో ఇప్పుడు సర్వత్రా భయం ఉన్నదనీ, ఇది స్వీయ సెన్సార్‌షిప్‌తో సమానమని ఆయన అన్నారు. భారత్ మతతత్వ రాజ్యం కాదని ఆయన అన్నారు. ఇది లౌకికవాదంగా ఉండాలనే స్ఫూహతో ఎంపిక చేసిందని ఆయన నొక్కి చెప్పారు. ఈ ప్రాథమిక లక్షణాన్ని సవరించే అధికారాన్ని పొందేందుకు పార్లమెంటులు ప్రయత్నిస్తున్నప్పటికీ, సుప్రీం కోర్టు లౌకికవాదాన్ని 'సంఘటిత, ఏకీకత, కులరహిత సమాజం'గా గుర్తిస్తుందని ఆయన అన్నారు. సెక్యులరిజానికి కులం కూడా పెను ముప్పు అని ఆయన నొక్కి చెప్పారు.

దమ్ముంటే నీ కొడుకుని సీఎం అభ్యర్థిగా ప్రకటించు

- కేసీఆర్‌కు బండి సంజయ్ సవాల్

నవతెలంగాణ బ్యూరో–హైదరాబాద్

తన కొడుకును ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించే దమ్ము కేసీఆర్‌కు ఉందా?అని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ సవాల్ విసిరారు. అలా చేస్తే మరుక్షణమే బీఆర్‌ఎస్ పార్టీ నిలువునా చీలిపోతుందన్నారు. గురువారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఆ సమావేశంలో ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె.లక్ష్మణ్, మాజీ ఎమ్మెల్యేలు యెండల లక్ష్మీనారాయణ, కొండేటి శ్రీధర్, ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్, బీజేపీ రాష్ట్ర కార్యదర్శులు డాక్టర్ ఎస్.ప్రకాశ్ రెడ్డి, ఉమారాణి, అధికార ప్రతినిధులు ఎన్వీ సుభాష్, జె.సంగప్ప, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు. పసుపుబోర్డు, సమ్మక్క సారలమ్మ గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు, క్రిష్ణా ట్రిబ్యునల్‌కు విధివిధానాలు ఖరారు చేస్తూ కేంద్ర క్యాబినెట్ ఆమోద ముద్ర వేయడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. క్రిష్ణా ట్రిబ్యునల్ విషయంలో కేంద్రాన్ని కేసీఆర్ బదనాం చేస్తున్నారనీ, 2020 అక్టోబర్ 6న జరిగిన రెండో అపెక్స్ కౌన్సిల్ సమావేశానికి కేసీఆర్‌కు ఎందుకు హాజరు కాలేదని ప్రశ్నించారు. ఏపీ, తెలంగాణలో నీటి ప్రాజెక్టుల కాంట్రాక్టరు ఒక్కరే కాబట్టే దాని హాజరు కాలేదని ఆరోపించారు. పూర్తికాని పాల మూరు ప్రాజెక్టు నుంచి ఒక్క మోటారు ఆన్‌చేసి పది లక్షల ఎకరాలకు సాగు నీరిందించే బడా ఇంజినీర్ కేసీఆర్ మాత్రమేనని దెప్పిపొడిచారు. పాలమూరు రంగా రెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు డీపీఆర్‌లో నీటి కేటాయింపు అంశమే లేదనీ, అలాంటి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఎలా సాధ్యమని నిలదీశారు. కేసీఆర్ కొడుకుకు కండ కావరం తలకెక్కిందనీ, ఆ పార్టీకి బుద్ధి ఉన్నవాళ్లు ఎవ్వరూ ఓటేయ్యరని అన్నారు. పొరపాటున కేసీఆర్ మళ్లీ అధికారంలోకి వస్తే తెలంగాణ పరిస్థితి శ్రీలంకగా మారుతుందని హెచ్చరించారు.

రూ.1100 వివాదం.. ఆత్మహత్య చేసుకున్న డిగ్రీ విద్యార్థి

నవతెలంగాణ–మందమర్రి

రూ.1100 విషయంలో తలెత్తిన వివాదంతో తోటి విద్యార్థులు దాడి చేయడంతో మనస్తాపానికి గురైన డిగ్రీ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ విషాద ఘటన మంచిర్యాల జిల్లా మందమర్రిలో గురువారం జరిగింది. తల్లిదండ్రులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం..మంచిర్యాల జిల్లా నెన్నెల మండలానికి చెందిన కామెర ప్రభాస్(19) మందమర్రి పట్టణం 2వ జోన్‌లోని ఎస్సీ హాస్టల్‌లో ఉంటూ సివి రామన్ కాలేజీలో బీకాం మొదటి సంవత్సరం చదువుతున్నాడు. షూ కొనుక్కోమని తన అక్క ఇచ్చిన రూ.1100 పోయాయంటూ మూడ్రోజుల కిందట తోటి విద్యార్థులను నిలదీశాడు. దాంతో వారు ప్రభాస్‌తో గొడవకు దిగారు. "నీ డబ్బులు కాదు మా డబ్బులే నువ్వు దొంగతనం చేశావు" అంటూ ఆరోపిస్తూ ఆ డబ్బులు ఇవ్వాలంటూ మూకుమ్మడిగా దాడి చేశారు. తీవ్ర మనస్తాపానికి గురైన ప్రభాస్ నెన్నెలలోని తన ఇంటికెళ్లి బుధవారం పురుగులమందు తాగాడు. బెల్లంపల్లి, మంచిర్యాల జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స అందించినా ఫలితం లేకుండా పోయింది. ప్రభాస్ మృతితో స్వగ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. దాడికి పాల్పడి.. ఆత్మహత్య చేసుకునేందుకు కారకులైన విద్యార్థులపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ విద్యార్థి సంఘాల నాయకులు, కుటుంబ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు. కానిస్టేబుల్ పరీక్షలకు ప్రిపేర్ అవుతానని, షూ కొనుక్కుంటానని చెప్పడంతో డబ్బులు ఇచ్చానని, అవే తమ్ముని ప్రాణం తీశాయని ప్రభాస్ అక్క కన్నీరు మున్నీరైంది. తోటి విద్యార్థులు విచక్షణారహితంగా దాడి చేయడంతోనే తన తమ్ముడు ఆత్మహత్య చేసుకున్నాడని విలపించారు. విద్యార్థి కుటుంబానికి న్యాయం చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు, కుటుంబీకులు మంచిర్యాల ప్రభుత్వాస్పత్రి ముందు బైటాయించారు. దీంతో పోలీసులు అడ్డుకొని నాయకులను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, తెలంగాణ విద్యార్థి జన సమితి నాయకులు పాల్గొన్నారు.

ఒప్పందాలకు విరుద్ధంగా ఏపీ పనులు..!

- కేఆర్ఎంబీకి తెలంగాణ లేఖ



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి–హైదరాబాద్

ఆంధ్రప్రదేశ్‌పై కృష్ణానది యాజమాన్య బోర్డు(కేఆర్ఎంబీ)కు తెలంగాణ ఫిర్యాదు చేసింది. ఏపీ అక్రమంగా రాయలసీమ ఎత్తిపోతల పనులు చేపట్టిందంటూ కేఆర్ఎంబీకి తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల ఇంజినీర్ ఇన్ చీఫ్ సి.మురళీధర్ గురువారం లేఖ రాశారు. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్(ఎన్జీటీ) ఆదేశాలను సైతం ధిక్కరించి ఏపీ పనులను కొనసాగిస్తున్నదన్నారు. కృష్ణాబేసిన్ వెలుపలకు నీటిని తరలించే పనులు ఏపీ చేపడుతున్నదనీ, 59 టీఎంసీల నీటిని తరలించేలా పనులు కొనసాగిస్తున్నదని ఈఎన్‌సీ లేఖలో ప్రస్తావించారు. అంతరాష్ట్ర ఒప్పందాలకు విరుద్ధంగా ఏపీ వ్యవహరిస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. పనులు కొనసాగితే తెలంగాణ ప్రాజెక్టులకు భారీగా నష్టం జరుగుతుందని ఈఎన్‌సీ తెలిపారు. తక్షణమే స్పందించి ఏపీ చేపడుతున్న పనులను నిలిపివేయించాలని కేఆర్ఎంబీ ఛైర్మెన్‌ను కోరారు

కొత్త విక్రేతలపై అమెజాన్ దృష్టి

- సిఫార్సు రుసుంపై 50 శాతం తగ్గింపు



హైదరాబాద్ : ప్రస్తుత పండగ సీజన్‌లో కొత్త విక్రేతలను ఆకట్టుకోవడానికి అమెజాన్ ఇండియా ప్రణాళికలు రూపొందించింది. నవంబర్ 4లోపు రిజిస్టర్ చేసుకునే కొత్త విక్రేతలకు సిఫార్సు రుసుములపై 50 శాతం మినహాయింపును అందిస్తున్నామని అమెజాన్ ఇండియాలో సెల్లింగ్ పార్టనర్ సర్వీసెస్ డైరెక్టర్ అమిత్ నందా అన్నారు. వారు అమెజాన్ లో చేరిన తేదీ నుండి 60 రోజుల వరకు ఇది చెల్లుబాటులో ఉంటుందన్నారు. గురువారం హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. గ్రేట్ ఇండియన్ రెఫరల్ ఆఫర్‌లో వ్యాపారులు తమ స్నేహితులను విక్రయించడానికి సిఫార్సు చేయడం ద్వారా రూ.11,500 విలువైన రివార్డ్‌లను పొందవచ్చన్నారు. దేశ వ్యాప్తంగా తమ వేదికపై 14 లక్షల మంది విక్రేతలు నమోదై ఉండగా.. తెలంగాణ నుండి 50,000 కంటే ఎక్కువ చిన్న వ్యాపారాలు ఉన్నారన్నారు. నూతన విక్రేతల కోసం లైవ్ శిక్షణలను కూడా నిర్వహిస్తుందన్నారు. ఉచిత వెబ్‌నార్లు నూతన విక్రేతలకు మార్కెట్‌లో లిస్టింగ్‌లు, షిప్పింగ్, ప్రైమ్, డీల్స్, కూపన్‌లు తదితర మరెన్నో అవగాహనతో పాటు వారి సందేహాలన్నింటినీ నివృత్తి చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు.

ఉన్నత విద్యకు సంతూర్ స్కాలర్‌షిప్ మద్దతు

హైదరాబాద్ : విప్రో కేర్స్ సహకారంతో సంతూర్ స్కాలర్‌షిప్ ప్రోగ్రామ్ ఏడవ ఎడిషన్‌ను ప్రారంభించామని విప్రో కన్స్యూమర్ కేర్ అండ్ లైటింగ్ ప్రకటించింది. 12వ తరగతి, తత్సమాన విద్య అనంతరం ఉన్నత విద్యాభ్యాసం చేయాలని కోరుకునే వెనుకబడిన వర్గాలకు చెందిన విద్యార్థినీలకు ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నట్లు పేర్కొంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్‌లలోని విద్యార్థినులు ఈ స్కాలర్‌షిప్‌లకు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొంది. 2016–17 నుంచి ఈ ప్రోగ్రాం ద్వారా ప్రతీ ఏడాది మద్దతును అందిస్తుంది. ఇంటర్మీడియట్ అనంతరం ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే విద్యార్థినులకు ట్యూషన్, వసతి, ఇతర సంబంధిత ఖర్చుల కోసం ఏడాదికి రూ.24,000 ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నట్లు పేర్కొంది. ఇప్పటివరకు, సంతూర్ ఉమెన్స్ స్కాలర్‌షిప్ ప్రోగ్రామ్ 6000 పైగా మందికి స్కాలర్‌షిప్‌లను ఇవ్వగా.. ఈ ఏడాది 1900 స్కాలర్‌షిప్‌లను సంస్థ అందించనున్నట్లు పేర్కొంది. పూర్తి సమాచారం సంతూర్‌స్కాలర్‌షిప్స్.కమ్‌లో అందుబాటులో ఉంటుందని తెలిపింది.

గచ్చిబౌలిలో బే విండో గ్యాలరీ ప్రారంభం



హైదరాబాద్ : ఫర్నీచర్, గృహాలంకరణ ఉత్పత్తుల బ్రాండ్ బే విండో హైదరాబాద్‌లో విస్తరించినట్లు పేర్కొంది. గురువారం గచ్చిబౌలిలో తమ నూతన గ్యాలరీని ప్రారంభించింది. జూబ్లీ హిల్స్‌లోని 30,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న వారి ఫ్లాగ్‌షిప్ స్టోర్ విజయాన్ని అందుకున్న నేపథ్యంలో ఇక్కడ మరో అవుట్‌లెట్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపింది. దీనిని హైదరాబాద్‌కు చెందిన వ్యాపారవేత్తలు సిద్ధాంత్ ఆనంద్, శివాని ఆనంద్‌లు స్థాపించారు. ఈ రంగంలో అనుభవజ్ఞులైన నిపుణుల కుటుంబం, ఖజానా గ్రూప్ నుండి వచ్చిన ఈ బ్రాండ్ వ్యక్తిగత అభిరుచులు, జీవనశైలిని ప్రతిబింబించే ప్రదేశాలను రూపొందించడానికి కృషి చేస్తుందని సిద్ధాంత్ పేర్కొన్నారు. రాబోయే 3 ఏళ్లలో 10 ప్రధాన నగరాల్లో విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.

పోకో ఆకర్షణీయ ఆఫర్లు

న్యూఢిల్లీ : టెక్నలాజీ బ్రాండ్ పోకో ప్రత్యేక ఆఫర్లను అందిస్తున్నట్టు తెలిపింది. సెప్టెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికంలో ఫ్లిప్‌కార్ట్‌లో నెంబర్1 స్మార్ట్‌ఫోన్ బ్రాండ్‌గా నిలిచినట్టు పేర్కొంది. అక్టోబర్ 8 నుంచి 15వ తేది వరకు జరగనున్న ఫ్లిప్‌కార్ట్ బిగ్ బిలియన్ డే సేల్ సందర్భంగా ప్రత్యేక ఆకర్షణీయ ఆఫర్లను అందిస్తోన్నట్లు తెలిపింది. ఈ సేల్ అక్టోబర్ 8న ప్రారంభమై అక్టోబర్ 15 వరకు కొనసాగనుంది. పలు డెబిట్, క్రెడిట్ కార్డ్‌లపై తక్షణ తగ్గింపును అందిస్తున్నట్లు పేర్కొంది.

నగరంలో ఇంటర్‌వుడ్ 16వ అవుట్‌లెట్ ప్రారంభం

హైదరాబాద్ : నగరంలోని కొత్తగూడ సర్కిల్ సమీపంలోని ఎఎంబి మాల్ వెనుక ఉన్న ఏషియన్ సన్ సిటీ బిల్డింగ్‌లో ఇంటర్‌వుడ్ తమ 16వ ఎక్స్‌క్లూజివ్ బ్రాండ్ అవుట్‌లెట్‌ను ప్రారంభించినట్లు తెలిపింది. ఆర్కిటెక్ట్‌లు, ఇంటీరియర్ డిజైనరు, బోటిక్ బిల్డర్‌లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మాడ్యులర్ కిచెన్‌లు, వార్డ్‌రోబ్‌ల యొక్క 14 కంటే ఎక్కువ క్యూరేటెడ్ అసెంబ్లీస్ ఉత్పత్తులు తమ వద్ద లభిస్తాయని ఇంటర్‌వుడ్ ఛైర్మన్ సార్దీప్ సాహ్నీ తెలిపారు. బెంగళూరులోని తమ లక్ష చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న క్యాప్టివ్ తయారీ యూనిట్‌లో ఇంటర్‌వుడ్ ఒక నెలలో సుమారు 1000 కిచెన్‌లు, వార్డ్‌రోబ్‌లను ఉత్పత్తి చేయగల సామర్థ్యాన్ని కలిగి ఉందన్నారు.

విద్యుత్ స్టోర్స్‌లో 'చీకటి' దందా..!

నిబంధనలకు విరుద్ధంగా పరికరాల తరలింపు

- కాంట్రాక్టర్ల గుప్పిట్లో వివిధ జిల్లాల స్టోర్స్
- వేళాపాళ లేకుండా సామగ్రి.. పట్టింపులేని అధికారులు

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి



వివిధ జిల్లాల్లోని విద్యుత్‌శాఖ స్టోర్స్ నిర్వహణ గాడితప్పుతోంది. వేళాపాళ లేకుండా కాంట్రాక్టర్లకు విద్యుత్ పరికరాలు అప్పగిస్తున్నారు. సమయపాలన విషయాన్ని పక్కకు పెట్టి స్టోర్స్‌లో 'చీకటి' దందాలను కొనసాగిస్తున్నట్టు సంబంధిత అధికారులపై ఆరోపణలు వస్తున్నాయి. ఇదేమంటే దూరాభారం నుంచి వస్తారనే.. సమాధానం చెప్పి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. రైతుల నుంచి ఎలాంటి డబ్బులు తీసుకోకుండా ఉచితంగా ట్రాన్స్‌ఫార్మర్లు, ఇతరత్ర విద్యుత్ పరికరాలను అమర్చాల్సి ఉన్నా.. కాంట్రాక్టర్లు, ఏఈలు చేతులు తడపందే పొలాలను నీరిచ్చే పరిస్థితిలేదని బాధితులు వాపోతున్నారు. రోజూ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకే స్టోర్స్ నుంచి వాహనాలు బయటకు వెళ్లాల్సి ఉన్నా రాత్రి 8 గంటల వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుండటం పలు అనుమానాలకు తావిస్తోంది.

పర్యవేక్షణా లోపం..

విద్యుత్‌శాఖ స్టోర్స్ నిర్వహణపై ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపిస్తోంది. కొన్నిచోట్ల అధికారుల అండతోనే ఈ చీకటిదందా సాగుతున్నట్టు ఆరోపణలున్నాయి. ప్రాథమికంగా అవుట్ డోర్ ఏఈ వచ్చి పోయే వాహనాలు, లోడింగ్, అన్‌లోడింగ్ పర్యవేక్షణ బాధ్యతలు చూస్తారు. వీరు ఆయా డివిజన్లలో పదుల సంఖ్యలో ఉన్న కాంట్రాక్టర్ల నుంచి ముడుపులు తీసుకుని సమయపాలన పాటించకుండా.. రాత్రివేళల్లో విద్యుత్ పరికరాలు ఇస్తున్నారు. స్టోర్స్‌లో విలువైన వస్తువులు ఉంటాయి కాబట్టి అవి దారితప్పుతాయనే ఉద్దేశంతో సాయంత్రం గరిష్టంగా 6 గంటలు దాటితే క్లోజ్ చేస్తారు. కానీ ఖమ్మం జిల్లాలోని స్టోర్స్‌ను మాత్రం పగలు, రాత్రిలేకుండా కొనసాగిస్తుండటం, రాత్రి 6 దాటాక కూడా స్టోర్స్ నుంచి విద్యుత్ మెటీరియల్ బయటకు వెళ్తుండటంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. 'నవతెలంగాణ' గురువారం రాత్రి 7 గంటల సమయంలో నిఘా పెట్టడంతో స్టోర్స్ నుంచి వాహనాలు వెళ్తున్న దృశ్యాలు కనిపించాయి. ప్రతిరోజూ సాయంత్రం ఇలాగే వెళ్తుంటాయని చూసినవాళ్లంటున్నారు. స్టోర్స్‌లో రూ.కోట్ల విలువైన వస్తువులు ఉంటాయి కాబట్టి చీకట్లో ఎలాంటి కార్యకలాపాలు కొనసాగించొద్దనే నిబంధన ఉంది. కానీ ఖమ్మం జిల్లా స్టోర్స్ అవుట్‌డోర్ ఏఈ ఎన్. శ్రీనివాస్‌కు మాత్రం ఇవేవీ పట్టడం లేదనే ఆరోపణలున్నాయి. తనకు నచ్చిన కాంట్రాక్టర్లకు ఎప్పుడుపడితే అప్పుడు విద్యుత్ పరికరాలు ఇస్తున్నాడనే ప్రచారం ఉంది. పర్యవేక్షణ చేయాల్సిన డీఈ (టెక్నికల్), ఏడీలతో పాటు విజిలెన్స్ అధికారుల నిర్లక్ష్యం ఫలితంగానే రూ.కోట్ల విలువైన పరికరాలు వేళకాని వేళల్లో బయటకు తరలుతున్నాయనే అంటున్నారు. ఈ తోడ్పాటుకు గానూ స్టోర్స్ నుంచి కొందరు అధికారులకు రోజుకు రూ.30వేల వాటా ధనాన్ని పంచుకుంటున్నట్టు తెలుస్తోంది.



నచ్చిన కాంట్రాక్టరైతే ఓకే..

ఖమ్మం జిల్లాలోని టౌన్, ఖమ్మం రూరల్, వైరా, సత్తుపల్లి తదితర డివిజన్‌లలో కలిపి 40 నుంచి 50 మంది కాంట్రాక్టర్లు ఉంటారు. వీరు ముందుగా పరికరాలు అమర్చి.. ఆ తర్వాత బిల్లులు పెట్టుకుంటారు. వీరిలో ముడుపులు ఇచ్చే కాంట్రాక్టర్లకు వెంటనే పరికరాలను సమకూర్చడంతో పాటు బిల్లులు కూడా తక్షణం మంజూరయ్యేలా సంబంధిత స్టోర్స్ అధికారులు సహకరిస్తుంటారనే ఆరోపణలున్నాయి. 'తిలా పాపం తలా పిడికెడు' అన్నట్టు దీనిలో ఎవరి వాటా వాళ్లకు దక్కుతున్నట్టు అభియోగాలున్నాయి.

6 గంటలలోపే ముగించుకుంటాం..

ప్రతిరోజూ సాయంత్రం ఆరు గంటలలోపే స్టోర్స్ క్లోజ్ చేస్తాం. ఒక్కోసారి దూరాభారం నుంచి వస్తారు. లోడ్ చేయడంలో జాప్యం తదితర కారణాలతో ఒక్కోసారి లేటవ్వొచ్చు. ఇక నుంచి సమయపాలన పాటించేలా చూస్తాం.

– బాబురావు, డీఈ (టెక్నికల్), ఖమ్మం స్టోర్స్



సవాల్‌కు సన్నద్ధం!

- చెపాక్‌లో చెమటోడ్చిన రోహిత్‌సేన

చెన్నై : ఐసీసీ ప్రపంచ కప్ వేటను భారత్, ఆస్ట్రేలియా అక్టోబర్ 8న మొదలుపెట్టనున్నాయి. చెపాక్‌లో ఆసీస్‌తో టీమ్ ఇండియా తొలి మ్యాచ్ ఆడనుంది. కంగారూ సవాల్ కోసం టీమ్ ఇండియా గురువారం నెట్స్‌లో చెమటోడ్చింది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి, హార్దిక్ పాండ్య, జశ్‌ప్రీత్ బుమ్రా సహా అందరూ ప్రాక్టీస్ సెషన్‌కు హాజరయ్యారు. ఆసీస్ పేసర్ల షార్ట్ బాల్స్, స్పిన్నర్ల మ్యాజిక్‌ను ఎదుర్కొనేందుకు మిడిల్ ఆర్డర్ బ్యాటర్లు శ్రేయస్ అయ్యర్, కెఎల్ రాహుల్ ప్రత్యేకంగా సన్నద్ధమయ్యారు. శ్రేయస్ అయ్యర్ స్పెషలిస్ట్ త్రో డౌన్‌తో షార్ట్ బంతులపై ఫోకస్ చేయగా.. కెఎల్ రాహుల్ పూర్తిగా స్పిన్‌పై స్వీప్, రివర్స్ స్వీప్ షాట్లు ఆడటం సాధన చేశాడు. రెగ్యులర్ కసరత్తులకు తోడు బ్యాటర్లు, బౌలర్లు నెట్స్‌లో ప్రత్యేకంగా సాధన చేశారు. ఇక టీమ్ ఇండియా ప్రాక్టీస్ సెషన్‌కు 'ఆరెంజ్' రంగు జెర్సీలతో వచ్చింది. భారత క్రికెటర్ల నూతన జెర్సీలు సోషల్ మీడియాలో 'మెన్ ఇన్ ఆరెంజ్' హ్యాష్‌ట్యాగ్‌తో వైరల్ అయ్యాయి.



ఆదర్శంగా క్రీడా పథకాలు

- క్రీడల్లో గుణాత్మక అభివృద్ధి
- శాట్స్ చైర్మెన్ ఆంజనేయ గౌడ్

ముగిసిన కేసీఆర్ స్పోర్ట్స్ కిట్ల పంపిణీ

నవతెలంగాణ-హైదరాబాద్

తెలంగాణ గ్రామీణ యువతకు ప్రోత్సాహం అందిస్తూ, ఆరోగ్యవంతమైన సమాజం నిర్మించడానికి కేసీఆర్ స్పోర్ట్స్ కిట్లను రాష్ట్ర వ్యాప్తంగా అందజేసినట్టు శాట్స్ చైర్మెన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ అన్నారు. మూడు రోజుల పాటు సాగిన కేసీఆర్ సమగ్ర స్పోర్ట్స్ కిట్ల పంపిణీ కార్యక్రమం గురువారంతో ముగిసింది. మూడు రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా 18 వేల క్రీడా ప్రాంగణాలకు సమగ్ర స్పోర్ట్స్ కిట్‌ను అందజేశారు. 'తెలంగాణ ప్రభుత్వ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయి. ఇప్పుడు ఆ కోవలోకే కేసీఆర్ స్పోర్ట్స్ కిట్స్ సైతం వస్తాయి. మునుపెన్నడూ లేని విధంగా 18 వేల స్పోర్ట్స్ కిట్లను పంపిణీ చేయటం గొప్ప విషయం. యువత, క్రీడలకు పెద్ద పీట వేసి రూ.100 కోట్ల నిధులు ఇందుకు కేటాయించారు. దశాబ్ది పాలనలోనే క్రీడల్లో గుణాత్మక మార్పు సాధించామని' ఆంజనేయ గౌడ్ తెలిపారు. ప్రభుత్వ విప్, చెన్నూర్ ఎమ్మెల్యే బాల్క సుమన్‌తో కలిసి గురువారం చెన్నూర్ మండల కేంద్రంలో యువతకు కేసీఆర్ స్పోర్ట్స్ కిట్లను అందజేశారు. కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ, జెడ్పీటీసీ, సర్పంచ్‌లు, అధికారులు, యువత, మహిళా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

మన ఆర్చర్ల గురి తప్పలేదు. బాణం ఎక్కుపెట్టి స్వర్ణాలు సాధించిన మన ఆర్చర్లు.. పసిడి వేటలో ఏకంగా హ్యాట్రిక్ కొట్టారు. తొలుత మిక్స్‌డ్ టీమ్ పసిడితో మెరువగా.. తాజాగా మెన్స్, ఉమెన్స్ జట్లు సైతం బంగారు పతకాలు సాధించి తీన్‌మార్ మోగించాయి. స్క్వాష్‌లో మిక్స్‌డ్ టీమ్ సైతం గోల్డ్ మెడల్ కొట్టగా.. సౌరవ్ ఘోషల్ సిల్వర్ సాధించాడు. రెజ్లర్ అంతిమ్ పంగాల్ కాంస్య పతకం సొంతం చేసుకుంది. 21 పసిడి, 32 రజతాలు, 33 కాంస్యాలు సహా భారత్ 86 మెడల్స్‌తో పతకాల పట్టికలో నాల్గో స్థానంలో నిలిచింది.

పసిడి తీన్‌మార్

- ఆర్చరీలో మూడు స్వర్ణాలు సొంతం
- స్క్వాష్‌లో మిక్స్‌డ్ డబుల్స్ గోల్డ్ మెడల్
- సౌరవ్, అంతిమ్ పతక ప్రదర్శన

హాంగ్జౌ ఆసియా క్రీడలు 2023

నవతెలంగాణ-హాంగ్జౌ

ఆర్చరీలో టీమ్ ఇండియా తీన్‌మార్. బుధవారం మిక్స్‌డ్ జట్టు విభాగంలో గోల్డ్ గురి పెట్టిన మన విలుకాళ్లు.. గురువారం పసిడి వేట కొనసాగించారు. తెలుగు తేజం వెన్నం జ్యోతి సురేఖ, అదితి స్వామి గోపీచంద్, పర్నీత్ కౌర్ త్రయం మహిళల కాంపౌండ్ విభాగంలో పసిడి పతకం సాధించారు. చైనీస్ తైపీతో పసిడి పోరులో మన ఆర్చర్లు రాణించారు. 230-229తో బంగారం సొంతం చేసుకున్నారు. గోల్డ్ మెడల్ పోటీలో తొలి మూడు ఎండ్‌లలో వరుసగా 54-56, 58-55, 59-60తో స్కోర్లు నమోదయ్యాయి. తొలి ఎండ్‌లో చైనీస్ తైపీ, తర్వాతి ఎండ్‌లో భారత్ పైచేయి సాధించింది. మూడో ఎండ్ అనంతరం స్కోర్లు 171-171తో సమం అయ్యాయి. కీలక నాల్గో ఎండ్‌లో మనోళ్లు 59-58తో పసిడి పట్టేశారు. ఆరు సార్లు బాణం ఎక్కుపెట్టగా.. అందులో ఏకంగా ఐదుసార్లు పదికి పది పాయింట్లు సాధించారు. చైనీస్ తైపీ సిల్వర్ మెడల్‌తో సరిపెట్టుకుంది. అంతకుముందు క్వార్టర్స్‌లో హాంగ్‌కాంగ్‌పై 231-220తో, సెమీఫైనల్లో 233-219తో ఇండోనేషియాపై భారత ఆర్చర్ల త్రయం గెలుపొందింది. మెన్స్ కాంపౌండ్ విభాగంలోనూ భారత్ జోరు కొనసాగింది. మహిళా ఆర్చర్ల పసిడి దూకుడును ఓజాస్ ప్రవీణ్, అభిషేక్ వర్మ, ప్రతమేశ్ సమాధాన్ జావకర్‌లు కొనసాగించారు. పసిడి పోరులో దక్షిణ కొరియాపై 235-230తో సాధికారిక విజయంతో పసిడి పతకం అందుకున్నారు. 58-55, 58-59, 59-57, 60-59తో ఓజాస్, వర్మ, ప్రతమేశ్‌లు సత్తా చాటారు. రెండో ఎండ్‌లో మాత్రమే భారత ఆర్చర్ల కంటే మెరుగైన ప్రదర్శన చేసిన దక్షిణ కొరియా ఆర్చర్లు.. మిగతా ఎండ్‌లలో తేలిపోయారు. భారత మెన్స్ జట్టు పసిడి వేటలో.. క్వార్టర్స్‌లో 235-221తో భూటాన్‌ను, 235-224తో చైనీస్ తైపీని మట్టికరిపించింది.



పసిడి ఆర్చర్లు : గోల్డ్ మెడల్స్‌తో ఆర్చరీ ఉమెన్స్, మెన్స్ కాంపౌండ్ జట్లు



స్క్వాష్‌లో గోల్డ్, సిల్వర్ : స్క్వాష్ జట్టు విభాగాల్లో ఇప్పటికే పతక మెరుపులు మెరిపించిన మనోళ్లు.. వ్యక్తిగత విభాగాల్లోనూ దుమ్మురేపుతున్నారు. మిక్స్‌డ్ డబుల్స్ విభాగంలో దీపిక పల్లికల్, హరీందర్ పాల్ సింగ్ సంధులు పసిడి పతకం సొంతం చేసుకున్నారు. గురువారం జరిగిన పసిడి పోరులో మలేషియా జోడీపై పల్లికల్, పాల్ సింగ్ ఘన విజయం సాధించారు. 11-10, 11-10తో వరుస గేముల్లో గెలుపొందిన పల్లికల్, పాల్ సింగ్‌లు మరో గేమ్ మిగిలి ఉండగానే లాంఛనం ముగించారు. బంగారు పతకం కైవసం చేసుకున్నారు. పురుషుల సింగిల్స్ గోల్డ్ మెడల్ మ్యాచ్‌లో స్టార్ ఆటగాడు సౌరవ్ ఘోషల్ సిల్వర్‌తో సరిపెట్టుకున్నాడు. మలేషియా ఆటగాడు ఏయిన్ 3-1తో ఘోషల్‌పై పైచేయి సాధించాడు. 11-9, 9-11, 5-11, 7-11తో సౌరవ్ నిరాశపరిచాడు. తొలి గేమ్ నెగ్గి శుభారంభం చేసినా.. తర్వాత గేముల్లో జోరు చూపించలేకపోయాడు. 2006 దోహా ఆసియా క్రీడల్లో తొలిసారి పోటీపడిన సౌరవ్ ఘోషల్.. కాంటినెంటల్ ఈవెంట్‌లో ఏకంగా తొమ్మిదో మెడల్ సొంతం చేసుకున్నాడు.



అంతిమ్‌కు కాంస్యం : రెజ్లింగ్‌లో భారత్ పతక వేటను కాంస్యంతో మొదలుపెట్టింది. మహిళల 53 కేజీల ఫ్రీ స్టయిల్ విభాగంలో అంతిమ్ పంగాల్ బ్రాంజ్ మెడల్ నెగ్గింది. రిపిచేజ్ రౌండ్లో మెరిసిన అంతిమ్ పంగాల్ కాంస్య పతక పోరులో మంగోలియా రెజ్లర్‌ను 3-1తో మట్టికరిపించింది. అంతకుముందు రౌండ్లో అంతిమ్ కంటికి తీవ్ర గాయమైనా.. బరిలో నిలిచిన అంతిమ్ పంగాల్ పతక పట్టుతో మెడల్‌తోనే స్వదేశానికి తిరిగి వస్తోంది.

సంచలన ప్రణయ్!

బ్యాడ్మింటన్‌లో భారత్‌కు మరో రెండు మెడల్స్ ఖాయం అయ్యాయి. పురుషుల సింగిల్స్ విభాగంలో సీనియర్ షట్లర్ హెచ్.ఎస్ ప్రణయ్ సెమీఫైనల్లోకి దూసుకెళ్లగా.. మెన్స్ డబుల్స్‌లో సాత్విక్ సాయిరాజ్ రాంకిరెడ్డి, చిరాగ్ శెట్టిలు సైతం సెమీఫైనల్లో ప్రవేశించారు. మెన్స్ సింగిల్స్ క్వార్టర్స్ విజయంతో ప్రణయ్ సరికొత్త చరిత్ర సృష్టించాడు. 1992లో భారత బ్యాడ్మింటన్ దిగ్గజం సయ్యద్ మోడీ ఆసియా క్రీడల్లో మెడల్ సాధించగా.. ఆ తర్వాత మెన్స్ సింగిల్స్‌లో మరో పతకం రాలేదు. తాజాగా హెచ్.ఎస్ ప్రణయ్ 21 ఏండ్ల సుదీర్ఘ పతక నిరీక్షణకు తెరదించాడు. గురువారం జరిగిన క్వార్టర్‌ఫైనల్లో మలేషియా షట్లర్ లీ జి జియాపై 21-16, 21-23, 22-20తో ప్రణయ్ ఉద్విగ్న విజయం నమోదు చేశాడు. తొలి గేమ్‌ను అలవోకగా నెగ్గిన ప్రణయ్.. 28 నిమిషాల రెండో గేమ్‌ను టైబ్రేకర్‌లో చేజార్చుకున్నాడు. 30 నిమిషాల పాటు హోరాహోరీగా సాగిన నిర్ణయాత్మక మూడో గేమ్ సైతం టైబ్రేకర్‌కు దారితీయగా ఈసారి ప్రణయ్ ప్రతాపం చూపించాడు. 2-1తో క్వార్టర్‌ఫైనల్లో ఘన విజయం సాధించి సెమీఫైనల్లోకి అడుగుపెట్టాడు. కనీసం కాంస్య పతకం ఖాయం చేసుకున్నాడు.

పురుషుల డబుల్స్‌లో స్టార్ జోడీ సాత్విక్, చిరాగ్‌లు అంచనాలను అందుకున్నారు. క్వార్టర్‌ఫైనల్లో సింగపూర్ జోడీపై ఏకపక్ష విజయంతో సెమీస్‌కు చేరుకున్నారు. 21-7, 21-9తో క్వార్టర్‌ఫైనల్లో సత్తా చాటిన సాత్విక్, చిరాగ్‌లకు సింగపూర్ షట్లర్ల నుంచి కనీస పోటీ ఎదురుకాలేదు. సెమీస్‌లో అడుగుపెట్టి సాత్విక్, చిరాగ్‌లు సైతం మెడల్ ఖాయం చేసుకున్నారు.



ఖతర్నాక్ కివీస్

- కాన్వే, రచిన్ అజేయ సెంచరీలు
- ఇంగ్లాండ్‌పై కివీస్ ఘన విజయం

నవతెలంగాణ-అహ్మదాబాద్ : డెవాన్ కాన్వే (152 నాటౌట్, 121 బంతుల్లో 19 ఫోర్లు, 3 సిక్సులు), రచిన్ రవీంద్ర (123 నాటౌట్, 96 బంతుల్లో 11 ఫోర్లు, 5 సిక్సులు) అజేయ సెంచరీలతో చెలరేగటంతో 2023 ఐసీసీ ప్రపంచకప్ ఆరంభ మ్యాచ్‌లో డిఫెండింగ్ చాంపియన్ ఇంగ్లాండ్‌పై న్యూజిలాండ్ 9 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. 283 పరుగుల ఛేదనలో రెండో వికెట్‌కు ఏకంగా 273 పరుగుల అజేయ భాగస్వామ్యం నెలకొల్పిన కాన్వే, రచిన్ రవీంద్ర.. ఇంగ్లాండ్ బౌలర్లను ఉతికారేశారు. ఈ ఇద్దరు శతక నాదం చేయటంతో 36.2 ఓవర్లలో మరో 82 బంతులు మిగిలి ఉండగానే న్యూజిలాండ్ విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్ 50 ఓవర్లలో 282/9 పరుగులు చేసింది. జో రూట్ (77, 86 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్), కెప్టెన్ జోశ్ బట్లర్ (43, 42 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సులు), జానీ బెయిర్‌స్టో (33, 35 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్) రాణించారు. కివీస్ బౌలర్లలో మాట్ హెన్రీ (3/48), మిచెల్ శాంట్నర్ (2/37), గ్లెన్ ఫిలిప్స్ (2/17) మెరవటంతో ఓ దశలో ఇంగ్లాండ్ 118 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయింది. మిడిల్ ఆర్డర్ నిలిచి ఇంగ్లాండ్‌కు ఓ మోస్తరు స్కోరు అందించారు. రచిన్ రవీంద్ర 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు అందుకున్నాడు. ఇక ఐసీసీ 2023 ప్రపంచకప్ ఆరంభ వేడుకలు లేకుండా మొదలైంది. లక్షకు పైగా సీటింగ్ సామర్థ్యం కలిగిన మొతెరా స్టేడియంలో తొలి మ్యాచ్ ఆరంభ సమయానికి పది శాతం సీట్లు కూడా నిండలేదు!.

నేడు ఉప్పల్‌లో డచ్, పాక్ ఢీ : ఐసీసీ ప్రపంచకప్‌లో పాకిస్థాన్, నెదర్లాండ్స్ నేడు తలపడనున్నాయి. ఇక్కడ ఆడిన రెండు వార్మప్‌ల్లో ఓటమి చవిచూసిన పాకిస్థాన్.. పసికూన నెదర్లాండ్స్‌పై భారీ విజయంతో ఆత్మవిశ్వాసం సాధించాలని చూస్తుంది. పాక్, డచ్ మ్యాచ్ మధ్యాహ్నం 1.30 గంటలకు ఆరంభం.

నాలుగో విడత 17676 ఇండ్ల పంపిణీ

- జీహెచ్‌ఎంసీ పరిధిలో ఏడు ప్రాంతాల్లో పత్రాలు అందజేసిన మంత్రులు



నవతెలంగాణ-సిటీబ్యూరో

డబుల్ బెడ్ రూం ఇండ్ల పంపిణీ కార్యక్రమంలో భాంగా జీహెచ్‌ఎంసీ పరిధిలో నాలుగో విడతలో 17676 డిగ్నిటీ డబుల్ బెడ్ రూం ఇండ్లను ఏడు ప్రాంతాల్లో మంత్రులు గురువారం పంపిణీ చేశారు. కుత్బుల్లాపూర్‌లోని దుండిగల్‌లో 2550 ఇండ్లను మంత్రి మహమూద్ అలీ పంపిణీ చేయగా, కొల్లూరులో మంత్రి హరీశ్‌రావు 7241 ఇండ్లను పంపిణీ చేశారు. మేడ్చల్ మురహరిపల్లిలో 2376 ఇండ్లను మంత్రి మల్లారెడ్డి పంపిణీ చేశారు. ఇక రాంపల్లిలో 2845 ఇండ్లను డిప్యూటీ స్పీకర్ పద్మారావు పంపిణీ, ఉప్పల్ చైతన్య నగర్‌లో 396 ఇండ్లను మంత్రి సబితా ఇంద్రారెడ్డి, కొర్రెములలో 720 ఇండ్లను మంత్రి తలసాని పంపిణీ చేశారు. తుముకుంటలో 1548 ఇండ్లను డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి లబ్దిదారులకు అందించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ.. లబ్దిదారులపై ఒక్క రూపాయి భారం లేకుండా అన్ని సౌకర్యాలతో కూడిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించి ఉచితంగా ఇస్తున్న దేశంలోని ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. సుమారు రూ. 10 వేల కోట్లతో జీహెచ్‌ఎంసీ పరిధిలో లక్ష ఇండ్ల నిర్మాణం చేపట్టినట్టు వివరించారు. ఇప్పటి వరకు 60 వేలకు పైగా ఇండ్లను లబ్దిదారులకు కేటాయించినట్టు చెప్పారు. ఎంతో పారదర్శకంగా, పార్టీలకు అతీతంగా, రాజకీయ జోక్యం లేకుండా లబ్దిదారులను ఎంపిక చేస్తున్నట్టు తెలిపారు. ఎలాంటి విమర్శలకు అవకాశం లేకుండా ర్యాండమైజేషన్ పద్ధతిలో ఆన్‌లైన్ డ్రా నిర్వహించి కేటాయింపు చేస్తున్నట్టు వివరించారు. దసరా కానుకగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అందజేస్తున్నట్టు చెప్పారు. ఇండ్లు రాని వారు అధైర్యపడొద్దని, దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులైన వారందరికీ ఇండ్లను దశల వారీగా తప్పకుండా ఇస్తామని చెప్పారు.

నిన్నటి దాకా ఒక లెక్క..నేటి నుంచి మరో లెక్క..

- ఉద్యోగ, కార్మికులను విస్మరిస్తే.. రాష్ట్రానికి ఫీవర్ తప్పదు
- హామీలు అమలు చేయకపోతే.. ఎక్కడి చెత్త అక్కడే
- ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే లోపు సమస్యలు పరిష్కరించాలి
- గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మికుల మహాధర్నాలో వక్తలు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

అత్యంత వెనుకబడిన, కడు పేదరికంలో బతుకుతున్న గ్రామ పంచాయతి ఉద్యోగ, కార్మికుల పట్ల ప్రభుత్వం వివక్ష చూపుతున్నదనీ, ఇది కచ్చితంగా చట్టబద్ధ నేరమేనని వక్తలు విమర్శించారు. సర్కారు హామీలన్నీ నీటిమూటలుగా మిగిలాయనీ, మల్టీపర్పస్ విధానం పేర వారితో వెట్టి చాకిరి చేయించుకోవటం తగదనీ, ఆ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఓడ దాటేదాక ఓడ మల్లన్న..ఓడ దాటినంక బోడి మల్లన్న అన్నట్టుగా హామీలు ఇచ్చి .. ఎన్నికలైపోయాక తెడ్డు చూపాలని భావిస్తే..నిన్నటి దాకా ఒక లెక్క..నేటి నుంచి మరో లెక్కలా ఉంటుందని హెచ్చరించారు. పర్యాటక స్వర్గధామమైన ఫ్రాన్స్, దాని రాజధాని పారిస్ ప్రజలకు నల్లులు నరకం చూపిస్తున్నాయని గుర్తు చేశారు. ఇప్పటికే జ్వర తెలంగాణగా మారిన రాష్ట్రంలో తమ సమస్యలు పరిష్కరించకుంటే.. రాష్ట్రానికే ఫీవర్ పట్టుకుంటుందని హెచ్చరించారు. గొర్రెతోక బెత్తెడు వేతనాలతో, రోజురోజుకు పెరుగుతున్న నిత్యావసర వస్తువల ధరలతో ఎలా బతికేదని ప్రశ్నించారు. బీజేపీ, బీఆర్‌ఎస్ విధానాల ఫలితంగానే సామాన్యులకు అందనంతగా ధరలు పెరుగుతున్నాయని విమర్శించారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చేలోపు తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గురువారం హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద గ్రామ పంచాయతి ఉద్యోగులు, కార్మికులు చేపట్టిన మహాధర్నాకు రాష్ట్రం నలుమూలల నుంచి వేలాదిగా కార్మికులు తరలి వచ్చారు. 'మా సమస్యలు పరిష్కరించని సర్కార్ మాకొద్దు' 'పంచాయతి సిబ్బందిని పర్మినెంట్ చేయాలి'. 'వేతనాలు పెంచాలి' 'మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలి' 'కారోబార్, బిల్‌కలెక్టర్లు, గుమస్తాలకు ప్రత్యేక గుర్తింపు కల్పించాలి' అంటూ పెద్దపెట్టున వారు నినాదాలు చేశారు. ధర్నాకు శ్రామిక మహిళలు పెద్దఎత్తున కదిలి వచ్చారు. సద్దిమూటలు సంకనబెట్టుకుని ఎర్రజెండా చేబూని ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే..రాబోయే ఎన్నికల్లో తడాఖా చూపిస్తామంటూ..స్లోగన్స్ ఇచ్చారు. కార్యక్రమంలో జేఏసీ చైర్మెన్, సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయమంటే..కల్లబొల్లి మాటలతో బొంకుతున్నదని విమర్శించారు. పాత పీఆర్సీ ప్రకారం పెంచాల్సిన వేతనాన్ని పెంచకుండా..తప్పుడు మాటలు చెబుతూ, కార్మికులతో వెట్టి చాకిరి చేయించుకుంటుందని చెప్పారు. మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని అమలు చేయటమంటే..బానిస విధానాన్ని ముందుకు తీసుకురావటమేనన్నారు. క్యాటగిరీల వారిగా గుర్తింపు ఇవ్వటానికి ప్రభుత్వం ఎందుకు వెనకాడుతున్నదని ప్రశ్నించారు. దళిత, గిరిజనులకు ఎంతో చేస్తున్నామని ఊదరగొడుతున్న ప్రభుత్వం.. సామాజికంగా వెనుకబడి, ఈ 'చెత్త'పని చేస్తున్న దళిత, గిరిజన, వెనుకబడిన తరగతులకు చెందిన కార్మికుల పట్ల ఈ ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని ప్రశ్నించారు. ఎన్నికలొస్తే..సారా సీసాకో, కాసులకో ఓటును కొనుక్కోవచ్చనే ధీమాతో పాలకులున్నారని చెప్పారు. అందుకే తమ సమస్యలు పరిష్కరించకుండా ఓటడిగే హక్కు మీకు లేదని తెగేసి చెప్పాల్సిన సమయం వచ్చిందని గుర్తు చేశారు. మూడు నాలుగు రోజుల్లో తమ సమస్యల పట్ల ప్రభుత్వ వైఖరి ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్మికుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ప్రజాక్షేత్రంలో తేల్చుకుంటామని హెచ్చరించారు. జేఏసీ ప్రధాన కార్యదర్శి(ఏఐటీయూసీ) ఎండీ యూసఫ్, జేఏసీ సలహాదారు (ఐఎఫ్‌టీయూ) కె సూర్యం, అనురాధ, ఎస్.దాసు,చాగంటి వెంకటయ్య, పి అరుణ్‌కుమార్ మాట్లాడుతూ 34 రోజులుగా చేసిన సమ్మె సందర్భంగా మంత్రి ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారని ఆవేదన వ్యక్తం చేశారు. సమ్మె విరమణకు ముందు, ఆ తర్వాత మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడే మాటలకు పొంతన లేకుండా పోయిందని విమర్శించారు.వేతనాల పెంపు,పర్మినెంట్,స్పెషల్ స్టేటస్ ఇవ్వడంతో పాటు సిబ్బందిని పీఆర్సీ పరిధిలోకి తీసుకురావటంతో పాటు ప్రధాన సమస్యలను ప్రభుత్వం పక్కకు పెట్టిందని తెలిపారు. కార్మికులు చనిపోతే మట్టి ఖర్చులకు రూ.10వేలు, రూ.5లక్షల ఇన్సూరెన్స్ కల్పిస్తామంటూ స్వతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా సర్క్యులర్ జారీ చేశారని గుర్తు చేశారు. ఆ సర్క్యులర్‌లో విధివిధానాలు నిర్ణయించకుండానే ఉత్తర్వులు జారీ చేయటమేంటని ప్రశ్నించారు.బతకటానికి కడుపునింపమని కోరితే..చనిపోతే సాగనంపటానికి ఖర్చులు ఇస్తామంటూ ప్రభుత్వం చెప్పటం విడ్డూరంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో పి శివబాబు, ఎస్ నర్సింహారెడ్డి,జయచంద్ర, పొట్ట యాదయ్య గ్యార పాండు, పాలడుగు సుధాకర్, పి గణపతి రెడ్డి, మదుసూదన్‌రెడ్డి , జె వెంకన్న, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటి జాగా దక్కే వరకూ పోరాటం

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్



నవతెలంగాణ-వాజేడు

పేదలకు ఇంటి స్థలాలు ఇప్పించిన చరిత్ర ఎర్రజెండా పార్టీకే ఉందని, వారికి జాగా దక్కే వరకు పోరాటాలు చేస్తామని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ స్పష్టంచేశారు. ములుగు జిల్లా వాజేడు మండలంలోని గుడిసెల పోరాట కేంద్రంలో కొప్పుల రఘుపతి అధ్యక్షతన జరిగిన సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. 26 రోజులుగా వందలాది మంది పేద ప్రజలు గుడిసెలు వేసుకుని నివాసముంటున్నారని, ప్రభుత్వ యంత్రాంగం స్పందించకపోవడం బాధాకరమని అన్నారు. గుడిసెవాసులంతా ఐక్యతతో ప్రతిఘటనకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ప్రధాని మోడీకి అత్యంత ఆప్తుడైన అదానీకే భూమి ధారాదత్తం చేస్తున్నారని విమర్శించారు. పదేండ్లుగా కేసీఆర్ ప్రభుత్వం పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు, దళితులకు మూడెకరాల పొలం, ఇంటికో ఉద్యోగం ఇస్తానన్న హామీలు నేటికీ అమలు కాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఎన్నికల సమయంలో పేదల కోసం సంక్షేమ పథకాలు గుర్తుకొస్తాయని, కానీ వారు కష్టాల్లో ఉన్నప్పుడు మాత్రం గుర్తుకురారని విమర్శించారు. కష్టకాలంలో పేదల అండదండగా ఉండేది ఎర్రజెండా మాత్రమేనని తెలిపారు. పోలీస్, రెవెన్యూ, అధికార పార్టీ రౌడీలు, బుల్డోజర్లతో వచ్చి బెదిరించినా, లాఠీచార్జీ చేసినా, గుడిసెలు పడగొట్టినా.. ప్రతి పేదవాడికి భూమి దక్కేవరకూ పోరాడతామని, ఈ భూమిని వదిలేది లేదని స్పష్టంచేశారు.

కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్, మచ్చ వెంకటేశ్వర్లు, సూడి కృష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకట్‌రెడ్డి, జిల్లా నాయకులు బీరెడ్డి సాంబశివ, గ్యానం వాసు, దావూద్, వంకా రాములు, చిట్టిబాబు, రాజేష్, దేవయ్య, దామోదర్, కృష్ణ బాబు, సౌమ్య, చిన్న తదితరులు పాల్గొన్నారు.

కులాంతర, మతాంతర వివాహాలను ప్రోత్సహించాలి

- ఎస్వీకే కార్యదర్శి వినయకుమార్
- అనిల్-భారతి జంట ఆదర్శ వివాహం

నవతెలంగాణ - ముషీరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం కులాంతర, మతాంతర వివాహాలను ప్రోత్సహించాలని, ఆ జంటలకు రక్షణ కల్పించాలని హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం కార్యదర్శి ఎస్.వినయ కుమార్ కోరారు. మూడు సంవత్సరాలుగా ప్రేమించుకుంటున్న అనిల్- భారతి జంట పెండ్లికి తల్లిదండ్రులు నిరాకరించారు. గురువారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో కులాంతర వివాహాల సంక్షేమ సంఘం, సీపీఐ(ఎం) ముషీరాబాద్ నియోజకవర్గం కార్యదర్శి ఎం.దశరథ్ ఆధ్వర్యంలో వారికి ఆదర్శ వివాహం జరిపించారు. ఈ సందర్భంగా వినయకుమార్ మాట్లాడుతూ.. దేశంలో కులాంతర మతాంతర వివాహాలకు రక్షణ లేకుండా పోయిందని తెలిపారు. విందులు వినోదాలు జరిగేటప్పుడు అన్ని మతాల, కులాల వారు సామూహికంగా కలిసి భోజనం చేస్తారు కానీ కులాంతర మతాంతర వివాహాలకు మాత్రం అడ్డంకులు సృష్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాలకులు కులాలను, మతాలను పెంచి పోషిస్తున్నారని తెలిపారు. కులాంతర వివాహాలలో శాస్త్రీయ దృక్పథం ఆలోచనలు ఉన్నాయని, యావత్ ప్రపంచం కులాంతర వివాహాలను ప్రోత్సహిస్తుంటే తెలంగాణలో మాత్రం కులాంతర వివాహాలు చేసుకున్నందుకు 90 మందిని చంపారని ఆవేదన వ్యక్తం చేశారు. కులాంతర వివాహాలు చేసుకున్నందుకు కన్న బిడ్డలను చంపుతున్నారని తెలిపారు. ఇటువంటి సంస్కృతిని రూపుమాపి కులాంతర, మతాంతర వివాహాలు జరిగేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహించాలన్నారు. ఆదర్శ వివాహం చేస్తున్న వారికి ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. ఈ వివాహానికి కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్ బాబు, టీపీఎస్‌కే గౌరవ అధ్యక్షులు రాముల, అధ్యక్షులు భూపతి వెంకటేశ్వర్లు, తదితరులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

అమెరికా స్పీకర్‌కు ఉద్వాసన!

అమెరికా ప్రజాప్రతినిధుల సభ కాంగ్రెస్ స్పీకర్ అంటే అధికార వ్యవస్థలో దేశ అధ్యక్షుడి తరువాత స్థానంలో ఉంటుంది. రెండు వందల ముప్పై నాలుగు సంవత్సరాల దేశ పార్లమెంటు చరిత్రలో అవిశ్వాసంతో తొలగించిన తొలి స్పీకర్‌గా రిపబ్లికన్ పార్టీకి చెందిన కెవిన్ మెకార్థీ పేరు రికార్డులకెక్కింది. అతగాడి స్థానంలో పార్లమెంటు

> రుణ పరిమితి అంశంలో కూడా బైడెన్‌తో రాజీపడినట్లు, వచ్చే ఏడాది ఎన్ని కల్లో బైడెన్‌ను ఓడించాలంటే గరిష్టంగా ఇబ్బందులు పెట్టా లన్న పార్టీ విధానాలకు ద్రోహం చేశాడని జూన్‌లో మెకార్థీ మీద విమర్శలు వెల్లువెత్తాయి. పళ్లూడగొట్టుకొనేందుకు ఏ రాయి అయితేనేం అన్నట్లుగా అమెరికాలో రిపబ్లికన్లు, డెమో క్రాట్లకు తేడా ఏమంటే కుడి ఎడమ కన్నులాంటిదే. ఎవరైనా కార్పొరేట్లకోసం యుద్ధాలను, ఉద్రిక్తతలను సృష్టించాల్సిందే, ఆయుధాలను అమ్మిపెట్టాల్సిందే. ఇతర దేశాల మీద ఎవరు దాడిని ప్రారంభించినా రెండోవారు కొనసాగించాల్సిందే. కొన్ని సామాజిక అంశాల్లో పశ్చిమితవాదం, కాస్త ఉదార వాదం అంతే తేడా.

మీద దాడి చేయించిన కేసును ఎదుర్కొంటున్న పెద్దమనిషి, ప్రజా ప్రతినిధుల సభలో సభ్యుడే కాని మాజీ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ పదవిని అధిష్టించే అవకాశం లేకపోలేదని వార్తలు వచ్చాయి. నిజంగా అదే జరిగితే సభలో లేని ఒకరు ఎన్నికవటం కూడా ఒక రికార్డే అవుతుంది. ఇలాంటి విపరీత పరిణామాలు జరగటానికి కారణాలేమిటన్నది ఆసక్తికరం. మహా భారతంలో కర్ణుడి చావుకు కారణాలనేకం అన్నట్లుగా అమెరికాలో కొనసాగుతున్న ఆర్థిక అస్థిరత, దాని ప్రపంచ పెత్తనానికి తగులుతున్న ఎదురు దెబ్బలు, వచ్చే ఏడాది ఎన్నికల్లో ప్రతిపక్ష, పాలకపక్షం మధ్య అధికారం కోసం వెంపర్లాట, పార్టీలలో అంతర్గత కుమ్ములాటలు ఇలా దేనివాటా ఎంత అన్న దాన్ని పక్కన పెడితే మొత్తం మీద స్పీకర్ పదవికి ఎసరు తెచ్చింది. చిత్రం ఏమిటంటే నెలా పదిహేను రోజుల పాటైనా తమ ప్రభుత్వ పరువు కాపాడాడాన్న కృతజ్ఞత కూడా లేకుండా డెమోక్రాట్లు మెకార్థీని గద్దె దించారు. వారికెందుకు కోపం అంటే పార్లమెంటు మీద దాడి చేయించిన ట్రంప్‌ను తొలుత ఖండించిన ఆ పెద్దమనిషి తరువాత మడమ తిప్పి బలపరిచాడు. నమ్మదగిన రకం కాదన్నది వారి భావన. రెండవది వచ్చే ఎన్నికల్లో గెలుపు కోసం రిపబ్లికన్ల మీద దాడికి ఒక కొత్త అస్త్రంగా పనికి వస్తుంది. తాజా పరిణామాలను ప్రేరేపించిందేమంటే రష్యా మీద పోరుకు ఉక్రెయిన్‌కు నిధుల అందచేత. దాని మీద తలెత్తిన వివాదంలో నిధులను గణనీయంగా తగ్గించకపోతే ప్రభుత్వ చెల్లింపులను ఆమోదించేదిలేదని గత కొద్దివారాలుగా మెజారిటీ రిపబ్లికన్లు భీష్మించుకున్నారు. సెప్టెంబరు 30వ తేదీలోగా పార్లమెంటు ఆమోదం లేకపోతే ఒకటవ తేదీ నుంచి మిలిటరీతో సహా ప్రభుత్వం నుంచి వేతనాలు ఎవరికీ రావు. దీన్నే ప్రభుత్వ స్తంభన లేదా మూత అన్నారు. గడువుకు ఒక రోజు ముందు స్పీకర్ ప్రభుత్వ-పాలకపక్షం మధ్య రాజీ కుదిర్చి నవంబరు 17 వరకు ఉక్రెయిన్‌కు మినహా ఇతర అవసరాలకుగాను షరతులతో కూడిన అంటే మన ఓట్ ఆన్ ఎకౌంట్ బడ్జెట్ మాదిరి నిధులు విడుదల చేసేందుకు ఒక బిల్లును ప్రతిపాదించి ఆమోదానికి తెర తీశారు. ఇది అధ్యక్షుడు జో బైడెన్‌తో చేతులు కలపటమేనంటూ రిపబ్లికన్ పార్టీలో తొలి నుంచీ వ్యతిరేకిస్తున్న ఎంపీలు ధ్వజమెత్తారు. అంతేకాదు, స్పీకర్ మీద తామే అవిశ్వాస తీర్మానం పెట్టి డెమోక్రాట్ల మద్దతును కోరారు. కాంగ్రెస్‌లో రిపబ్లికన్లకు 221, డెమోక్రాట్లకు 2012 స్థానాలున్నాయి. స్పీకర్‌ను వ్యతిరేకిస్తూ 2016, సమర్థిస్తూ 2010 రావటంతో పదవి నుంచి తప్పుకోవాల్సి వచ్చింది.



తాను మరోసారి పోటీకి దిగటంలేదని ప్రకటించిన మెకార్థీ దిగిపోతూ తాత్కాలిక స్పీకర్‌ను నియమించాడు. కాంగ్రెస్ వారం రోజుల విరామం తరువాత ఈ నెల 11న తిరిగి సమావేశం కానుంది. అప్పుడు ఎన్నిక జరుగుతుందా అన్నది సందేహమే. రిపబ్లికన్ పార్టీలో కుమ్ములాట ముదిరి చీలిక వస్తే డెమోక్రాట్లు ఆ పదవిని దక్కించుకోవచ్చు. నిబంధనల ప్రకారం సభలో మెజారిటీ వస్తేనే స్పీకర్ ఎన్నిక అవుతారు, దానికి నిర్దిష్ట వ్యవధి లేదు. 1789లో రెండు నెలల కాలంలో 133 సార్లు ఓటింగ్ జరిపి ఎన్ను కున్నారు. ఈ ఏడాది జనవరి నాలుగు-ఏడవ తేదీలలో 15 సార్లు ఓటింగ్ జరిగి మెకార్థీ ఎన్నికయ్యాడు. రుణ పరిమితి అంశంలో కూడా బైడెన్‌తో రాజీపడినట్లు,వచ్చే ఏడాది ఎన్నికల్లో బైడెన్‌ను ఓడించాలంటే గరిష్టంగా ఇబ్బందులు పెట్టాలన్న పార్టీ విధానాలకు ద్రోహం చేశాడని జూన్‌లో మెకార్థీ మీద విమర్శలు వెల్లువెత్తాయి. పళ్లూడగొట్టుకొనేందుకు ఏ రాయి అయితేనేం అన్నట్లుగా అమెరికాలో రిపబ్లికన్లు, డెమోక్రాట్లకు తేడా ఏమంటే కుడి ఎడమ కన్ను లాంటిదే. ఎవరైనా కార్పొరేట్ల కోసం యుద్ధాలను, ఉద్రిక్తతలను సృష్టించాల్సిందే, ఆయుధాలను అమ్మిపెట్టాల్సిందే. ఇతర దేశాల మీద ఎవరు దాడిని ప్రారంభించినా రెండోవారు కొనసాగించాల్సిందే. కొన్ని సామాజిక అంశాల్లో పచ్ఛిమితవాదం, కాస్త ఉదారవాదం అంతే తేడా. కార్పొరేట్ల లాబీ, నమ్మిన వారికి ఎక్కువ లబ్దిచేకూర్చేందుకే అధికార కుమ్ములాటలు తప్ప మరొకటేమీ కనిపించదు. నూతన స్పీకర్ ఎన్నిక ఏ మలుపు తిరుగుతుందో, వచ్చే ఏడాది ఎన్నికల్లో ఏ ప్రభావం కలిగిస్తోందో అప్పుడే చెప్పలేము.

పార్లమెంట్‌లో విద్వేష ప్రసంగం!

సమాజంలో ఈనాడు విశృంఖలంగా కనిపిస్తున్న ముస్లింలపై విద్వేష ప్రసంగాలనేవి ఇప్పుడు పార్లమెంట్‌ను కూడా ముట్టడించాయి. కొత్త పార్లమెంట్ భవనంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశాల చివరి రోజున, ఢిల్లీకి చెందిన బీజేపీ పార్లమెంట్ సభ్యుడు రమేష్ బిదూరి, బిఎస్‌పి ఎం.పి డానిష్ అలీపై అత్యంత దారుణమైన, అసభ్యకరమైన ముస్లిం వ్యతిరేక పదాలను ఉపయోగించారు. 'ముల్లా టెర్రరిస్ట్' అంటూ వాడిన పదాలను గతంలో ఎన్నడూ పార్లమెంట్‌లో విని వుండ లేదు. కానీ డానిష్ అలీని ఉద్దేశించి బిదూరీ పదే పదే ఆ పదాలను ఉపయోగించారు. బిదూరీ మాట్లాడిన



వీడియోను దేశవ్యాప్తంగా పదులు, వేల సంఖ్యలో ప్రజలు చూశారు. తీవ్రమైన ఆగ్రహావేశాలు పెల్లుబికాయి. వెంటనే సదరు సభ్యుడు బిదూరీపై లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, పాలకపార్టీ నాయకత్వం కఠినమైన చర్యలు తీసుకుంటుందని ఎవరైనా ఆశిస్తారు. కానీ అటువంటిదేమీ జరగలేదు. ప్రతిపక్షాల మనోభావాలు దెబ్బతిన్నట్లైతే తాము విచారిస్తున్నామని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. అంతకు మించి, ముస్లిం వ్యతిరేక దూషణలను ఖండించడం గానీ లేదా డానిష్ అలీకి క్షమాపణలు చెప్పడం గానీ జరగలేదు.

బిదూరీని సభ నుండి సస్పెండ్ చేస్తూ తక్షణ చర్యలు తీసుకోవాల్సిన స్పీకర్, కేవలం బిదూరీకి గట్టిగా హెచ్చరిక చేయడంతోనే ఆగిపోయారు. ఇకపై సభలో ఇలాంటి సంఘటనలు పునరావృతమైతే సహించేది లేదని మాత్రం హెచ్చరించి వదిలేశారు.

ప్రతిపక్ష సభ్యులు పదే పదే తాము లేవదీయాలనుకున్న అంశాలను లేవనెత్తడానికి ప్రయత్నించినా లేదా ప్రభుత్వాన్ని ప్రశ్నించడానికి ప్రయత్నించినా లోక్‌సభ, రాజ్యసభల్లో ప్రిసైడింగ్ అధికారులు వారి పట్ల వ్యవహరించే తీరుకు పూర్తి విరుద్ధంగా పై సంఘటన వుంది. రాజ్యసభలో, 'ఆప్' ఎం.పి సంజరు సింగ్‌ను వర్షాకాల సమావేశాలకు మొత్తంగా సస్పెండ్ చేశారు. పైగా ఆయనపై గల ఫిర్యాదును సభా హక్కుల కమిటీ పరిష్కరించే వరకు ఆ సస్పెన్షన్‌ను కొనసాగించారు. 'ఆప్' మరో ఎం.పి రాఘవ్ చద్దా కూడా గత సమావేశాల్లో సస్పెండ్ అయ్యారు. లోక్‌సభలో 'ఆప్' సభ్యుడు సుషైల్ కుమార్ రాథి మిగిలిన వర్షాకాల సమావేశాలకు సస్పెండ్ కాగా, సభా హక్కుల కమిటీ సమావేశమై, తిరిగి తీసుకోవాల్సిందిగా సిఫార్సు చేసేవరకు లోక్‌సభలో కాంగ్రెస్ పార్టీనేత అధిర్ రంజన్ చౌదరి సస్పెండయ్యారు. బిదూరీపై చర్య తీసుకోవాలని కోరుతూ దానిష్ అలీ రాసిన లేఖపై స్పీకర్ ప్రతిస్పందించలేదు. బీజేపీ, బిదూరీకి షోకాజ్ నోటీసు జారీ చేసింది కానీ ఇంతవరకు ఎలాంటి చర్య తీసుకోలేదు.

బిదూరీపై చర్య తీసుకోవడానికి బదులుగా, ఆయనకు అండగా నిలబడే విషయమై బీజేపీ ఆందోళన చెందుతోంది. ప్రధానికి వ్యతిరేకంగా అప్రజాస్వామ్య వ్యాఖ్యలు చేయడం ద్వారా అలీ, బిదూరీని రెచ్చగొట్టారంటూ నిషికాంత్ దూబే వంటి బీజేపీ ఎంపీలు స్పీకర్‌కు లేఖలు రాశారు.

దేశవ్యాప్తంగా కాషాయ మూకలు ముస్లిం వ్యతిరేక ప్రసంగాలు చేయడం, ముస్లింలపై దాడులకు పాల్పడుతున్న నేపథ్యంలోనే బిదూరీ విద్వేష ప్రసంగాలను కూడా చూడాల్సి వుంది. ముస్లిమ్‌లను సమూలంగా నిర్మూలించాలంటూ ధర్మ సంసద్‌లు పిలుపివ్వడం, గోవులను అక్రమంగా రవాణా చేస్తున్నారని లేదా గొడ్డు మాంసాన్ని తీసుకెళుతున్నారనే అనుమానాలతో ముస్లింలను వేధించి, కొట్టి చంపడమనేది హర్యానా, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర వంటి బీజేపీ పాలిత రాష్ట్రాల్లో నిత్యం జరుగుతున్నాయి. రైల్వే రక్షక దళం (ఆర్.పి.ఎఫ్)కి చెందిన కానిస్టేబుల్ కదులుతున్న రైల్లో ముగ్గురు ముస్లింలను కాల్చి చంపడం, ముస్లిం విద్యార్థిని సహచర విద్యార్థులు వరుసగా చెంపపై కొట్టాలంటూ ముజఫర్ నగర్‌లో ఒక స్కూలు టీచర్ ఆదేశించడం వంటి సంఘటనలు చోటు చేసుకుంటున్న తరహాలోనే బిదూరీ సంఘటనను మనం చూడాల్సి వుంది. హిందువులు నివసించే ప్రాంతాల్లో ముస్లిం చిరు వ్యాపారులు తమ వ్యాపారాలను చేసుకోనివ్వకుండా అడ్డుకోవడం, ఆర్థికంగా వారిని బహిష్కరించాలంటూ బెదిరింపుల నేపథ్యంలోనే ఇవన్నీ జరుగుతున్నాయి.

బిదూరీపై పార్లమెంట్‌లో కఠిన చర్య తీసుకోవడంలో విఫలమవడంతో పార్లమెంట్ ప్రతిష్టను కించబరిచినట్లైంది. పాలక పార్టీ పెంచి పోషిస్తున్న ఇస్లామో ఫోబియాకు చట్టబద్ధమైన ముద్ర వేసేలా వుంది. బిదూరీ విద్వేష ప్రసంగమనేది మొత్తంగా బీజేపీ వైఖరి లేదా దృక్పథంలో భాగమేనన్నది ఈ సంఘటన రుజువు చేస్తోంది. రాజదండాన్ని ప్రతిష్టించిన కొత్త పార్లమెంట్ భవనంలో దీన్ని 'హిందూత్వ శక్తి'గా బీజేపీ పార్లమెంట్ సభ్యులు భాష్యం చెబుతున్నారు. దానికి అనుగుణంగానే వ్యవహరిస్తున్నారు.

('పీపుల్స్ డెమోక్రసీ' సంపాదకీయం)

'మాల్గుడి' సృష్టికర్త ఆర్.కె.నారాయణ్

ఇండియన్ ఇంగ్లీషు సాహిత్యానికి మూల స్థంభాలైన ముగ్గురు మహా రచయితల్లో ఆర్.కె.నారాయణ్ ఒకరు. మిగతా ఇద్దరు ముల్క్‌రాజ్ ఆనంద్, రాజారావు. ఆర్కే నారాయణ్ పేరు వినగానే 'మాల్గుడి' గుర్తుకొస్తుంది. మాల్గుడి అనేది ప్రపంచ దేశపటం మీద ఎక్కడా కనిపించదు. అది ఆర్.కె. నారాయణ్ ఊహల్లోంచి రూపుదిద్దుకున్న దక్షిణ భారత పట్టణం. 1930 సెప్టెంబర్‌లో ఆయన దానికి రూపకల్పన చేశారు. అప్పుడాయన వయసు ఇరవైనాలుగు. ఏదైనా మంచి పని విజయదశమి నాడు ప్రారంభించాలని ఆయన అమ్మమ్మ పార్వతి చెప్పిన విధంగా ముందు ఆయన ఒక రైల్వేస్టేషన్ వాతావరణం ఊహించి అక్కడి మనుషులు, మనస్తత్వాలు, స్థలాలు వాటి ప్రాముఖ్యతలకు రూపకల్పన చేస్తూ పోయారు. చివరికి అదే మాల్గుడి పట్టణం అయ్యింది. ఆయన అక్కడక్కడ మాల్గుడి స్థల ప్రాశస్త్యాన్ని గురించి కూడా చెప్పారు. 'వెయిటింగ్ ఫర్ మహాత్మా' నవలలో మాల్గుడిని మహాత్మా గాంధీ దర్శిస్తారని 'భారతి' అనే మహిళ ఎదురుచూస్తూ ఉంటుంది. స్వాతంత్ర్యోద్యమం సాగుతున్న దశలో మహాత్ముడి కోసం ఎదురుచూసే 'భారతి' ఎవరో మనం సులభంగానే ఊహించుకోవచ్చు. బుద్ధుడు తన పర్యటనలో భాగంగా మాల్గుడికి వచ్చాడని శ్రీరామచంద్రుడు కూడా అరణ్య మార్గాన లంక వైపు సాగిపోతూ మాల్గుడి మీదుగానే వెళ్ళాడని కూడా రాశారు. ఇటు పురాణాలు అటు చారిత్రికాంశాలు చర్చించడం వల్ల పాఠకులు మాల్గుడి అనే పట్టణం నిజంగానే ఎక్కడో ఉందని భ్రమించారు. ఆర్.కె. నారాయణ్ రచనలపై పరిశోధ నలు చేసిన డా. జేమ్స్ యం. ఫిన్నెల్లీ ఆయన రచనల్లోని అనేక అంశాలు క్రోడీకరించి మాల్గుడి పట్టణానికి ఒక "ఊహాచిత్రం" కూడా తయారు చేశాడు.



డాక్టర్ దేవరాజు మహారాజు


స్వాతంత్ర్యానంతరం దేశంలో మారిన పరిస్థితుల్ని ఆర్.కె. నారాయణ్ తన మాల్గుడి పట్టణంలో కూడా ప్రతిఫలింపజేశారు. ఆ రోజుల్లో బ్రిటీష్ వారి విగ్రహాలు తొలగించడం, రహదారుల పేర్లు మార్చడం జరిగాయి. మాల్గుడిలో ఎప్పటి నుంచో ఉన్నా ఫెడరిక్ లాలే విగ్రహాన్ని తొలగించడం తర్వాత హిస్టారికల్ సొసయిటీలు కొన్ని ముందుకొచ్చి, ఆయన స్వాతంత్ర్యానికి దోహదం చేసిన ఆంగ్లేయుడని, భారతీయుల మిత్రుడని, ఆయన విగ్రహం తొలగించడం సరికాదని వాదిస్తాయి. ఆర్.కె. నారాయణ్ సృజనాత్మక రచనల్లో ఇలాంటి అంశాలన్నీ పరిశీలించి గ్రహంగ్రీన్ "మాల్గుడి వంటి ఊహాజనితమైన పట్టణం ప్రపంచ సాహిత్యంలో మరొకటి లేదని" కితామిచ్చాడు. విలియం ఫాక్‌నర్ కూడా తన రచనల్లో యోక్నా పటావ్‌ఫా దేశాన్ని అందులో బట్లర్ సీ, ఈస్టర్ రోడ్ వంటి వాటిని కల్పించి రాశారు. అయితే వాటికన్నా ఆర్.కె. నారాయణ్ సృష్టి మాల్గుడియే అన్ని రకాలుగా క్షుణ్ణంగా చిత్రితమైందని ప్రపంచ సమీక్షకులు అభిప్రాయపడ్డారు.

ఆర్.కె. నారాయణ్ తన ఇరవై తొమ్మిదవ ఏట 1935లో తొలి నవల స్వామినాథన్ అండ్ టాటే రాశారు. స్క్రిప్టు ఆక్స్‌ఫర్డ్‌లో ఉన్న ఒక మిత్రుడికి పంపారు. ఆ మిత్రుడు దాన్ని అక్కడున్న నవలా రచయిత గ్రహంగ్రీన్ కిచ్చాడు. అది చదివి గ్రీన్ దక్షిణ భారతంలో మాల్గుడిలోని జనజీవితం, మనస్తత్వాలు అద్భుతంగా చిత్రింతమైనాయని ప్రశంసించాడు. అంతేకాదు అది అక్కడ ప్రచురణ కావడానికి సిఫారస్ చేశాడు. నవల పేరు 'స్వామి అండ్ ఫ్రెండ్స్' గా మార్చాడు. పైగా రచయితకు ఒక సూచన చేశాడు. "రాసిపురం కృష్ణస్వామి అయ్యర్ నారాయణ స్వామి" పేరుతో ప్రచురిస్తే జనంలోకి పోవడం కష్టమని, రచయిత పేరు బాగా సంక్షిప్తం చేయాలనీ చెప్పాడు. ఆ విధంగా ఆర్.కె. నారాయణ్ పేరు స్థిరపడింది. భారతదేశం తలెత్తి చెప్పుకోతగ్గ గొప్ప సృజనకారుడి పేరుగా సాహిత్య చరిత్రలో నిలిచిపోయింది.

స్వామి అండ్ ఫ్రెండ్స్ తర్వాత వెలువడ్డ 'ద బాచిలర్ ఆఫ్ ఆర్ట్స్' 1937- 'ద ఇంగ్లీష్ టీచర్' 1945 అనే రెండు నవలలతో కలిపి ఆయన ఆత్మకథ ఆధారంగా వెలువడ్డ ట్రైలోజి అయ్యాయి. 'ద డార్క్ రూం' 1938 - 'మిస్టర్ సంపత్' 1948 - 'ద ఫైనాన్షియల్ ఎక్స్‌పర్ట్' - 1952 'ద గైడ్' 1958 - 'ద టైగర్ ఆఫ్ మాల్గుడి'1983 వంటివి కొన్ని ముఖ్యమైన నవలలు పదిహేను దాకా ప్రకటించారు. ఆర్.కె. 'మాల్గుడి డేస్ 1942' - 'లాలిరోడ్ అండ్ అదర్ స్టోరీస్' 1956 - 'ద హార్స్ అండ్ టూ గోల్స్' -1970 - 'ద బ్యానియన్ ట్రీ అండ్ అదర్ స్టోరీస్' 1985- వంటి కథా సంపుటాలు ఆరు ప్రకటించారు. రామాయణ మహాభారత గ్రంథాల నుండి తీసుకున్న కథలు మూడు సంకలనాలు వెలువడ్డాయి. 'ద డేట్‌లెస్ డైరీ' 1960 - 'మైడేస్' 1974 - 'ఎ రైటర్స్ నైట్‌మేర్' 1988 వంటి ఇతర గ్రంథాలు మరో ఆరు వెలువడ్డాయి. సాహిత్య అకాడెమీ అవార్డు పొందిన 'ద గైడ్' నవల హిందీ చలనచిత్రంగా విజయవంతమైంది. కథకు ఫిలింఫేర్ అవార్డు అందింది. 'ద గైడ్' చిత్రం ఇంగ్లీషులో కూడా వెలువడింది. స్క్రిప్టు రాయడానికి పెరల్స్ బక్ భారతదేశం వచ్చి దేవానంద్‌కు సహాయపడ్డారు.

దేశ విదేశాల్లో సమీక్షకులు, విమర్శకులు ఆర్.కె. నారాయణ్‌ను ఎంతో సీరియస్‌గా చదివారు. యురోపియన్ దేశాల రచయితలకిచ్చిన స్థాయిని, గౌరవాన్ని ఇచ్చారు. ఊహాజనితమైన పట్టణాన్ని సృష్టించినందుకు విలియం ఫాక్నర్‌తో పోల్చినట్టు గానే, కథానికా శిల్పంతో ఈయనను గైడిమపాసాతో పోల్చారు. గ్రహంగ్రీన్ ఈయనను 'ఇండియన్ చెహొవ్' అన్నారు. 'ద న్యూయార్కర్' పత్రిక ఈయన రచనల్లోని వాస్తవికత నికోలయ్ గొగోల్ వాస్తవికతను తలపిస్తోందని రాసింది. పులిట్జర్ ప్రైజ్ స్వీకరించిన జంపాలహరి నారాయణ్ కథల్ని ఓ హెన్రీ కథలతోనూ, ఫ్రాంక్ ఓక్‌నర్ ఫ్లాన్నరీ ఓ'కనర్ కథలతోనూ పోల్చారు. 1938లో సోమర్‌సెట్ మామ్ మైసూర్ వచ్చిన ప్పుడు ఆర్.కె. నారాయణ్‌ను కలవాలనుకున్నారు. అప్పటికి ఆయన దేశంలో ప్రసిద్ధుడు కాలేదు. ఎవరూ సరైన సమాచారం ఇవ్వకపోవడం వల్ల ఆయన కలవలేకపోయారు. తర్వాత ఆర్.కె. నవల 'ద డార్క్ రూం' చదివి అమోఘంగా ప్రతిస్పందిస్తూ వివరంగా ఉత్తరం రాశారు. అలాగే సమకాలీనుడైన ఇ.యం. ఫాస్టర్, ఆర్.కె.నారాయణ్ సున్నిత హాస్యంతో కథ నొప్పించే తీరును ఇష్టపడ్డారు. కొందరు విమర్శకులు అందుకే ఈయనను 'దక్షిణ భారత ఇ.యం. ఫాస్టర్' అని అన్నారు.

ఇవన్నీ అవుతూ ఉండగానే అమెరికాలో నారాయణ్ పేరు క్రమక్రమంగా బలపడుతూ వచ్చింది. రాక్ ఫెల్లర్ ఫౌండేషన్ ఫెలోషిప్‌తో మొదటిసారి అమెరికా వెళ్ళిన నారాయణ్ - మిచిగన్ స్టేట్ యూనివర్సిటీ, యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా, యూనివర్సిటీ ఆఫ్ బర్కిలీలలో తన సాహిత్య ప్రసంగ పరంపరను కొనసాగించారు. ఆ సమయంలోనే జాన్ ఉప్‌డైక్ నారాయణ్‌ను చార్లెస్ డికెన్స్‌తో పోల్చాడు. ఆర్.కె. నారాయణ్ జీవిత కథ రాసిన విలియం వాల్ష్ గాని, వైట్ మాసన్ గాని, ఎడ్మండ్ విల్సన్ గాని చెప్పింది ఒకటే తమకు దక్షిణ భారత దేశపు హిందూ కుటుంబాలలోని సంక్లిష్టతల్ని సరళంగా తొలిసారి చెప్పిన వాడు ఆర్.కే. నారాయణ్ అని, ఆయన బ్రిటీష్ ఇండియా గూర్చి న్యూస్‌రిపోర్టులు, సంపాదకీయాలు రాయలేదని ఆ ప్రభావం జన సామా న్యంపై ఎలా పడిందో మాత్రమే రాశా రని, నేరుగా రాజకీయాలు చర్చించడం రచయితలకు తప్పని సరికాదని అన్నారు. వ్యక్తుల మనస్తత్వాలు, మూఢ నమ్మకాలు, చాదస్తాలు వివరిస్తూ జీవనసరళిని ప్రతిభావంతంగా చిత్రించారని అన్నారు. ఆర్.కె. నారాయణ్ తన అనుభవాల్ని, అనుభూతులను మాత్రమే తన పాత్రల ద్వారా వ్యక్తీకరించారనీ, దాన్ని మనం అర్థం చేసుకోవాల్సి ఉంటుందని ప్రశంసించారు.



(అక్టోబర్ 10 ఆర్.కె. నారాయణ్ జయంతి)

> తన యాభై అయిదవ ఏట 1961లో "ద మ్యాన్ ఈటర్ ఆఫ్ మాల్గుడి" నవల వెలువడే నాటికి ఆర్.కె. నారాయణ్ ధనిక రచయిత కాగలిగారు. మైసూర్‌లో పెద్ద బంగళా, మెర్సిడెస్ బెంజీకారు స్వంతం చేసుకోగలిగారు. బహుశా రచయితగా అంత డబ్బు గడించడం ఏ భారతీయుడికీ సాధ్యం కాలేదు. ఆర్.కె. నారాయణ్ గొప్పగొప్ప ఉద్యోగాలు చేయలేదు. ఇతరాత్ర వ్యాపారాలు చేయలేదు, కేవలం రచయితగానే శ్వాసించాడు, జీవించాడు. రచయితగానే ప్రపంచ దేశాలు పర్యటించాడు. దేశంలో అత్యున్నత పౌర పురస్కారాలు పద్మభూషణ్, పద్మ విభూషణ్ స్వీకరించారు.

ఆర్.కె. నారాయణ్ 1906 అక్టోబర్ 10న మదరాసులో జన్మించారు. తండ్రి ప్రధానోపాధ్యాయుడు కావడం వల్ల, కొంతకాలం తండ్రి పాఠశాలలోనే చదువుకున్నాడు. కాని, మాటిమాటికీ తండ్రికి బదిలీ అవుతూ ఉండడం వల్ల, పిల్లవాణ్ణి వాళ్ళ అమ్మమ్మ పార్వతి దగ్గర ఉంచారు. ఆమె ఇతన్ని 'కుంజప్పా' అని పిలుచుకునేది. హైస్కూల్ నుండే సృజనాత్మక రచనలు చదవడం అలవాటైన కారణంగా చదువు మీద ధ్యాస ఉండేది కాదు. ప్రి యూనివర్సిటీలో ఒకసారి, డిగ్రీలో ఒకసారి పరీక్షలు తప్పడం వల్ల, రెండేళ్ళ చదువుపోయింది. మధ్యలో దొరికిన కాలాన్ని ఆయన వృథా చేయలేదు. డికెన్స్, ఉడ్‌హౌస్, థామస్ హార్డే, ఆర్థర్ కోనన్ డైల్ వంటి రచయితల్ని క్షుణ్ణంగా చదివాడు. తనుకూడా రచయితగా స్థిరపడాలని కలలు కన్నాడు. ఎం.ఎ. చదువుతూ కాలం వృథా చేయడం ఇష్టం లేక, స్కూలు టీచరై తీరిక వేళల్లో రచనలు చేయాలనుకున్నాడు. అలాగే స్కూలు టీచరుగా ఉద్యోగంలో చేరాడు కూడా. కాని ఓ సారి ఆ స్కూలు హెడ్మాస్టర్ తనని డ్రిల్ మాస్టర్ స్థానంలో విధులు నిర్వహించమనడంతో కోపం వచ్చి ఉద్యోగం మానేశాడు. రాసుకోవడం తప్ప తను మరో పని చేయలేనన్న నిర్ణయానికి వచ్చాడు.

తన యాభై అయిదవ ఏట 1961లో "ద మ్యాన్ ఈటర్ ఆఫ్ మాల్గుడి" నవల వెలువడే నాటికి ఆర్.కె. నారాయణ్ ధనిక రచయిత కాగలిగారు. మైసూర్‌లో పెద్ద బంగళా, మెర్సిడెస్ బెంజ్‌కారు స్వంతం చేసుకోగలిగారు. బహుశా రచయితగా అంత డబ్బు గడించడం ఏ భారతీయుడికీ సాధ్యం కాలేదు. ఆర్.కె. నారాయణ్ గొప్పగొప్ప ఉద్యోగాలు చేయలేదు. ఇతరాత్ర వ్యాపారాలు చేయలేదు, కేవలం రచయితగానే శ్వాసించాడు, జీవించాడు. రచయితగానే ప్రపంచ దేశాలు పర్యటించాడు. దేశంలో అత్యున్నత పౌర పురస్కారాలు పద్మభూషణ్, పద్మ విభూషణ్ స్వీకరించారు. 'ఎ.సి. బెన్సన్ మెడల్' వంటి అంతర్జాతీయ, గుర్తింపులు సాధించారు. పలుమార్లు నోబెల్‌కు నామినేట్ అయ్యి కూడా నోబెల్ స్వీకరించని మహా రచయితల్లో ఒకరయ్యారు.

చివరిదశలో నారాయణ్ ఒంటరిగానే మైసూర్‌లో జీవించారు. ఒక ఎకరం పొలం కొని అందులో వ్యవసాయం చేయించారు. కొనేది లేకపోయినా రోజూ పగలు మార్కెట్‌కి వెళ్ళి అక్కడి జనంతో కలిసి, తిరిగి మాట్లాడుతూ ఉండేవారు. దేశ కాల సమస్యల గూర్చి విషయ సేకరణే ఆయన ధ్యేయం! డెబ్బయి మూడవ యేట రాజ్యసభకు నామినేట్ అయ్యారు. పార్లమెంట్ మెంబర్‌గా పూర్తికాలం ఉన్నారు. వయసు బాగా పైబడిన తర్వాత, ఆయన మైసూర్ నుండి మకాం మార్చి చెన్నైలో కూతురు ఇంటికి దగ్గరగా ఉండేవారు. చివరి నవల 'గ్రాండ్ మదర్స్ టెల్' ఎనభై ఏడేళ్ల వయసులో రాశారు. అది తన చిన్నతనంలో తన అమ్మమ్మ తనకు చెప్పిన కథ 'ద హిందూ' దినపత్రిక సంపాదకులు ఎన్.రామ్ దాదాపు రోజూ వచ్చి సాయంత్రాలు మాట్లాడి పోయేవారు. తొంభయి నాలుగవ యేట 2001 మే 13 న చెన్నైలో కన్నుమూసిన ఆర్.కె. నారాయణ్, అంతిమ క్షణంలో వెంటిలేటర్ మీద వైద్యం స్వీకరిస్తూ కూడా తను బాగుపడి త్వరలో మరో నవల ప్రారంభించాలని ఉత్సుకత ప్రదర్శించారు. ఇలాంటి వారి జీవితాల గురించి ఈ తరం రచయితలు, రాబోయే తరాల వారూ తప్పక తెలుసుకోవాలి. వ్యక్తిత్వ వికాసానికి సంబంధించి అనేక అంశాలు గ్రహించడానికి, అవలోకించుకోవడానికి తప్పక ఉపయోగపడతాయి.

- కేంద్ర సాహిత్య అకాడెమి అవార్డు విజేత, జీవశాస్త్రవేత్త

మోడీ 'స్వచ్ఛ భారత్' ఓ పగటి కల



రైతు శ్రమలాగానే పారిశుధ్య శ్రమ కూడా మన దేశంలో విస్మరణకు గురౌతున్నది. ఈ రెండు శ్రమలూ అమూల్యమైనవి. ఒకటి ఆహార భద్రతను కల్పిస్తే మరొకటి ఆరోగ్య భద్రతను కల్పిస్తుంది. పరిశుభ్రత లేకుండా ప్రజారోగ్యం ఉండదు. లక్షల రూపాయల జీతం ఇస్తామన్నా పారిశుధ్యం, సఫాయి పనులకు చాలామంది ముందుకు రారు. ఎందుకంటే ఆ దుర్గంధ దుర్భర పరిస్థితులను భరించడం, వాటి మధ్యన పనిచేయడం కష్ట సాధ్యం. స్వతంత్ర భారతావని అమృతోత్సవ వేడుకలు (75 ఏళ్ళు) జరుపుకుంటున్న ఈ తరుణంలో సైతం దేశ వ్యాప్తంగా ఇంకా 20 లక్షల మందికి పైగా సఫాయి కార్మికులు మానవ మల మూత్రాలను చేతులతో తట్టలతో ఎత్తి పారపోయడం, మ్యాన్‌హోల్స్‌లో పూర్తిగా దిగబడి మురికిని తొలగించడం ఎంతటి నరకప్రాయమో ఊహించుకోవచ్చు. దీనినే అమానవీయ సఫాయి పని (ఇన్ హ్యూమన్ స్కావింజర్స్ వర్క్) అని కూడా అంటున్నారు. పాలకుల చిత్త శుద్ధి, రాజకీయ సంకల్పంతో కూడిన విధివిధానాలే పారిశుధ్య పనికి న్యాయం చేయగలవు తప్ప పైపై నాటకాలు ఎంత ఆడితే మాత్రం ఏం ప్రయోజనముంటుంది?



కె. శాంతారావు
9959745723

'స్వచ్ఛ భారత్ - స్వాస్థ భారత్' అంటూ ప్రధాని మోడీ మరల చీపురు పట్టారు. జాతిపిత మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని మొన్నటికి మొన్న స్వచ్ఛత కీ సేవా కార్యక్రమంలో వినూత్నంగా ఫిట్‌నెస్ ఆరోగ్య సంరక్షణను జత చేసారు. ఇందుకు సంబంధించి ఫిట్‌నెస్ నిపుణుడు అంకిత్ బైయాన్ పూరియాను కలుపుకున్నారు. ప్రధాని పిలుపు మేరకు దేశమంతటా జరిగిన కార్యక్రమంలో లక్షలాది మంది స్వచ్ఛందంగా పాల్గొన్నట్టు మీడియా తెలిపింది. బస్టాండులు, మార్కెట్‌లు, రహదారులు, జలవనరులు, తీర ప్రాంతాలు, బడులు, గుడులు, గోశాలలు వీరు శుభ్రపరిచిన ప్రాంతాలు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ తన అధికార ప్రచారం 'ఎక్స్' లో ఈ విధంగా షేర్ అయింది. 'నేడు దేశమంతా స్వచ్ఛతపై దృష్టి పెట్టింది. నేను బైయాన్ పూరియా కలిసి స్వచ్ఛతా కార్యక్రమంలో పాల్గొన్నాం. కేవలం పరిసరాలు శుభ్రపరచడమే కాదు. ఫిట్‌నెస్ ఆరోగ్యం కూడా ముఖ్యం. ఇదంతా స్వచ్ఛభారత్ స్వాస్థ భారత్ కోసమే' అని ప్రధాని ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించిందని అదే మీడియా తెలిపింది. కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు, పార్టీ నాయకులు, ప్రభుత్వ ఉద్యోగులు, విద్యార్థులు, స్వచ్ఛంద కార్యకర్తలు ఓహ్ ఒకరేమిటి ఇలా ఎంతోమంది రంగంలోకి వచ్చి చీపుర్లకు పని చెప్పారట. ప్రైవేటు కంపెనీలు, ధార్మిక సంస్థలు కూడా ఈ శ్రమదానంలో పెద్ద ఎత్తున పాల్గొనడం విశేషమని వివరించింది. దేశాన్ని పరిశుభ్రంగా మార్చాలని కేంద్ర ప్రభుత్వం తీర్మానించుకున్నదని, ఇదొక సవాలు, సాహసమని, చెత్తరహిత భారత్ అనే కలను సాకారం చేసుకుందామని, క్రికెట్ లీడరు విరాట్ కోహ్లి, రోహిత్ శర్మలు కూడా ఇందుకు మద్దతు ఇచ్చారనీ...! ఇలా ఇలా ఊదర కొట్టింది. నిజమే. అయితే స్వచ్ఛభారత్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా గాంధీని (చీపురు పట్టుకున్న గాంధీ చిత్రంతో సహా) ఉపయోగించుకుంటున్న బీజేపీ పారిశుధ్యం కృషిలో గాంధీ అభిప్రాయాలకు ఏమైనా విలువిస్తుందా? అనేది మిలియన్ డాలర్ల ప్రశ్న.

'మనకు స్వేచ్ఛా భారత్ ఎంత ముఖ్యమో స్వచ్ఛ భారత్ అంతే ముఖ్యం' అని గాంధీజీ నిరంతరం నినదించాడు. పారిశుధ్యం పనిని పుణ్య కార్యంగా భావించాలని తనదైన శైలిలో చెప్పాడు. నమ్మాడు ఆచరించాడు. స్వహస్తాలతో దొడ్లు శుభ్రపరిచి ఆరాధ్యుడయ్యాడు. స్వాతంత్ర్యానంతరం మన భారత్ పచ్చని ప్రకృతి, పంటపొలాలతో నిత్యం శోభిల్లాలని ఆకాంక్షించాడు.

బహుశ ఈ దృష్ట్యానే, స్వచ్ఛతవైపు మరో అడుగు అంటూ ప్రధాని అయిన కొత్తలోనే మోడీ 2014 లోనే స్వచ్ఛ భారత్ మిషన్ (క్లీన్ ఇండియా మిషన్) ప్రారం భించారు. ఈ మిషన్ ఓ ప్రతిష్టాత్మక పథకమని కూడా అప్పుడు చెప్పుకొచ్చారు. 2014-19 ఐదేండ్ల కాలంలో 62వేల కోట్ల రూపాయల నిధులతో నాలుగువేల పట్టణాలకు పారిశుధ్య సేవలను అందించనున్నట్టు ప్రకటించారు. 2019 అక్టోబరు 2 మహాత్మాగాంధీ 150వ జయంతి కల్లా భారత్‌ను బహిరంగ మలమూత్ర విసర్జనా రహిత దేశంగా మార్చనున్నట్టు తెలిపారు. గ్రామాలలో సైతం కమ్యూనిటీ, వ్యక్తిగత టాయ్ లెట్స్ నిర్మాణానికి తోడ్పడి ఓ.డి.ఎఫ్ (ఓపెన్ డెఫెకేషన్ ఫ్రీ) సాధిస్తామని పేర్కొన్నారు. ఇదో స్వచ్ఛతా ఉద్యమం అని, పేర్కొంటూ అమితాబచ్చన్, అమీర్‌ఖాన్, సచిన్ టెండుల్కర్, సానియా మీర్జా వంటి ప్రముఖుల్ని ఎందరినో రంగంలోకి దింపారు. మరేమైంది? మోడీ ప్రధానిగా ఉన్న ఈ పదేండ్లలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నది. కథ మళ్ళీ మొదటికి వచ్చినట్టు అర్థమయింది. గ్రామాల్లో నగరాల్లో ఎక్కడ తిరిగినా ఎవరికి వారికి ఇది ప్రత్యక్ష అనుభవ సత్యం.

ఎక్కడబడితే అక్కడ చెత్త చెదారం, మురికి తాండవిస్తూనే ఉన్నది. నగరాలు, పట్టణాలు, గ్రామాలు ఎక్కువభాగం బహిరంగ మలవిసర్జన ప్రాంతాలుగా కన్పిస్తునే ఉంటాయి. అసలు దేశంలో సగం కుటుంబాలకు మాత్రమే (49 శాతం) మెరుగైన పారిశుధ్య సేవలు అందుతున్నాయని జాతీయ కుటుంబ సర్వే తెలిపింది. ముఖ్యంగా పేదరికంతో మురికి జతకూడి ఉంటుందనే విషయం మనం మరువరాదు. నగరాలు పటణాల్లో మురికివాడలు పెరుగుతూనే ఉన్నాయి.

> ప్రపంచంలో ఏ దేశంలో లేనంతగా మనదేశం మానవ వనరులతో అలరారుతున్నది. చిత్తశుద్ధితో కృషి చేసినపుడు ఏదీ సాధ్యం కాకమానదు. చెత్త, మురికి ఎక్కువగా పేరుకు పోవడానికి ప్రధాన కారణం ప్లాస్టిక్ ఉత్పత్తులు, వాటి వాడకం. వాటిని నియంత్రిం చడంలో ప్రభుత్వ విధి విధానాలు తోడ్పడాలి తప్ప అది అదే, ఇది ఇదే అన్నట్టు వ్యవ హరిస్తే చివరకు స్వచ్ఛ భారత్ శ్రమదానం ఓఫార్స్‌గా, మొక్కుబడి కార్యక్రమంగా మిగిలి పోతుంది. ఇప్పుడు జరుగుతున్నది అదే. అలాగే పచ్చదనం అడవుల పెంపకానికి ప్రకృతి సంరక్షణకు పెద్ద ఎత్తున ఉపాధి కల్పనా చర్యలు చేపట్టాలి. పౌరుల దైనందిన జీవనంలో పచ్చదనం - పరిశుభ్రత అంతర్భాగం అయ్యేలా ఎక్కడికక్కడ నిర్దిష్ట ప్రణాళికలు రచించి అమలు పరచాలి.

గ్రామాలు దారిద్ర్యంతో అల్లాడుతూనే ఉన్నాయి. మురికిని తొలగించాలంటే ముందుగా పేదరిక నిర్మూలన జరగాల్సిందే. ఇందులో రెండో అభిప్రాయానికి తావులేదు, పేదలకు తాగునీరే కరువైనప్పుడు టాయిలెట్ల నిర్మాణంతో వారికి పనిఏమి? మిషన్ యాటిట్యూడ్ (దృక్పథం) అంటే తాను నిర్విరామంగా చేస్తూ ఇతరులచే ఆ పని చేయించడం, గాంధి కృషి ఆ విధంగా ఉంది గనుకనే ప్రపంచ వ్యాప్తంగా ప్రజా నాయకుడయ్యాడు.

ప్రపంచంలో ఏ దేశంలో లేనంతగా మన దేశం మానవ వనరులతో అలరారుతున్నది. చిత్తశుద్ధితో కృషి చేసినపుడు ఏదీ సాధ్యం కాకమానదు. చెత్త, మురికి ఎక్కువగా పేరుకుపోవడానికి ప్రధాన కారణం ప్లాస్టిక్ ఉత్పత్తులు, వాటి వాడకం. వాటిని నియంత్రించడంలో ప్రభుత్వ విధివిధానాలు తోడ్పడాలి తప్ప అది అదే, ఇది ఇదే అన్నట్టు వ్యవహరిస్తే చివరకు స్వచ్ఛభారత్ శ్రమదానం ఓఫార్స్‌గా, మొక్కుబడి కార్యక్రమంగా మిగిలిపోతుంది. ఇప్పుడు జరుగుతున్నది అదే. అలాగే పచ్చదనం అడవుల పెంపకానికి ప్రకృతి సంరక్షణకు పెద్దఎత్తున ఉపాధి కల్పనాచర్యలు చేపట్టాలి. పౌరుల దైనందిన జీవనంలో పచ్చదనం - పరిశుభ్రత అంతర్భాగం అయ్యేలా ఎక్కడికక్కడ నిర్దిష్ట ప్రణాళికలు రచించి అమలు పరచాలి. ప్రజాస్వామ్య పద్ధతుల్లో అందర్నీ భాగస్వాముల్ని చేయాలి. యధా రాజా తథా ప్రజ అన్నట్టు నాయకుడు ముందుండి నడిపించాలి. లేనిపక్షంలో స్వచ్ఛ భారత్ అనేది ఎప్పటికీ నిజంగాని ఓ పగటికలగానే మిగిలిపోతుంది.

నవతెలంగాణ
5
కరీంనగర్
శుక్రవారం | అక్టోబర్ 06, 2023 | www.navatelangana.com


కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న ఆశా కార్యకర్తలు, నాయకులు

ఆశాల సమ్మెతో అనారోగ్య తెలంగాణ..

- డిమాండ్లు నెరవేర్చే వరకు పోరాటం
- సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎడ్ల రమేష్
- కలెక్టరేట్ ఎదుట మహాధర్నా

నవతెలంగాణ - కరీంనగర్

ఆశా కార్యకర్తల సమ్మెతో బంగారు తెలంగాణ అనారోగ్య తెలంగాణ అయ్యిందని సీఐటీయూ కరీంనగర్ జిల్లా కార్యదర్శి ఎడ్ల రమేష్ అన్నారు. ఆశా కార్యకర్తలకు ఫిక్స్‌డ్ వేతనం రూ.18వేలు, ఈఎస్ఐ, పీఎఫ్, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన నిరవధిక సమ్మెలో భాగంగా గురువారం 11వ రోజు కలెక్టర్ కార్యాలయం ఎదుట మహాధర్నా కార్యక్రమం విజయవంతం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా ఆశా కార్యకర్తలు సమ్మె వల్ల ప్రజలంతా రోగాలతో హాస్పిటల్‌లో బెడ్స్ దొరక్కకుండ వరండాలో వైద్యం పొందుతున్నారని అన్నారు. అదే ఆశ కార్యకర్తలు విధుల్లో ఉంటే ప్రజల ఇండ్లలోనే వైద్యం అందేది అన్నారు. ప్రజల ప్రాణాలు, ఆశా వర్కర్ల డిమాండ్స్ రాష్ట్ర ప్రభుత్వం లెక్కలోకి తీసుకోకుండా మొండి వైఖరి ప్రదర్శించడం దారుణమన్నారు. ఆరోగ్య మహిళ పథకం అమలు ఎక్కడికక్కడ నిలిచి పోతుందని, అంగన్వాడీ సమ్మె స్ఫూర్తితో ఆశ కార్యకర్తల సమ్మె డిమాండ్స్ పరిష్కారమయ్యే వరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. దేశ వ్యాప్తంగా స్కీం వర్కర్స్ 3కోట్ల మంది కనీస వేతనం నిర్ణయం చేయాలని ఆందోళన చేస్తుంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని అన్నారు. అప్పుల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆశా కార్యకర్తలకి ఫిక్స్‌డ్ వేతనం 10వేలు నిర్ణయం చేశారు, వారి కంటే తక్కువ ఇస్తున్న సంగతి హరీష్‌వు అబద్ధాలు మాట్లాడుతున్నారు అని అన్నారు. బంగారు తెలంగాణ రాష్ట్రంలో ఆశా కార్యకర్తలకి కనీస వేతనం నిర్ణయం చేయలేని మీరు దేశాన్ని ఎలా ఉద్ధరిస్తారని ఎద్దేవా చేశారు. ప్రజల ప్రాణాలు కాపాడిన మహిళ సైనికులు ఆశా కార్యకర్తలు అని, కంటి వెలుగు, లెప్రసీ, మలేరియా, టీబీ గుర్తింపు కార్యక్రమంలో అత్యున్నత పాత్ర వహించారని అన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్, గుడికందుల సత్యం, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు నరేష్ పటేల్, సీఐటీయూ మాజీ జిల్లా కార్యదర్శి సుంకరి సంపత్, దళిత లిబరేషన్ ఫ్రంట్ నాయకులు మర్వాడి సుదర్శన్, టీజేఎస్ నాయకులు గంగారెడ్డి, తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి మారెళ్ల శ్రీలత, జిల్లా అధ్యక్షురాలు శారద, నాయకులు పద్మ, శోభ, విజయ లక్ష్మి, రాజమణి, లలిత, శైలజ, పద్మ, శోభ, రజియా, లక్ష్మి, శంకరమ్మ, పరిమిత, స్వరూప, లక్ష్మి, సదాలక్ష్మి, సరోజన, సుహాసిని, లత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

కరీంనగర్ సీపీ సుబ్బారాయుడు

నవతెలంగాణ - కరీంనగర్ క్రైం : సైబర్ నేరాల విషయంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ ఎల్.సుబ్బారాయుడు సూచించారు. ఈ యేడాది జులై 16న కరీంనగర్‌కు చెందిన రియా మొత్వానీకి గుర్తు తెలియని వ్యక్తి ఫోన్ చేసి 'ఉద్యోగం ఇప్పిస్తాం, ఆన్‌లైన్‌లో రివ్యూస్ ఇవ్వడమే' అని చెప్పగా, వారు చెప్పినట్లు చేయగా కొంత డబ్బును పంపారు. తర్వాత వారు ఒక టాస్కు ఇస్తాం.. చేస్తే ఎక్కువ మొత్తంలో డబ్బులు సంపాదించవచ్చని, అందుకు కొంత నగదు డిపాజిట్ చేయాల్సి ఉంటుందని చెప్పడంతో మొత్తం రూ.1,09,140 పంపి మోసపోయానని గ్రహించి కరీంనగర్-1 టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. దర్యాప్తులో తెలంగాణ రాష్ట్రం సైబర్ సెక్యూరిటీ బ్యూరో వారు అందించిన సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో నిందితుడు మోసిస్ కమల్‌ను పశ్చిమ బెంగాల్‌లో పట్టుకొని విచారించారు. ఒక గుర్తు తెలియని వ్యక్తి తన వద్దకు వచ్చి తన బ్యాంక్ అకౌంట్ పూర్తి డాక్యుమెంట్స్ ఇస్తే రెండు నెలలకు రూ.15వేలు కమిషన్ ఇస్తానని చెప్పగా, అతనికి తన బ్యాంక్ అకౌంట్ పూర్తి డాక్యుమెంట్స్ ఇచ్చి కమిషన్ తీసుకుంటున్నాడు. ఆ గుర్తు తెలియని నిందితుడు ఈ రకంగా కొన్ని బ్యాంకు అకౌంట్స్ సంపాదించి అమాయకులకు ఫోన్ చేసి డబ్బులు వివిధ అకౌంట్స్‌లలో జమ చేసుకుంటూ మోసం చేస్తున్నాడు. త్వరలోనే అతడిని గుర్తించి పట్టుకుంటామని తెలిపారు. నిందితుడు మోసిన్ కమల్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపారు. నిందితుడిని పట్టుకున్న పోలీస్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ ప్రత్యేకంగా అభినందించారు.

సీఎం కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష

మంత్రి గంగుల కమలాకర్


మాట్లాడుతున్న మంత్రి గంగుల కమలాకర్

నవతెలంగాణ - కరీంనగర్

తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వమే శ్రీరామ రక్ష అని పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. గురువారం నగరంలోని 38, 39వ డివిజన్‌లలో మేయర్ యాదగిరి సునీల్‌రావుతో కలిసి మంత్రి పర్యటించారు. 39వ డివిజన్ విద్యానగర్‌లోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు చేసి, మొక్కులు చెల్లించుకున్నారు. స్థానిక కార్పొరేటర్ కొండపల్లి సరితసతీష్‌తో కలిసి విద్యానగర్, వినాయక నగర్, విజయదుర్గా కాలనీల్లో సీసీ రోడ్లు, ఎస్‌డబ్ల్యూజీ డ్రయినేజీ, పైపులైన్, మంచినీటి సరఫరా పైపులైన్ తదితర అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. 39వ డివిజన్‌లో పాదయాత్ర చేసి మహిళలతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. మంత్రి, మేయర్‌ను వినయాకనగర్ జనరల్ సెక్రటరీ ఏన్నమనేణి నిహారికప్రకాష్‌రావు దంపతులు, కార్పొరేటర్ కొండపల్లి సరితసతీష్ దంపతులు శాలువాలతో సత్కరించారు. 38వ డివిజన్‌లో స్థానిక కార్పోరేటర్ కచ్చు రవితో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమిపూజ చేశారు. 43వ డివిజన్‌లో కార్పొరేటర్ సరిల్ల ప్రసాద్‌తో కలిసి బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. కరీంనగర్ అభివృద్ధి కొనసాగాలంటే మరోసారి ఆశీర్వదించి మా చేతులు బలోపేతం చేయాలన్నారు.

ఇస్కాన్ ప్రతినిధులతో సమావేశం..

కరీంనగరాన్ని ఓ వైపు పర్యాటకంగా అభివృద్ధి చేస్తూనే ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. గురువారం హరే రామ హరే కృష్ణ, ఇస్కాన్ ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కరీంనగరానికి ఓ వైపు టీటీడీ శ్రీవారి ఆలయం, మరో వైపు ఇస్కాన్ ఆలయంతో నగరం ఆధ్యాత్మిక కేంద్రంగా వెల్లివిరియనుందన్నారు. మరో 15 రోజుల్లో టీటీడీ ఆలయ నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయని తెలిపారు. ఇస్కాన్ ఆలయ నిర్మాణం కోసం సీఎం కేసీఆర్ 3 ఎకరాల స్థలాన్ని కేటాయించారని, ఇస్కాన్ వారిచే 20కోట్లతో ఆలయ పనులను త్వరలోనే ప్రారంభించుకోనున్నామన్నారు. ఆలయ నిర్మాణం గురించి ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు ఈ నెల 7న మధ్యాహ్నం 3 గంటలకు తెలంగాణ చౌక్ నుంచి ఆలయాన్ని నిర్మించే ప్రతిపాదిత స్థలం వరకు హరే రామ హరే కృష్ణ ఆధ్వర్యంలో రాధ గోవిందుడి శోభాయాత్రను పెద్దఎత్తున నిర్వహిస్తున్నామన్నారు. నగర వాసులు సైతం పెద్దఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, హరేరామ హరే కృష్ణ ప్రతినిధులు నరహరి స్వామి, బుర్ర మధుసూదన్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, నరేష్‌రెడ్డి, రాజ భాస్కర్‌రెడ్డి, రమేష్‌రెడ్డి పాల్గొన్నారు.

నవంబర్ 4న కరీంనగర్‌లో ప్రజాగర్జన బహిరంగసభ

సంపూర్ణ మద్దతు తెలిపిన ప్రజాసంఘాలు

ప్రజాసంఘాల జేఏసీ చైర్మన్ గజ్జెల కాంతం



నవతెలంగాణ - కరీంనగర్ : నవంబర్ 4న కరీంనగర్‌లో ప్రజాగర్జన బహిరంగసభకు సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్టు ప్రజాసంఘాల జేఏసీ చైర్మన్ గజ్జెల కాంతం తెలిపారు. గురువారం కరీంనగర్‌లో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ కుల సంఘాల ప్రతినిధుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేటీఆర్‌ను సీఎం చేయడానికి కావాల్సిన ఎమ్మెల్యేల బలం కేసీఆర్‌కు ఉందన్నారు. రాష్ట్రంలో మూడు సీట్లు లేని బీజేపి సపోర్ట్ బీఆర్ఎస్‌కు లేదని, కేవలం మోడీ ఎన్నికల కోసమే సీఎం కేసీఆర్‌పై ఆరోపణలు చేశారని తెలిపారు. తొమ్మిదేళ్లుగా పసుపు బోర్డు ప్రకటించని మోడీ ఎన్నికల వేళ ప్రకటించి విధివిధానాలపై స్పష్టత ఇవ్వలేదన్నారు. చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల వాటాలు తేల్చాలని డిమాండ్ చేశారు. రిజర్వేషన్ల స్పష్టత ఇవ్వకుండా కుట్ర పన్నుతున్న బీజేపీ, ఆర్ఎస్ఎస్ కుట్రలను బయటపెట్టడానికే ప్రజాగర్జన భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. బీసీ జనాభా లెక్కలను తేల్చి రిజర్వేషన్లు అమలు చేయలన్నారు. లేనిపక్షంలో బహిరంగ సభ అనంతరం ఛలో ఢిల్లీ కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. నవంబర్ 4న నిర్వహించే ప్రజాగర్జన సభను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో పలు సంఘాల నాయకులు జీఎస్.ఆనంద్, సముద్రాల అజయ్, మెతుకు సత్యం, కలర్ సత్తన్న, కె.స్వరూప, సుద్దాల లక్ష్మణ్, అయిల ప్రసన్న, జంపాల నర్సయ్య, లత, చిందం మల్లయ్య పాల్గొన్నారు.

మానేరు పాఠశాల పీఈటీకి అభినందన



నవతెలంగాణ - కరీంనగర్

కరీంనగర్ పద్మనగర్‌లోని మానేరు సెంట్రల్ స్కూల్ మూడు సంవత్సరాలుగా వ్యాయామ ఉపాధ్యాయురాలి (పీఈటీ)గా పని చేస్తున్న తాళ్లపల్లి జయంతి పోలీస్ కానిస్టేబుల్ ఫలితాల్లో ఏఆర్ పోలీస్ కానిస్టేబుల్‌గా ఎంపికైంది. సొంతూరు నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం తాటిపల్లి గ్రామం కాగా మూడు సంవత్సరాలుగా మానేరులో పాఠశాలలో వ్యాయామ విద్య ఉపాధ్యాయురాలిగా పని చేస్తుంది. పలు క్రీడల్లో ఎందరినో రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొనేలా తయారు చేసిన జయంతిని గురువారం పాఠశాలలో మానేరు విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డి అభినందించారు. జయంతిని మానేరు విద్యాసంస్థల డైరెక్టర్ కడారి సునీతారెడ్డి, ప్రిన్సిపల్స్ రాజు చాకో, సరితారెడ్డి, పీఈటీలు సిలివేరి మహేందర్, తిరుపతి, మహేందర్ నాయక్, జహెద, ఉపాధ్యాయులు అభినందించారు.

సర్వ మతాల పండుగలకు గౌరవం

మేయర్ సునీల్ రావు



నవతెలంగాణ - కరీంనగర్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో ముఖ్యమంత్రి కేసీఆర్ పండుగలకు కానుకలు అందించి సర్వ మతాలను గౌరవిస్తున్నారని కరీంనగర్ మేయర్ యాదగిరి సునీల్‌రావు అన్నారు. 33వ డివిజన్‌లో గురువారం బతుకమ్మ చీరలను నగరపాలక సంస్థ ద్వారా మేయర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో సర్వ మతాల పండుగలను ప్రజలు ఆనందంగా జరుపుకుంటున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతి మతాల పండగలను గౌరవిస్తూ, ఆ వర్గాల ప్రజలకు కానుకలుగా దుస్తువులను అందించారని తెలిపారు. కుల వృత్తులను ప్రోత్సహించేలా ఎన్నో కార్యక్రమాలు చేపట్టి, వారికి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాంప్రదాయ పండుగ బతుకమ్మ పండగకు నగరపాలక సంస్థ ద్వారా పెద్దఎత్తున ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

బతుకమ్మ చీరలు పంపిణీ



నవతెలంగాణ - హుజురాబాద్ : హుజురాబాద్ 28వ వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధిక ఆధ్వర్యంలో మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. మున్సిపల్ కమిషనర్ సల్వాది సమ్మయ్య, కౌన్సిలర్ కల్లపెల్లి రమాదేవి పాల్గొన్నారు.



నవతెలంగాణ - గన్నేరువరం


మండలంలోని జంగపల్లిలో బతుకమ్మ చీరలను సర్పంచ్ అటికం శారద, ఎంపీటీసీ అటికం రాజేశంగౌడ్ గ్రామ పంచాయతీలో పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ గీకురు లత, వీవోలు, మహిళా మండలి సభ్యులు పాల్గొన్నారు.

మధ్యంతర భృతి 15 శాతంగా సవరించాలి

నవతెలంగాణ - కరీంనగర్

మధ్యంతర భృతి 15 శాతంగా సవరించాలని కోరుతూ గురువారం కరీంనగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి మెమొరాండం సమర్పించారు. అనంతరం టాప్ర రాష్ట్ర కార్యదర్శి జి.అశోక్ మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల, పెన్షనర్ల వేతనాలు/పెన్షన్లు సవరించడానికి వేతన సవరణ కమిషన్‌ని నియమించడాన్ని స్వాగతిస్తున్నామని అన్నారు. అదే సమయంలో మధ్యంతర భృతి కేవలం 5శాతంగా నిర్ణయించడం పెన్షనర్లను తీవ్ర నిరాశకు గురి చేసిందన్నారు. మధ్యంతర భృతిని 15 శాతంగా ఉండే విధంగా సవరించాలని, దాన్ని 01-07-2023 నుంచి అమలు చేయాలని, బకాయిలు ఉన్న 3డీఆర్ లను విడుదల చేయాలని, ఈ కుబేర్‌లో పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో టాప్ర రాష్ట్ర కార్యదర్శి జి.అశోక్, జిల్లా అధ్యక్షుడు చందుపట్ల జనార్దన్, కోశాధికారి ఇరువంటి తిరుమలయ్య, కె.నాగభూషణాచారి, బి.వెంకటయ్య, ఆర్.రామకిష్టయ్య, ఎం.వెంకటేశ్వర్లు, కొండ రాజయ్య, ఎంఏ ఫయీమ్, సిహెచ్.భాస్కరాచారి తదితరులు పాల్గొన్నారు.

7న మల్కాపూర్‌లో న్యాయ సహాయ శిబిరం



నవతెలంగాణ - కరీంనగర్ రూరల్ : జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, న్యాయ సేవా కేంద్రం జస్టిస్ కొమురయ్య లా కళాశాల ఆధ్వర్యంలో మల్కాపూర్ గ్రామంలో ఈ నెల 7న ఉచిత న్యాయ సహాయ శిబిరం నిర్వహించనున్నారు. దీనికి సంబంధించిన కరపత్రాలను కళాశాల విద్యార్థులు గురువారం మల్కాపూర్‌లో ఇంటింటికి తిరిగి పంపిణీ చేశారు. ఉచిత న్యాయ సహాయ శిబిరానికి అందరూ హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు ఆనంద్ భాస్కర్, చంద్రప్రకాష్, దిలీప్, ప్రవీణ్, ఈశ్వరయ్య, మెహబూబా, సురేందర్ పాల్గొన్నారు.

అనుమతులేని ఇసుక లారీ పట్టివేత



నవతెలంగాణ - శంకరపట్నం

శంకరపట్నం మండలంలోని నల్ల వెంకయ్యపల్లి గ్రామ శివారులో గురువారం అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న ఓ లారీని మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఎండి సిరాజ్ రహిమాన్ పట్టుకన్నారు. అనుమతి పత్రాలు లేకుండా ఓవర్ లోడ్‌తో వెళ్తున్న ఇసుక లారీని పట్టుకొని జరిమానా విధించినట్లు తెలిపారు.

అభివృద్ధి పనులకు ప్రభుత్వ విప్ కౌశిక్‌రెడ్డి శంకుస్థాపన



నవతెలంగాణ - జమ్మికుంట

జమ్మికుంట పట్టణం, మండల పరిధిలో పలు అభివృద్ధి పనులకు గురువారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఆబాది జమ్మికుంటలో ముదిరాజ్ బెస్త సంఘ భవనాలకు భూమిపూజ చేశారు. అనంతరం పట్టణంలోని గీత కార్మిక సంక్షేమ సంఘం భవనానికి భూమిపూజ చేశారు. మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లిలో అత్యాధునిక దోబీఘాట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ.. అన్ని వర్గాలకు అండగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉందన్నారు. అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో ముఖ్యమంత్రి కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. తనకు ఒక అవకాశం ఇచ్చి ఆశీర్వదించండి.. అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తానని అన్నారు. కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు, వైస్ చైర్‌పర్సన్ స్వప్నకోటి, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

జమ్మికుంట మండలంలోని గండ్రపల్లి గ్రామంలో అంబేద్కర్ కమిటీ హాల్‌ను ప్రభుత్వ విప్ పాడి కౌశిక్‌రెడ్డి ప్రారంభించారు. బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్, సర్పంచ్ పద్మ, ఉపసర్పంచ్ రావుల స్వరూపనర్సింగులు, ఎంపీటీసీ తోట కవితలక్ష్మణ్, సింగిల్‌విండో అధ్యక్షుడు పొలసాని వెంకటేశ్వరరావు, నాయకుడు బల్మూరి మాధవరావు, తదితరులు పాల్గొన్నారు.

పనుల ప్రగతిలో శ్రద్ధ వహించాలి

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్


మాట్లాడుతున్న స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్

నవతెలంగాణ - కరీంనగర్

అభివృద్ధి పనులపై శ్రద్ధ వహించి త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ తెలిపారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సీసీ చార్జెస్, ఎల్ఆర్ఎస్, ఇంటింట చెత్తసేకరణ, వర్మి కంపోస్ట్, వంద శాతం ట్యాక్స్ కలెక్షన్, పబ్లిక్ ఇన్సిట్యూట్ల క్లీనింగ్‌పై ఎంపీఓ, డీఎల్పీఓ, విద్యుత్ అధికారులతో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీలలో స్ట్రీట్ లైట్, మంచినీటి సరఫరా పనులు సక్రమంగా జరగాలన్నారు. వారంలోగా అన్ని గ్రామ పంచాయతీలలో వంద శాతం ట్యాక్స్ కలెక్షన్ పూర్తి చేయాలని, ప్రతి మాసం వచ్చే కరెంట్ బిల్లులు డ్యూ లేకుండా చెల్లించాలన్నారు. ఎల్ఆర్ఎస్ ద్వారా గ్రామాలలో గతంలో రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు కలిగి రూ.1000 చెల్లింపులు చేసిన దరఖాస్తులను వెంటనే క్లియర్ చేయాలన్నారు. పంచాయతీ కార్యదర్శుల హాజరు ప్రతిరోజు ఉదయం 9 గంటల లోగా డీఎస్ఆర్ యాప్ ద్వారా నమోదు చేయాలని లేకపోతే కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. మండల పంచాయతీ అధికారులు ప్రతి వారానికి 4 గ్రామ పంచాయతీలు తనిఖీ చేసి సంబంధిత యాప్‌లో నమోదు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో డీపీఓ వీరబుచ్చయ్య పాల్గొన్నారు.

అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన ఎమ్మెల్యే సతీష్ కుమార్


చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సతీష్ కుమార్

నవతెలంగాణ - సైదాపూర్

మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్‌కుమార్ ప్రారంభించారు. ఎలాబోతారం గ్రామం నుండి బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఎమ్మెల్యేకు బైక్ ర్యాలీతో స్వాగతం పలికారు. సైదాపూర్‌లో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. మండల పరిషత్ కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీచేశారు. రాయికల్ తండాలో నూతన గ్రామపంచాయతీ భవనం, ఎస్టీ కమ్యూనిటీ హాల్‌కు శంకుస్థాపన చేసి, బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోనే సైదాపూర్ మండలంలో అన్ని విధాల అభివృద్ధి పరచుకున్నామని అన్నారు. రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి పరిచేందుకు ప్రజలందరూ ఎమ్మెల్యేగా గెలిపించి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ పేరాల గోపాలరావు, ఎంపీపీ సారబుడ్ల ప్రభాకర్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్లు బిల్లా వెంకట్‌రెడ్డి, కొత్త తిరుపతిరెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కొండ గణేష్, తహసీల్దార్ దూలం మంజుల, సర్పంచులు అక్షయ శ్రీనివాస్, గుండేటి సునీత, బొడిగ పద్మజ, కొమురయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సోమారపు రాజయ్య పాల్గొన్నారు.

గోపాలరావుపేట మండలం ఏర్పాటు చేయాలని ఆందోళన


ఆందోళన చేస్తున్న గోపాలరావుపేట గ్రామస్తులు

నవతెలంగాణ - రామడుగు

గోపాలరావుపేట కేంద్రంగా మండలం ఏర్పాటు చేయాలని గ్రామస్తులు గురువారం ఆందోళన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోపాలరావుపేట గ్రామం చుట్టుపక్కల 6 మండలాల పరిధిలోని సుమారు 40 గ్రామాలకు ప్రధాన కూడలిగా ఉండటంతోపాటు వ్యాపార, వాణిజ్య, విద్యా కేంద్రంగా 25 సంవత్సరాలుగా కొనసాగుతుందన్నారు. గ్రామంలో అన్ని వసతులతో వ్యవసాయ మార్కెట్ యార్డు, 24 గంటల ప్రసూతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రభుత్వ పశు వైద్యకేంద్రంతోపాటు, ఒక కార్పొరేట్ హాస్పిటల్, మూడు వాణిజ్య బ్యాంకులు, రెండు పెట్రోల్ బంకులతో పాటు, సెంట్రల్ లైటింగ్, సువిశాలమైన గోపాలరావుపేట చౌరస్తా కూడలి వర్తక వాణిజ్యపరంగా జిల్లా స్థాయిలో లభించే అన్ని రకాల సామాగ్రికి నిలయమని తెలిపారు. 2006లో కరీంనగర్ లోక్‌సభ ఉప ఎన్నికల్లో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు గోపాలరావుపేట గ్రామాన్ని మండల కేంద్రంగా చేయడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. పరిపాలన సౌలభ్యం కోసం గోపాలరావుపేట గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరారు.

జాతీయ స్థాయి పోటీలకు పారమిత విద్యార్థి


విద్యార్థిని అభినందిస్తున్న పాఠశాల చైర్మెన్ డాక్టర్ ఈ.ప్రసాదరావు

నవతెలంగాణ - కరీంనగర్ : జాతీయ షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అక్టోబర్ 6 నుంచి 8 వరకు రాజస్థాన్ రాష్ట్రం జైపూర్‌లో జరగనున్న 42వ జాతీయ స్థాయి జూనియర్ అండర్-19 చాంపియన్ షిప్ పోటిలకు స్థానిక పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థి డి.అశ్విత్ పటేల్ ఎంపికయ్యాడని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రితేష్ మెహతా తెలిపారు. ఇటీవల మహబూబాబాద్ జిల్లా తొర్రూర్‌లో జరిగిన జూనియర్ రాష్ట్రస్థాయి చాంపియన్ షిప్ పోటీలలో అండర్-19 బాలుర జూనియర్ విభాగంలో డి.అశ్విత్ పటేల్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన డి.అశ్విత్ పటేల్‌ను పాఠశాల చైర్మెన్ డాక్టర్ ఈ.ప్రసాదరావు ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రాకేష్, వీయూఎం ప్రసాద్, వినోద్ రావు, హన్మంతరావు, ప్రధానోపాధ్యాయులు రితేష్ మెహతా, ప్రోగ్రాం హెడ్ గోపీకృష్ణ, సమన్వయ కర్తలు రాము, రబీంద్ర పాత్రో, హరిప్రియ, సరిత, పీఈటీలు గోలి సుధాకర్, సరిగోమ్ముల రాజు, పండుగ సంతోష్ పాల్గొన్నారు.

సుడా అధికారులతో సమీక్షా సమావేశం

నవతెలంగాణ - కరీంనగర్ : కరీంనగర్ జిల్లా కేంద్రంలోని శాతవాహన అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ కార్యాలయంలో సుడా చైర్మెన్ జీవీ.రామకృష్ణారావు అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుడా వైస్ చైర్మెన్ ప్రఫుల్ దేశాయ్, చైర్మెన్ జీవీ.రామకృష్ణారావు మాట్లాడుతూ.. సుడా పరిధిలో లే-అవుట్ ల అనుమతులలో ఎలాంటి జాప్యం జరగకుండా చూడాలని, లే-అవుట్‌ల అనుమతులు నిబంధనల ప్రకారమే ఇవ్వాలని అన్నారు. సుడా పరిధిలోని గ్రామాలలో సుందరీకరణ, వీధి దీపాలు, సెంట్రల్ లైటింగ్, సీసీ రోడ్లు, ట్యాంక్ బండ్ల నిర్మాణాలకు రూ.7.13 కోట్లను కేటాయించినట్టు చెప్పారు. కార్యక్రమంలో సుడా సభ్యులు చీటి రాజేందర్‌రావు, మంద రమేష్, చిగిరి శోభ, తోట మధు, వొల్లాల శ్రీనివాస్, వంగర రవీందర్, కాటం సురేష్, తిరుపతి నాయక్, సుడా అధికారులు నాగమల్లేశ్వర్‌రావు, కిష్టప్ప, విద్యాసాగర్, వెంకటేశం, సత్తయ్య, ఆంజనేయులు, రింషా పాల్గొన్నారు.

ఉద్యోగాలు సాధించిన వారికి సన్మానం



నవతెలంగాణ - గన్నేరువరం

ఇటీవల పోలీస్, ఆర్మీ శాఖ విడుదల చేసిన ఫలితాల్లో గన్నేరువరం మండల యువతీ, యువకులు సత్తా చాటారు. సివిల్ విభాగంలో కొట్టే సాయికృష్ణ, కొట్టే మౌనిక, కూర సాయి కృష్ణ, ముత్యం అఖిల్‌గౌడ్ కొలువులు సాధించారు. ఆర్మీలో మీసం మహేష్, కవ్వంపల్లి పవన్ ఉద్యోగం సాధించారు. మండల కేంద్రంలోని ఒకే కుటుంబంలో కొట్టే భూమయ్య- మాధవి దంపతుల కొడుకు సాయికృష్ణ, కూతురు మౌనిక ఉద్యోగాలు సాధించడం పట్ల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. వీరిని వైస్ ఎంపీపీ న్యాత స్వప్నసుధాకర్ శాలువాలు కప్పి సన్మానించారు. మీసాల ప్రభాకర్, నక్క దామోదర్, తల్లిదండ్రులు, యువకులు పాల్గొన్నారు.

యువకులకు సన్మానం



నవతెలంగాణ - చొప్పదండి

మండలంలోని భూపాలపట్నం గ్రామానికి చెందిన దాడి సతీష్ కానిస్టేబుల్ ఫలితాలలో ఎంపిక అయ్యారు. అతన్ని చొప్పదండి వైస్ ఎంపీపీ మునిగాల విజయలక్ష్మిచందు గురువారం అభినందిస్తూ సన్మానించారు.

కానిస్టేబుల్ పరీక్ష ఫలితాలలో ఉగ్యోగాలు సాధించిన పట్టణంలోని మూడో వార్డుకు చెందిన కచ్చు తిరుపతి, ఏముండ్ల రాజశేఖర్, చిల్లా సునీల్ కుమార్, అలువాల రాజ్ కుమార్‌ను వార్డు కౌన్సిలర్ మహేష్‌ని సంధ్యామల్లేశం, వార్డు ప్రజలు ఘనంగా సన్మానించారు.



కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే



నృత్యాలు చేస్తున్న విద్యార్థులు

నవతెలంగాణ-జగిత్యాల టౌన్ : ఎన్ఎస్వి కో ఎడ్యుకేషన్ డిగ్రీ కళాశాల బీఎస్సీ విభాగం సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. కళాశాల కరస్పాండెంట్ యాదా రామకృష్ణ మాట్లాడుతూ మానవ వికాసంలో సైన్స్ పాత్ర ఎంతో ఉందన్నారు. కళాశాల అకాడమిక్ డైరెక్టర్ శ్రీపాద నరేష్ మాట్లాడుతూ సైన్స్‌లో ప్రతిభ కనబర్చి శాస్త్రవేత్తలుగా ఎదగాలని సూచించారు. విద్యార్థుల నృత్యాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్వీ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ మల్లికార్జున్, ఎన్ఎస్వీ కో ఎడ్యుకేషన్ ప్రిన్సిపాల్ మునీందర్‌రెడ్డి, ఆర్‌కె కళాశాల ప్రిన్సిపాల్ రాజేందర్, ఆర్‌కె పీజీ కళాశాల ప్రిన్సిపాల్ వెంకట రమేష్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మంత్రి పర్యటన విజయవంతం చేయాలి

నవతెలంగాణ-మల్లాపూర్: కోరుట్ల పట్టణంలో 100 పడకల ఆసుపత్రి ప్రారంభోత్స వానికి విచ్చేస్తున్న రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు పర్యటనలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంత చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోట శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామ గ్రామాన కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

కానిస్టేబుల్ ఉద్యోగం సాధించిన యువకుడికి సన్మానం


సన్మానిస్తున్న అంబేద్కర్ సంఘ సభ్యులు

నవతెలంగాణ-మల్లాపూర్: మండలంలోని వాల్గొండ గ్రామానికి చెందిన మచ్చ శైలేస్ పోలీస్ కానిస్టేబుల్ ఫలితాలలో ఉత్తీర్ణత సాధించాడు. ఈ సందర్భంగా కానిస్టేబుల్ ఉద్యోగం సాధించిన మచ్చ శైలేష్‌ను అభినందించిన అంబేద్కర్ సంఘాల నాయకులు బుధవారం ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘాల జిల్లా నాయకులు ఎర్ర రమేష్, ఎల్క కమాలకర్, మండల అధ్యక్షుడు పెద్దిరెడ్డి లక్ష్మణ్, సిద్ధ బాలరాజు, ఈరాదు మహేష్, ఉయ్యాల లక్ష్మణ్, పెద్దిరెడ్డి అశోక్, బీమ రవి, కటికెల గంగాధర్, ఆరె అరవింద్‌లు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత


చెక్కు అందజేస్తున్న నాయకులు

నవతెలంగాణ-మేడిపల్లి : మండలంలోని కట్లకుంట గ్రామంలో వార్డుసభ్యులు కటకం శోభ చేతుల మీదుగా సిరికొండ నరసయ్యకు మంజూరైన 60 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును బాధిత కుటుంబానికి అందజేశారు. మేడిపల్లి ప్యాక్స్ చైర్మన్, కేడీసీసీ డైరెక్టర్ మిట్టపల్లి రమేష్‌రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యుడు షేక్ హైమద్, గ్రామ అధ్యక్షుడు నూతిపెల్లి భూమయ్య, కట్లకుంట బీసీ సంఘాల అధ్యక్షుడు బెజ్జరాపు అనిల్, బీఆర్ఎస్ నాయకులు మల్లేశం, వెల్డింగ్ భూమయ్య, నాగరాజు ఉప్పులూటి రాజాం, ఎర్రన్న, నరసయ్య, అజారుద్దీన్, బేరన్ మల్లయ్య, చిన్న మల్లయ్య పాల్గొన్నారు

పోస్టర్ ఆవిష్కరణ


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సభ్యులు

నవతెలంగాణ-కోరుట్ల: పట్టణంలో భారతీయ సంఘం ఆధ్వర్యంలో దుర్గాదేవి నవరాత్రోత్సవాల ఆహ్వాన పోస్టర్ గురువారం సభ్యులు ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ తొమ్మిది రోజులు అమ్మవారిని అత్యంత భక్తిశ్రద్ధలతో కొలుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గుండోజి శ్రీనివాస్, కరపత్రిక దాత పోతుగంటి శ్రీనివాస్, భారతీయ సంఘ సభ్యులు అంబరీస్, విరాజ్ లుక్కా, సత్యనారాయణ, మధు, ఈశ్వర్, రవీందర్, ప్రదీప్, మనోహర్, హరీష్, ఆలయ పూజారి రాజేశ్వరశర్మ పాల్గొన్నారు

బీడి కార్మికులకు జీవనభృతి ఇవ్వాలి


సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

నవతెలంగాణ-కోరుట్ల: పట్టణంలో బీడి కార్మికులకు జీవనభృతి అందజేయాలని ప్రగతి శీల బీడీ వర్కర్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. గురువారం పట్టణంలో ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్డీవోకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి మిద్దె నరేందర్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలో బీడి పరిశ్రమలో సుమారు లక్ష మంది కార్మికుల వేతనాలున్నాయన్నారు. ఈ పరిశ్రమలో పనిచేసే వారికి చేతి నిండా పనిలేదని, నెలలో సగం పని మాత్రమే దొరుకుతుందన్నారు. వెంటనే ప్రభుత్వం బీడి కార్మికులకు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీడి కార్మికులు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

రెడ్డి కార్పొరేషన్లు వెంటనే ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-మేడిపల్లి: తెలంగాణ రాష్ట్రంలో ఐదు వేల కోట్ల రూపాయలతో రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ జగిత్యాల జిల్లా వ్యాప్తంగా రెడ్డిసంఘం ఆధ్వర్యంలో గురువారం మేడిపల్లి మండల కేంద్రంలో పీఎస్ఆర్ గార్డెన్‌లో రెడ్ల ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. గత ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయడమే కాకుండా, పేద రెడ్డి విద్యార్థులకు 25 లక్షల విదేశీ విద్యా సహాయ నిధిని అందజేయాలన్నారు. 50 సంవత్సరాలు నిండిన ప్రతి రైతుకు 5 వేల చొప్పున పింఛన్ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు సంతోష్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. తిరుపతిరెడ్డి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ అన్నాడి మనోహర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు నేరెళ్ల భూమారెడ్డి, రాయికల్ గుడేటిరెడ్డి సంఘ సభ్యులు మామిడి అంజిరెడ్డి, సూరకంటి రాజిరెడ్డి, ఎల్మ నారాయణ, నూతులు రాజిరెడ్డి, జిల్లా సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు సింగిరెడ్డి నరేష్ రెడ్డి, దమ్మన్నపేట మాజీ ఎంపీటీసీ రమేష్ రెడ్డి, మేడిపల్లి గ్రామ సర్పంచ్ వరలక్ష్మి మహేందర్‌రెడ్డి, సుబ్బారావు పేట సర్పంచ్ మామిడి సత్తమ్మ ధర్మారెడ్డి, జీవన్‌రెడ్డి, కేడీసీసీ డైరెక్టర్ రమేష్ రెడ్డి, జిల్లా పౌల్ట్రీ ఫార్మ్ అధ్యక్షులు నోముల నరసింహారెడ్డి, ఎస్ఎస్ రెడ్డి పాల్గొన్నారు.

కొత్త రేషన్ కార్డులను మంజూరు చేయాలి

నవతెలంగాణ- జగిత్యాల టౌన్ : తెలంగాణలో తొమ్మిది సంవత్సరాలుగా కొత్త రేషన్ కార్డులను మంజూరు చేయలేదని, వెంటనే ప్రభుత్వం మంజూరు చేయాలని 35 వ వార్డు కౌన్సిలర్ హనుమండ్ల జయశ్రీ గురువారం కలెక్టర్ వినతి పత్రం అందజేశారు. కలెక్టర్ హోదాలో ప్రజలందరి పక్షాన ప్రభుత్వానికి లేఖ రాసి మంజూరు అయ్యే విధంగా చూడాలని కోరారు. ఎలక్షన్ కోడ్ రాకముందే నూతన రేషన్ కార్డుల మంజూరు కోసం, పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించాలని వినతి పత్రంలో కోరారు.

జిల్లా కురుమ సంఘం ఎన్నికలు నిర్వహించాలి

జిల్లా ప్రధాన కార్యదర్శి కచ్చు హరీష్

నవతెలంగాణ- జగిత్యాల టౌన్ :

జగిత్యాల జిల్లా కురుమ సంఘం రెండేళ్ల పదవీ కాలం పూర్తయిందని తిరిగి ఎన్నికలను నిర్వహించాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కచ్చు హరీష్ కోరారు. గురువారం విడుదల చేసిన ప్రకటన విడుదల చేశారు. జరగబోయే ఎన్నికలలో ఎందరో ఆశావహులు పోటీ చేయడానికి ఆసక్తితో ఉన్నారన్నారు. ప్రస్తుత జిల్లా కార్యవర్గం చేసిన అభివృద్ధిని స్ఫూర్తిగా తీసుకుని కొత్తగా ఎన్నికయ్యే జిల్లా కురుమ సంఘం నూతన కార్యవర్గం జిల్లాలోని కురుమల అభివృద్ధికి కృషిచేసే అవకాశం ఉంటుందని హరీష్ ఆశాభావం వ్యక్తం చేశారు.

ఉపాధ్యాయులకు పదోన్నతుల కల్పించాలి

ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు రాజు


మాట్లాడుతున్న రాజు

నవతెలంగాణ- మల్లాపూర్: స్కూల్ అసిస్టెంట్ క్యాడర్‌లో బదిలీ పొందిన ఉపాధ్యాయులందరిని రిలీవ్ చేయాలనీ పదోన్నతులతో కూడిన బదిలీలను మాత్రమే నిర్వహించాలని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షుడు సునావత్ రాజు, ప్రధాన కార్యదర్శి నిలేటి ఎల్లయ్యలు ప్రభుత్వం ని బుధవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ కార్యక్రమంలో జరుపుల గోవింగ్ నాయక్, సూదిగిరాల గణేష్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి


బిక్షాటన చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు

నవతెలంగాణ-మల్లాపూర్: రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో గురువారం భిక్షాటన కార్యక్రమం చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని, కొత్త మెనూ సవరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించేంత వరకు సమ్మె కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు సరిత, లక్ష్మి తదితరులున్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ


పరామర్శిస్తున్న నర్సింగారావు

నవతెలంగాణ-మల్లాపూర్: మండల కేంద్రంతో పటు ఆయా గ్రామాలలో ఇటీవల మతి చెందిన బాధిత కుటుంబాలను గురువారం కాంగ్రెస్ కోరుట్ల నియోజక వర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు, రాష్ట్ర పీసీసీ నాయకుడు కష్ణారావు పరామర్శించారు. ఈయన వెంట కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

బతుకమ్మ చీరలు పంపిణీ


చీరలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-జగిత్యాలటౌన్ : జగిత్యాల అర్బన్ మండలంలోని మోతే గ్రామంలో మహిళలకు బతుకమ్మ చీరలను ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ పంపిణీ చేశారు. కేసీఆర్ స్పోర్ట్స్ కిట్స్‌ను గ్రామ యువతకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మహేష్, సర్పంచ్ స్వప్న రాజేశ్వరరెడ్డి, ఎంపీటీసీ రాజశేఖర్ రెడ్డి, ఉప సర్పంచ్ వెంకటేష్, రైతు బంధు సమితి మండల కన్వీనర్ జుంబర్తి శంకర్, సర్పంచులు గంగాధర్, లక్ష్మణ్‌రావు, ప్రభాకర్, ఎంపీడీవో శైలజ రాణి, తుమ్మ గంగాధర్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ముత్తు, మాజీ సర్పంచ్ రౌతు గంగాధర్, ఉప సర్పంచ్ మహేష్, రాజ్ కుమార్, శంకర్, రవి, మల్లేశం, భూమయ్య, రాజేందర్ రెడ్డి, పద్మ పాల్గొన్నారు.


సుద్దపెల్లిలో చీరలు పంపిణీ చేస్తున్న ఎంపీడీవో

నవతెలంగాణ-పెగడపల్లి: మండల పరిధిలోని సుద్దపెల్లి, ఆరవెల్లి గ్రామాల్లో ప్రభుత్వం అందిస్తున్న బతుకమ్మ చీరలను సర్పంచులతో కలిసి గురువారం ఎంపీడీవో వుల్లయ్య పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న బతుకమ్మ చీరలను గ్రామాల్లో ప్రశాంత వాతావరణంలో ప్రజలకు అందించాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు నేరెళ్ల హారిక గంగాధర్ , ఉప్పులంచ లక్ష్మణ్, ఎంపీటీసీలు మీసాల గంగేశ్వర్, సింగ సాని విజయలక్ష్మి స్వామి, పంచాయతీ కార్యదర్శి నదీమ్,తదితరులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్ ఫలితాల్లో సత్తాచాటిన జూలపల్లి యువత

నవతెలంగాణ-జూలపల్లి : ఇటీవల విడుదలైన పోలీస్ కానిస్టేబుల్ ఫలితాలలో మండల కేంద్రానికి చెందిన యువత సత్తా చాటారు. మల్లెత్తుల శేఖర్, సాగర్, కొండ కల్యాణ్, దొడ్ల సుస్మిత (సోనీ), కాల్వ వెంకటేష్, అబ్బాపూర్ గ్రామానికి చెందిన గోరువంతుల సాయికుమార్, గాండ్ల నరేష్, బిర్లా సతీష్, కుమ్మరికుంటకు చెందిన తమ్మడవేణి అక్షిత, కత్తెర్ల రవికుమార్, ఎంపికయ్యారు.

కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

నవతెలంగాణ-రామగిరి : సింగరేణిలో పనిచేసే కాంట్రా క్టు కార్మికులను పర్మినెంట్ చేయాలని గురువారం సింగరే ణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంక న్న నాయకత్వంలో మంథని ఆర్డీవో హనుమానాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఆయన వెంట శ్యామ్, రాజు నాయక్, కె స్వామి, మనోహర్, రవి, రాజు, కె లక్ష్మి, యు స్వప్న ఉన్నారు.

క్రీడా సామగ్రి పంపిణీ


క్రీడా సామాగ్రిని పంపిణీ చేస్తున్న అధికారులు

నవతెలంగాణ ఓదెల: మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ సవేశం సమావేశం మందిరంలో గురువారం ఎంపీడీవో సత్తయ్య ఆధ్వర్యంలో ఆయా గ్రామాల కార్యదర్శులకు ఎంపీపీ రేణుకాదేవి క్రీడా సామగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ వాజిద్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రవికుమార్


నియామకపు ఉత్తర్వులు అందజేస్తున్న మక్కాన్‌సింగ్

నవతెలంగాణ-గోదావరిఖని: రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పాతపల్లి రవికుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ఆయనను నియమిస్తూ గురువారం నియామకపు ఉత్తర్వులను అందజేశారు. నియామకానికి సహకరించిన మంథని శాసన సభ్యులు, మాజీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు, నగర కాంగ్రెస్ అధ్యక్షులు బొంతల రాజేష్‌కి, కాల్వలింగస్వామికి, ఎం.రవికుమార్‌కు, ఖాజా ఫక్రుద్దీన్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

గడ్డం వెంకటస్వామి జయంతి

నవతెలంగాణ-గోదావరిఖని: కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం అధ్యక్షుడు తాళ్లపెల్లి యుగేందర్ ఆధ్వర్యంలో మాజీ కేంద్ర మంత్రి గడ్డం వెంకటస్వామి(కాకా) 95వ జయంతి వేడుకలను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక జీ.ఎం.కాలనీ మూలమలుపు వద్ద గల కాకా విగ్రహం వద్ద ఈ వేడుకలను చేపట్టారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ హాజరై కాకా విగ్రహానికి పూలమాలలు వేసి, నివాలర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, ఎస్సీ, బీసీ, మహిళా, మైనారిటీ, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ, సోషల్ మీడియా కోఆర్డినేటర్లు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

విద్య, వైద్యం ఉచితంగా అందించాలన్నదే కేసీఆర్ లక్ష్యం

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, చల్మెడ లక్ష్మీనరసింహారావు


మాట్లాడుతున్న లక్ష్మీకాంతరావు

నవ తెలంగాణ - కథలాపూర్ : తెలంగాణ ప్రజలకు విద్య, వైద్యం ఉచితంగా అందించాలనే లక్ష్యంతో సీఎం కేసీఆర్ కెసిఆర్ ముందుకెళ్తున్నాడని వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహారావు అన్నారు. బీఆర్ ఎస్ టికెట్ కేటాయించిన తర్వాత మొట్టమొదటిసారి కథలాపూర్ మండలానికి విచ్చేయడంతో కలికోట నుంచి చింతకుంట వరకు నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం చింతకుంట గ్రామంలోని వడ్డెర ఎనిమిది కుల సంఘంలో లేబర్ కార్డులు అందజేశారు. అంబే ద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. యాదవ సంఘం, కురుమ సంఘం, పద్మశాలి సంఘం ఏకగ్రీవ తీర్మానం చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఆర్ఎస్ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా చల్మెడ లక్ష్మీనర సింహారావు మాట్లాడుతూ గ్రామంలో 1476 మందికి ఉచిత వైద్యాన్ని అందిం చామన్నారు. ఈ కార్యక్ర మంలో రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మన్ లోకబాపురెడ్డి, జడ్పీటీసీ నాగం భూమయ్య, ఎంపీటీసీల ఫోరమ్ మండల అధ్యక్షుడు బొడ్డు బాలు, గ్రామ శాఖ అధ్యక్షుడు వంగ రవీందర్, ఎంపీపీ రేవతి గణేష్, ఏఎంసీ డైరెక్టర్ గుండా రపు సౌజన్య-గంగాధర్, ఏఎంసీ వైస్ చైర్మన్ సోమ దేవేందర్‌రెడ్డి, మాజీ మార్కె ట్ కమిటీ చైర్మన్ వర్ధినేని నాగేశ్వరావు,పాక్స్ డైరెక్టర్ పంచిత్ శంకర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు అన్నారపు రమేష్, బీసీ సెల్ అధ్యక్షుడు రాదారపు శేఖర్, సీని యర్ నాయకులు మైస శ్రీధర్ ,కేసరి సాయిలు, జక్కని లక్ష్మీనారాయణ, బోధసు అంజయ్య, అల్లే సంతోష్, సామోజీ అంజచారి, కథలాపూర్ మాజీ ఎంపీటీసీ మామిడిపెల్లి రవి, మండల రైతు సమితి అధ్యక్షుడు గడ్డం భూమారెడ్డి, పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే సంక్షేమ పాలన

ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్


క్రీడా కిట్లలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-రాయికల్ : బీఆర్ఎస్‌తోనే సంక్షేమ పాలన కొనసాగుతుందని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. గురువారం రాయికల్ మండలంలోని సింగారావుపేట్ గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. మహిళలకు బతుకమ్మ చీరెలు, యువకులకు క్రీడా కీట్లు పంపిణీ చేశారు. రాయికల్ పట్టణంతో పాటు మండలంలోని భూపతిపూర్, తాట్లవాయి గ్రామాల్లో బతుకమ్మ చీరలు, కేసీఆర్ స్పోర్ట్స్ కిట్లు పంపిణీ చేశారు.భూపతిపూర్ గ్రామంలో హైస్కూల్లో సైన్స్ ల్యాబ్,ప్రైమరీ స్కూల్లో అదనపు తరగతి గది ప్రారంభోత్సవం, భూపతిపూర్ వీరాపూర్ గ్రామాల మధ్య 2 కోట్ల 80 లక్షలతో నిధులతో బీటీ రోడ్డుకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రంలో మున్సిపల్ చైర్మన్ హన్మండ్లు, ఎంపీపీ లౌవుడియా సంధ్యరాణి-సురేందర్, జాదవ్ అశ్విని, మార్కెట్ కమిటీ చైర్మన్ మారంపెల్లి రాణి-సాయికుమార్, తహసీల్దార్ ఖయ్యూం, ఎంపీడీవో గంగుల సంతోష్‌కుమార్, సర్పంచులు జక్కుల చంద్రశేఖర్, రాగి సాగరిక శ్రీనివాస్, రామచంద్రం, సింగిల్ విండో చైర్మన్ రాజలింగం, ఏనుగు ముత్యంరెడ్డి, కౌన్సిలర్లు మ్యాకల కాంతారావు, తురగ శ్రీధర్ రెడ్డి, మ్యాకల అనురాధ రమేష్ మండల కోఆప్షన్ మెంబర్ ముఖీద్, ఏఎంసీ వైస్ చైర్మన్ బర్కం మల్లేష్ పాల్గొన్నారు.

అమ్మపరివార్‌లో అన్నదానం


అన్నదానం చేస్తున్న సీనియర్ జర్నలిస్టు

నవతెలంగాణ-గోదావరిఖని టౌన్: సీనియర్ జర్నలిస్టు జేమ్స్ రెడ్డి ఆయన మాతృమూర్తి రిటైర్డ్ సింగరేణి క్లర్క్ దాట్ల సరస్వతి జన్మదినాన్ని పురస్కరించుకొని గురువారం గోదావరిఖని పట్టణంలోని విట్టల్ నగర్‌లో గల అమ్మ పరివార్ అనాధ పిల్లల ఆశ్రమంలో అనాథ వృద్ధులకు, పిల్లలకు, వికలాంగులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో రిటైర్డ్ పోలీస్ అధికారి సూర్యనారాయణ రెడ్డి, మిత్రులు, శ్రేయోభిలాషులు సీనియర్ జర్నలిస్టు జెళ్ళ వీరేశం, వి ఎన్ చారి, పూసాల శ్రీధర్, పెనుగొండ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేషన్ పేరు మారిస్తే ఊరుకునేది లేదు

25వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ నగునూరి సుమలత రాజు


నిరసన తెలుపుతున్న కార్పొరేటర్ సుమలత-రాజు

నవతెలంగాణ-గోదావరిఖని: రామగుండం కార్పొరేషన్ పేరును జనగామ పేరుగా మార్చే ప్రతిపాదనను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు రామగుండం కార్పొరేషన్ కార్యాలయంలో జరిగిన జనరల్ బాడీ మీటింగ్ లో ఆమె ధ్వజమెత్తింది. 'జనగామ వద్దు.. రామగుండం ముద్దు'... అంటూ ఫ్ల కార్డుతో తన నిరసన తెలియజేసింది. దేశంలో రామగుండం పారిశ్రామిక ప్రాంతానికి ప్రత్యేకమైన చారిత్రాత్మక విశేషం ఉందని... ఈ పేరు మార్చితే పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు.

ఫొటో ఎక్స్పో పోస్టర్ ఆవిష్కరణ


పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎస్ఐ

నవతెలంగాణ-ముత్తారం: పోలీస్ స్టేషన్‌లో మండల ఫొటో అండ్ వీడియో గ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని కేబీఆర్ కన్వెన్షన్ హాల్ ఎల్బీనగర్‌లో జరిగే ఫొటో ఎక్స్పో పోస్టర్‌ను ఎస్ఐ మధుసూదన్ రావు చేతుల మీదుగా గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ మండల అధ్యక్షులు అనుము వీరస్వామి, ఉపాధ్యక్షులు తిరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి రాజేందర్, కోశాధికారి గూట్ల తిరుపతి, చొప్పరి రమేష్, దేశిని రాజు, వెంగళరాజు, కుమార్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారుడికి ఆర్థిక సహాయం


ఆర్థిక సహాయం అందిస్తున్న కెసిఆర్ సేవా దళ్ సభ్యులు

నవతెలంగాణ - పెద్దపల్లి టౌన్ : పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని 8వ వార్డుకు చెందిన మొహమ్మద్ అమీర్ ఖాన్ సీనియర్ డాడ్జ్ బాల్ పోటీలో నేషనల్ లెవెల్‌కి ఎంపికయ్యాడు. మహారాష్ట్రలోని ఔరంగాబాద్ లో ఈ నెల 25 నుండి 29 వరకు జరగనున్న నేషనల్ లెవెల్ పోటీకి వెళ్ళడానికి ప్రయాణ సౌకర్యాల కొరకు కెసిఆర్ సేవా దళం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు, పద్మశాలి సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు, జూలపల్లి మండల జడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్ ని కోరగా వెంటనే స్పందించి స్థానిక కెసిఆర్ సేవా దళం నాయకుల ద్వారా అమీర్‌కి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో కెసిఆర్ సేవా దళం పట్టణ అధ్యక్షుడు షేక్ షకీల్, నాయకులు శ్రీనివాస్, మొహమ్మద్ రఫీక్, నారాయణ మరియు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోసం సింగరేణి సీఎండీకి వినతి

నవతెలంగాణ-గోదావరిఖని:

దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించడంలో వైఫల్యం కారణంగా, సీఐఎల్, ఎస్‌సీసీఎల్ రిటైర్డ్ బొగ్గు ఉద్యోగులు 30-10-2023న కోల్‌కతా, హైదరాబాద్‌లో మధ్యాహ్నం 12 నుండి సాయంత్రం 4 గంటల వరకు ఒక రోజంతా ప్రదర్శన చేయాలని నిర్ణయించుకున్నట్లు అఖిలభారత పెన్షన్ ఉద్యోగుల అసోసియేషన్ కన్వీనర్ పీకే సింగ్ రాథోడ్ కోలిండియా చైర్మన్ సింగరేణి చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ కు ఒక వినతిపత్రం సమర్పించినట్లు సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు దండంరాజు రాంచందర్ రావు ఒక ప్రకటనలో తెలిపారు.

ఏలేటి కోలుకోవాలని ప్రత్యేక పూజలు


ప్రత్యేక పూజలు నిర్వహించిన యువత

నవతెలంగాణ -ఎండపల్లి : ఎండపల్లి మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మండలంగా ఏర్పాటు కోసం ఎంతో కషి చేసిన నేత ఏలేటి కష్ణారెడ్డి రెండు రోజుల క్రితం అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్రమంలో సర్పంచ్ మారం జలంధర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆయన కోలుకోవాలని ప్రత్యేక పూజలు చేశారు. గురువారం కోటిలింగేశ్వరస్వామి ఆలయంలో యువకులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు రాయిల్ల శ్రీనివాస్, యాదవ సంఘం అధ్యక్షుడు సంపతి సతీష్, యువకులు బత్తిని రవి, పాములపర్తి సురేష్, సిలివేరి అంజి, సబ్బరవి పాల్గొన్నారు.

ఘనంగా కాకా జయంతి


చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

నవతెలంగాణ-ఎండపల్లి : మండలంలోని రాజారాంపల్లి గ్రామంలో భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షుడు గాజుల మల్లేశం (ఎంపీటీసీ) ఆధ్వర్యంలో కేంద్ర మాజీ మంత్రి వర్యులు గడ్డం వెంకటస్వామి (కాకా) 94వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాకా చిత్రపటానికి నివాళులర్పించారు. గాజుల మల్లేశం మాట్లాడుతూ వెంకటస్వామి తొలి, మలిదశ తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పనిచేశారన్నారు. ఉమ్మడి వెల్గటూర్ మండలంలోని ముంపు గ్రామాల ప్రజలకు పూర్తి స్థాయిలో పరిహారం అందేలా కాక తనయుడు కషి చేశాడన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ


పరామర్శిస్తున్న నాయకులు

నవతెలంగాణ-మేడిపల్లి : మండలంలోని కాచారం గ్రామంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, మాజీ సింగిల్ విండో చైర్మన్ కొప్పెర లింగా రెడ్డి తండ్రి కొప్పెర ఏర్రయ్య అనారోగ్యంతో మృతి చెందడంలో వారి కుటుంబాన్ని వేములవాడ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్‌రెడ్డి పరామర్శించారు. ఆయన వెంట సర్పంచ్ చిట్యాల సురేష్ ఉన్నారు.

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన


శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-జగిత్యాల టౌన్ : జగిత్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్వర్యంలో చల్గల్ లో వ్యవసాయ మార్కెట్‌లో 1 కోటి 70 లక్షల రూపాయలతో అంతర్గత సీసీ రోడ్లకు ఎమ్మెల్యే సంజయ్‌కుమార్, జడ్పీ చైర్మన్ దావా వసంత-సురేష్‌తో కలిసి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ నక్కల రాధ-రవీందర్ రెడ్డి, ఎంపీపీ రాజేంద్ర ప్రసాద్, పాక్స్ చైర్మన్‌లు సందీప్ రావు, మహిపాల్ రెడ్డి, ఆసిఫ్, డీఎం ప్రకాష్, సెక్రెటరీ రాజశేఖర్, సర్పంచ్ గంగనర్సు రాజన్న, ఉప సర్పంచ్ పద్మ తిరుపతి, గ్రామ శాఖ అధ్యక్షుడు పుదరి శ్రీనివాస్, నరేష్ ,రాజేష్, ఆనంద్ రావ్, సురేష్, గర్వందుల గంగన్న, దమ్మ రాజి రెడ్డి, కొలగాని లచ్చన్న, శారద, దయాల మల్లారెడ్డి, పులిశెట్టి శ్రీనివాస్, గంగాధర్, రాచకొండ విజయ్ పాల్గొన్నారు.

మెడికల్ కళాశాలలో స్వాగత కార్యక్రమం

నవ తెలంగాణ-జగిత్యాల టౌన్ : జిల్లాలో మెడికల్ కళాశాలలో నూతన విద్యార్థుల స్వాగత కార్యక్రమాన్ని (ఇండక్షన్ సేర్మొని) -2023 ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శివరాం ప్రసాద్, సూపరింటెండెంట్ డా.రాములు, వైస్ ప్రిన్సిపాల్ డా.ఎస్ఎస్ ఖాద్రి, డాక్టర్ రఘు, వివిధ విభాగాల హెచ్‌వోడీలు, ప్రొఫెసర్‌లు, అసోసియేట్ ప్రొఫెసర్లు పాల్గొన్నారు.

పీఆర్సీని స్వాగతిస్తున్నాం

రిటైర్డ్ ఉద్యోగుల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గంగరాజం


సమావేశంలో మాట్లాడుతున్న గంగరాజం

నవతెలంగాణ-జగిత్యాల టౌన్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పీఆర్సీని రాష్ట్ర రిటైర్డ్ ఉద్యోగుల అసోసియేషన్ జగిత్యాల జిల్లా పక్షాన స్వాగతిస్తున్నామని ఆ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎల్లా గంగరాజం అన్నారు. గురువారం జిల్లా పెన్షనర్ భవనంలో జిల్లాలోని ఎనిమిది శాఖల అధ్యక్ష, కార్యదర్శులతో సమావేశం నిర్వహించి పలు తీర్మానాలను చేశారు. ఈ సందర్భంగా గంగరాజం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పీఆర్సీని స్వాగతిస్తున్నామని ఐఆర్ 5 శాతం ప్రకటించడం బాధాకరమన్నారు. ఐఆర్ ను 15 శాతం ఇవ్వాలని ఉద్యోగులు, పెన్షనర్ల హెల్త్ స్కీమ్ ను ఉద్యోగ, పింఛన్ దారుల భాగస్వామ్యంతో కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కరభూజ రవీందర్, కోశాధికారి మల్లికార్జున్ తోపాటు కార్యవర్గ సభ్యులు ఎనిమిది శాఖల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

రైతుకు మద్దతు ధర కల్పిస్తాం..


ప్రచారం నిర్వహిస్తున్న ఆది శ్రీనివాస్

నవ తెలంగాణ-కథలాపూర్ : కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే రైతులకు రైతు భరోసా ద్వారా సంవత్సరానికి 12,000 మద్దతు ధర కల్పిస్తూ 500 బోనస్‌గా కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందని రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఆది శ్రీనివాస్ అన్నారు. మండలంలోని గురువారం సిరికొండ గ్రామంలో గడపగడప ప్రచారం నిర్వహించారు. అనంతరం సిరికొండ గ్రామంలోని యువత బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కాయితి నాగరాజ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అజీమ్, జిల్లా నాయకులు వెల్చాల సత్యనారాయణ, గంగాధర్, ధనుంజయ్‌రెడ్డి, పులి హరి ప్రసాద్, తోట్ల అంజయ్య, వినోద్, వేగ్యరపు శ్రీహరి, లింగారావు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో 300 మంది చేరిక

నవతెలంగాణ-గోదావరిఖని:

పాలకుర్తి మండలం కొత్తపల్లి గ్రామం నుంచి బీఆర్ఎస్, బీజేపీకి చెందిన వారు కాంగ్రెస్ పార్టీలో 300 మంది చేరారు. పాలకుర్తి మండలం లో బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు భారీ షాక్ తగిలినట్లయ్యింది. ఈ సంద ర్భంగా గురువారం కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్ సింగ్ రాజ్‌ఠాకూర్ వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామగుండం ప్రజల కోసం అహర్నిషలు పని చేస్తున్న తనకు ఈ సారి అవకాశం కల్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రెసిడెంట్ ముక్కెర శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ పర్శవేణి శ్రీనివాస్, కోఆర్డినేటర్ గాదె సుధాకర్ పటేల్,బీసీ సెల్ మండల ప్రెసిడెంట్ వైద్య నరేష్, మండల యూత్ ప్రెసిడెంట్ అన్నం కష్ణ పటేల్, వాసుదేవరావు, సామంతుల అజయ్, సోషల్ మీడియా మల్లెత్తుల కోటేష్, గట్టు సతీష్, శ్రీపతి సురేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE AT: JAGTIAL
O.P NO 5 OF 2022

Between.:
1. Singani Naresh
2. Singani Ramesh
3. Singani Suresh

...Petitioner No 1 to 3

And

1 Employees Provided Fund Organization Regional Office Karimnagar
2. To whomsoever it may concern all

...Respondents

Whereas the above named petitioners No 1 to 3 are filed above petition U/S 372 of Indian succession Act 1925 seeking the succession certificate in respect of Rs 90,000/- which was those mother by name Singani Laxmi W/o Bhoomalah during her life time she worked as Beedi roller the amount was kept in PF account vide No: AP/5220/2580 without mentioning the nominee of any person and those father by name Singani Bhoomaiah S/o Narsaiah is also **died on: 20-01-2015** respectively leaving she had 3 sons as her legal heirs.

Take notice that these who are interested to claim the said amount may appeal in person or through Advocate **on 30-10-2023 at 10:30 a.m** in the above court and show cause why the petition should not be allowed and in default of your appearance the said petition will be heard and disposed of by the court as per law.

// By order of the court //
Sd/-
BITLA NARSAIAH
Advocate
Advocate for Petitioner No.1 to 3
Jagtial.

ఆడపడుచులకు కట్నం బతుకమ్మ చీరలు

రాజన్న సిరిసిల్ల జెడ్పీచైర్‌పర్సన్ అరుణ



నవతెలంగాణ - కొనరావుపేట : ఆడపడుచుల కట్నం బతుకమ్మ చీరలు అని జెడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆమె మహిళలకు బతుకమ్మ చీరలను, వికలాంగులకు స్కూటీలను, వృద్ధులకు సహాయ పరికరాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చంద్రయ్యగౌడ్, మార్క్ ఫెడ్ డైరెక్టర్ బండ నర్సయ్య యాదవ్, పాక్స్ చైర్మన్ రామోహన్‌రావు, ఎంపీడీవో రామకృష్ణ, సీడీపీవో ఎల్లయ్య, జిల్లా సర్పంచులు ఫోరం కార్యదర్శి సంతోష్, మండల సర్పంచులు ఫోరం అధ్యక్షులు పర్శరాములు, సర్పంచ్లు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు ఆశాలు సిద్ధంగా ఉన్నారు

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి కోడం రమణ
- కలెక్టరేట్ ముట్టడి, అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న ఆశా కార్యకర్తలు



అదనపు కలెక్టర్‌కు సమస్యను వివరిస్తున్న ఆశాలు

నవతెలంగాణ సిరిసిల్ల రూరల్ : ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించకుంటే రాబోయే ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు ఆశా వర్కర్లందరూ సిద్ధంగా ఉన్నారని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కోడం రమణ అన్నారు. తమ సమస్యలను పరిష్కరించాలని ఆశా వర్కర్లు సీఐటీయూ ఆధ్వర్యంలో చేస్తున్న సమ్మె 11వ రోజుకు చేరుకుంది. సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా గురువారం జిల్లాలోని ఆశా వర్కర్లు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడించి, జిల్లా కలెక్టర్ వచ్చి తమ సమస్యలను పరిష్కరించాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. దాంతో అడిషనల్ కలెక్టర్ అడిషనల్ కలెక్టర్ వినతి పత్రం స్వీకరించారు. ఆశాల సమస్యలపై అదనపు కలెక్టర్ సానుకూలంగా స్పందించి జిల్లా వైద్య అధికారితో మాట్లాడి సమస్యలు పరిష్కరించే విధంగా చూస్తానని, ప్రభుత్వ పరిధిలో ఉన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని చెప్పడంతో ఆశ వర్కర్లు ఆందోళన విరమించారు. ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించేంతవరకు సమ్మె కొనసాగుతూనే ఉంటుందని ఆశా వర్కర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మూషం రమేష్, జిల్లా కమిటీ సభ్యులు ఎరవెల్లి నాగరాజు, సూరం పద్మ, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గాంతుల మహేష్, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు మంజుల, కార్యదర్శి జయశీల, భారతి, కస్తూరి, రాణి, లత, శాంత లావణ్య, చంద్రకళ, రాణి పెద్ద ఎత్తున ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

ఉమ్మడి మానాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశా

- మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి
- ఉమ్మడి మానాలలో మంత్రి పర్యటన
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన





అభివృద్ధి పనులకు భూమి పూజ చేస్తున్న మంత్రి ప్రశాంత్‌రెడ్డి

నవతెలంగాణ - రుద్రంగి : ఉమ్మడి మానాల గ్రామాన్ని అన్ని రంగాల్లో అన్ని విధాలుగా అభివృద్ధి చేశానని రాష్ట్ర మంత్రి వర్యులు వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. ఆయన తన నియోజకవర్గంలోని మానాల గ్రామంలో గురువారం పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. మానాల వచ్చిన ఆయనకు ప్రజా ప్రతినిధులు, నాయకులు,అధికారులు,ప్రజలు ఘన స్వాగతం పలికారు.ముందుగా హనుమాన్ తండా,గొర్రె గుండం వెళ్లే రోడ్డు నిర్మాణానికి 1కోటి 12 లక్షల పనులకు శంకుస్థాపన చేశారు. వ్యవసాయ సహకార సంఘం వద్ద 7కుల సంఘాలు సంబంధించిన భవనాలకు రూ.60లక్షల ప్రొసీడింగ్‌లను అందజేశారు. అనంతరం మున్నూరు కాపు ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో 762 మంది లబ్ధిదారులకు 1750ఎకరాల పోడు భూముల పట్టాలు పంపిణీ చేశారు. అలాగే నూతన గ్రామపంచాయతీ భవనాలను ప్రారంభించారు. అలాగే మానాల తాతమ్మ బ్రిడ్జి నిర్మాణ పనులకు రూ.2.20కోట్లతో శంకుస్థాపన చేశారు. రూ.20లక్షలతో నూతనంగా నిర్మించిన దేగావత్ తండా గ్రామ పంచాయతీ భవనాలను ప్రారంభించారు. అనంతరం గిరిజనులకు పోడు భూముల పట్టాలను పంపిణీ చేశారు. వివిధ కుల సంఘల భవన నిర్మాణాలకు నిధుల మంజూరు ప్రొసీడింగ్ కాపీలను అందజేశారు. మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ప్రతి గ్రామపంచాయతీకి స్పోర్ట్స్ కిట్స్ అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో అన్ని గ్రామాలలాగా కాకుండా మానాల గ్రామన్ని ప్రత్యేక దృష్టితో అభివృద్ధి చేశానన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్యలనైనా వెంటనే పరిష్కారం అయ్యే విధంగా చేస్తున్నానని అందులో ఒక్క గ్రామం కొసం హాస్పిటల్, సొసైటీ, గిరిజన బాలికల పాఠశాల, బ్రహ్మాండమైన రోడ్లు, మొత్తం సుమారు రూ.100కోట్లతో ఇప్పటి వరకు అభివృద్ధి చేసినట్టు తెలిపారు. 16తండాలను 8గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేశామన్నారు. అన్ని గ్రామపంచాయతీలకు భవనాలు మంజూరు చేశామని, అందులో రెండు నిర్మాణం పూర్తయ్యాయిని వివరించారు. 16తండాకు రూ.67లక్షలు తీజ్, సేవాలాల్ మహరాజ్ భవనాలు మంజూరు చేశామని, గృహలక్ష్మీ పథకం కింద ఉమ్మడి మానాల గ్రామానికి 100మంజూరు చేస్తానని, అలాగే ఎన్నికల తరువాత మరో 100మంజూరు చేస్తానని తెలిపారు. కాంగ్రెస్,బీజెపి పార్టీల నాయకులుచెప్పే మాటలు నమ్మితే ప్రజల్ని నట్టేట ముంచుతారన్నారు. అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉన్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అని మూడవసారి కూడా కారు గుర్తుకు ఓటేసి కెసిఆర్‌ను ముఖ్యమంత్రిని చేయాలని ప్రజలను మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గంగం స్వరూప మహేష్, వైస్ ఎంపిపి పిసరి భూమయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దెగవత్ తిరుపతి, ఎంపీటీసీ గుగులతో గంగిబాయి, మాజీ వైస్ ఎంపీపీ బాధనవేణి రాజారాం, అన్ని గ్రామాల సర్పంచ్‌లు పాల్గొన్నారు.

కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడిగా కాజా మొయినుద్దీన్



నియామక పత్రం అందిస్తున్న మహేందర్ రెడ్డి

నవతెలంగాణ - సిరిసిల్ల రూరల్

కాంగ్రెస్ సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షుడిగా మహమ్మద్ ఖాజా మొయినుద్దీన్‌ను నియమించినట్టు పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కెకె.మహేందర్ రెడ్డి ప్రకటించారు. ఖాజా మొయినుద్దీన్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా ఉపాధ్యక్షుడిగా పదవి బాధ్యతలు ఇచ్చినందుకు మాజీ పార్లమెంట్ సభ్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్, సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కెకె.మహేందర్ రెడ్డి, సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు ఆది శ్రీనివాస్, మాజీ జిల్లా అధ్యక్షులు నాగుల సత్యనారాయణ గౌడ్, పీసీసీ కార్యదర్శి సంగీతం శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుర దేవరాజు, బీసీ సెల్ అధ్యక్షుడు ఆకునూరి బాలరాజులకు కృతజ్ఞతలు తెలిపారు.

కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి

ఏఐసీసీ కార్యదర్శి క్రిస్టోఫర్

నవతెలంగాణ - ఇల్లంతకుంట : ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఒక సైనికుల్లా పని చేయాలని ఏఐసీసీ కార్యదర్శి క్రిస్టోఫర్ పిలుపునిచ్చారు. గురువారం మండల కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమీక్షా సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాబోయే ఎన్నికలపై కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. రాష్ట్రంలో అవినీతి పాలన సాగుతున్నదని, ప్రజల్లో ప్రభుత్వాన్ని ఎండ గట్టాలని సూచించారు. అహర్నిశలు కష్టపడి పని చేస్తే రాబోయే రోజుల్లో తగిన ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ నాయకులు రాఘవరెడ్డి, రాజేందర్ రెడ్డి, వెంకట్, వినయ్, లింగం, నరేందర్ రెడ్డి తదతరులు పాల్గొన్నారు.

పోడు రైతులకు హక్కు పత్రాలు, దళిత బంధు ఇవ్వాలి

- ప్రజా సంఘాల నాయకులు డిమాండ్
- తహసీల్దార్ కార్యాలయం ముట్టడి



నవతెలంగాణ - వీర్నపల్లి : ఏండ్ల నుంచి పోడు సాగు చేసుకుంటున్న రైతులకు హక్కు పత్రాలు, దళితులకు దళితబంధు ఇవ్వాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. వీర్నపల్లి మండల కేంద్రంలో ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో పోడు రైతులతో, దళిత బంధు కోసం ఎదురుచూస్తున్న కుటుంబలాతో కలిసి తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా ప్రజాసంఘలా పోరాట వేదిక నాయకులు మల్లారపు అరుణ్ కుమార్, మనోజ్ కుమార్, నరేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందన్నారు. పోడు భూములకు హక్కు పత్రాలు ఇస్తామని సర్వే చేసి ఎస్సీ, బిసి, మైనార్టీ అగ్రవర్ణా పేదలకు ఇవ్వకపోవడం అన్యాయ మన్నారు. దళిత పోడురైతులు తమ భూమికోసం పోరాడితే దళిత మహిళాపై అక్రమ కేసులు పెట్టారన్నారు. అక్రమ కేసులు పెట్టడాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వం సర్వే చేసిన దళితుల పోడు భూముల్లో మొక్కలు నాటరాన్నారు. ప్రభుత్వం స్పందించి పోడు భూములకు ఎస్సీ, బీసీ, మైనార్టీ అగ్రవర్ణ పేదలకు హక్కు పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మరో వైపు ప్రభుత్వం దళితులను ఆర్థికంగా ఎదగాలని ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన దళిత బంధు పథకం దళితులకు అందని ద్రాక్షలాగే మిగిలిపోయింద న్నారు. మండలానికి ఒక్కొక్క గ్రామానికి దళిత బంధు ఇచ్చి ప్రభుత్వం చేతులు దులుపుకుందన్నారు. దళితులందరికీ దళిత బంధు వచ్చేంతవరకు, భూమిపై ఆధారపడిన ప్రతి నిరుపేద కుటుంబనికి ఎస్సీ, బిసి, మైనార్టీ అగ్రవర్ణ పేదలకు పోడు భూముల హక్కు పత్రాలు వచ్చేంతవరకు పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎగుమంటి ఎల్లారెడ్డి, లంబాడి ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు నరేష్ నాయక్, ప్రజా సంఘాల నాయకులు జాల పల్లి మనోజ్ కుమార్, భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షుడు దొబ్బల ప్రవీణ్, సీఐటీయూ జిల్లా నాయకుడు రాజశేఖర్, నాయకులు పాల్గొన్నారు.

సిరిసిల్లలో మున్సిపల్ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తోంది

బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డబోయిన గోపి



నవతెలంగాణ - సిరిసిల్ల రూరల్ : సిరిసిల్లలో మున్సిపల్ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నదని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డబోయిన గోపి అన్నారు. సిరిసిల్లలో గురువారం ఆయన మాట్లాడుతూ మున్సిపల్ ప్లాటింగ్ చేసిన స్థలం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు రానివారికి కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రతిపక్షాలకు ప్రశ్నించే అవకాశం లేకుండా సిరిసిల్ల మున్సిపల్ ఆధ్వర్యంలో నోటిఫికేషన్ ఇచ్చి రెండు రోజులు మాత్రమే సమయం ఇవ్వడం సరైన విధానం కాదన్నారు. కేటీఆర్ స్థానికుడు కాదని సిరిసిల్లలోని భూములు అమ్మే హక్కు ఆయనకు లేదన్నారు. జిల్లాలో ఇసుకను తరలించుకుపోయారని, ప్రభుత్వ భూములు అమ్ముకుంటున్నారన్నారు.

రజక సంఘ కమ్యూనిటీ బోరుబావికి భూమి పూజ



నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట: మండల కేంద్రంలోని మండల రజక సంఘం కమ్యూనిటి భవనం వద్ద బోరు బావికి గురువారం ఎంపిపి పిల్లి రేణుక కిషన్, జడ్పిటిసి చీటి లక్ష్మణ్‌రావు, మండల రజక సంఘం అధ్యక్షులు కంచర్ల నర్సింలుతో కలిసి బోరు బావికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా జడ్పిటిసి చీటి లక్ష్మణ్‌రావు మాట్లాడుతూ దేశంలోనే తెలంగాణ రాష్ట్రంలో అనేక ప్రజాసంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. మంత్రి కేటీఆర్‌ను మళ్లీ అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ వరుస కృష్ణహరి, సింగిల్ విండో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి, ఎంపిటిసి ఎలగందుల అనసూయ నర్సింలు, రాష్ట్ర రజక సంఘం కోఆర్డినేటర్ లోకుర్తి బాలమల్లు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు బండారి బాల్‌రెడ్డి, రజక సంఘం ప్రతినిధులు ధర్మారం రవి, సల్మాల కౌలాసం, పోచం పల్లి రాజు, ఎల్లయ్య, దీటి నర్సయ్య, దేవరాజు, దండు నర్సయ్య పాల్గొన్నారు.

ఒక్కొక్కరికి ఎకరం భూమి ఇవ్వాలి

ఆర్‌డీవోకు మండేపల్లి గ్రామస్తుల వినతి



కలెక్టరేట్ ఎదుట నిరసన తెలుపుతున్న మండేపల్లి వాసులు

నవతెలంగాణ - తంగళ్ళపల్లి : మండేపల్లి గ్రామ ప్రజలకు ఒక్కొక్కరికి ఎకరం భూమి చొప్పున రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ముందు మండేపల్లి గ్రామస్తులు గురువారం నిరసన వ్యక్తం చేసి అనంతరం ఆర్‌డిఓకు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. తంగళ్లపల్లి మండలం మండేపల్లి గ్రామంలోని సర్వే నంబర్ 377లో దాదాపు 70మంది దళితులు అసైన్మెంట్ ల్యాండ్‌లో 60ఏండ్ల నుంచి బండలు తొలగించుకుంటూ, చదును చేసుకుంటూ కొన్ని ఏండ్లుగా ఆ భూమిపైన వాళ్ల జీవిస్తున్నారన్నారు. ప్రభుత్వం డబుల్ బెడ్ రూములు కట్టించి వారికి ఉపాధి లేకుండా చేసిందన్నారు. ప్రభుత్వం వెంటనే మండేపల్లి గ్రామ ప్రజలకు ఒక్కొక్కరికి ఎకరం భూమి చొప్పున ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మేకల కమలాకర్,ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వరి బాబు, గ్రామ ప్రజలు నరేష్, దేవయ్య, కృష్ణ, నరసయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ చైర్మెన్ ప్రమాణ స్వీకారం



నవతెలంగాణ - ముస్తాబాద్ : మండలంలోని పోతుగల్ మార్కెట్ కమిటీ నూతన చైర్మెన్‌గా అక్కరాజు శ్రీనివాస్ బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. చైర్మన్‌తోపాటు 11మంది డైరెక్టర్లు కూడా ప్రమాణ స్వీకారం చేశారు. రైతులకు ప్రజలకు అందుబాటులో ఉంటూ రైతు శ్రేయస్సు కోసం ఎల్లప్పుడు కృషి చేస్తామన్నారు. తనపై నమ్మకం ఉంచి చైర్మన్‌గా ప్రకటించిన మంత్రి కేటీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు జిల్లా అధ్యక్షులు గడ్డం నరసయ్య, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, గ్రంధాలయ చైర్మన్ ఆకునూరు శంకరయ్య, రాష్ట్ర టెక్స్టైల్ చైర్మన్ గూడూరు ప్రవీణ్ కుమార్, ఎంపీపీ శరత్ రావు, జెడ్పిటిసి నరసయ్య, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు గోపాల్ రావు, పోతుగల్ సహకార సంఘం చైర్మన్ బాపు రావు, రాష్ట్ర నాయకులు నర్సింగారావు, విద్యుత్ సహకారసంఘం డైరెక్టర్ అంజిరెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, సర్పంచ్ గౌతమ్ రావు, ఎంపీటీసీ బాల కిషన్, మాజీ సర్పంచ్ వెంకట నరసింహారావు పాల్గొన్నారు.

ముదిరాజ్ యువసేన కమిటీ ఎన్నిక



నవతెలంగాణ - వీర్నపల్లి : మండల కేంద్రంలో గురువారం ముదిరాజ్ యువసేన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యువసేన అధ్యక్షులుగా తౌటు అజయ్, ఉపాధ్యక్షులుగా పీట్ల ప్రశాంత్, ప్రధాన కార్యదర్శిగా మండపల్లి రవి సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు తౌటు అజయ్ ముదిరాజ్ ఐక్యతను బలోపేతం చేయడానికి ఎల్లవేళలా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పిట్ల ప్రవీణ్,తౌటు పవన్,పిట్ల కాజిబాబు,స్వామి, సాయి రామ్, రామచంద్రం, గోవర్దన్, జస్వంత్ తదితరులు పాల్గొన్నారు.

మండల అభివృద్ధికి నిధులు కేటాయించాలి

నవతెలంగాణ - వీర్నపల్లి : మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ప్రజా ప్రతినిధులు గురువారం హైదరబాద్‌లోని ప్రగతి భవన్‌లో మంత్రి పీఎస్ శ్రీనివాస్, ఓఎస్డీ కాత్యాయిని, పీఎస్ శ్రీనివాస్, మహేందర్‌రెడ్డిలను కలసి మండల అభివృద్ధిపై చర్చించి ప్రభుత్వ కార్యాలయాల భవన నిర్మాణలకు నిధులు కేటాయించి అన్ని రంగాల్లో అభివృద్ధి కృషి చేసి ఇతర మండలాలకు దీటుగా అభివృద్ధి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్‌బీఎస్ మండల కన్వీనర్ సాగర్, సెస్ డైరెక్టర్ మాడుగుల మల్లేశం, బంజార సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేష్ నాయక్, సర్పంచ్‌లు దినకర్, లింగం, రవి, మల్లేశం, మండల నాయకులు మాలోతు సంతోష్ నాయక్, శ్రీరామ్ నాయక్, లింబద్రి, రంజిత్, మల్లేశం, నాగరాజు ఉన్నారు.

కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పసుల కృష్ణ



నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట : కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎల్లారెడ్డిపేట మండలంలోని దుమాల గ్రామానికి చెందిన పసుల కృష్ణకు గురువారం నియామక పత్రాన్ని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య అందజేశారు. ఈ సందర్భంగా నర్సయ్య మాట్లాడుతూ జిల్లా అధ్యక్షులు ఆది శ్రీనివాస్ పంపిన నియామక పత్రాన్ని అందజేశామన్నారు. దుమాల గ్రామానికి చెందిన పసుల కృష్ణ ప్రస్తుతం అడ్వకేట్‌గా పనిచేస్తున్నారన్నారు.కాంగ్రెస్ విధానాలు నచ్చి తాను పార్టీలో చేరానని తన నియామకానికి సహకరించిన సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జీ కేకే మహేందర్‌రెడ్డి, మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి కృష్ణను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు షేక్ గౌస్, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మర్రి శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

నూతన గ్రంథాలయ ప్రారంభం



నవతెలంగాణ - ముస్తాబాద్ : మండలంలోని మోహినికుంట గ్రామంలో సిడిపి నిధులు రూ.10లక్షలతో నిర్మించిన గ్రంథాలయాన్ని గ్రంథాలయ చైర్మన్ ఆకునూరి శంకరయ్య, గ్రామ సర్పంచ్ వనజ గోపాల్ రావు, ఎంపీపీ శరత్ రావు, జెడ్పీటీసీ నరసయ్య, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు గోపాల్ రావు కలిసి గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అక్క రాజు శ్రీనివాస్, పోతుగల్ సహకార సంఘం అధ్యక్షులు బాపు రావు, వైస్ చైర్మన్ రాజేశం గౌడ్, విద్యుత్ సహకార సంఘం డైరెక్టర్ అంజిరెడ్డి, మండల కో ఆప్షన్ సర్వర్ పాప, సర్పంచుల పోరం అధ్యక్షులు కిషన్ రావు, మాజీ జెడ్పిటిసి యాదగిరి గౌడ్, ఉప సర్పంచ్ సంధ్యా సతీష్, జిల్లా లైబ్రేరియన్ శంకర్, కార్యదర్శి గీత, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు సురేందర్ రావు, ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రావు పాల్గొన్నారు.

గృహలక్ష్మి ప్రొసీడింగ్స్ అందజేత



లబ్ధిదారులకు ప్రొసిడింగ్‌లను అందిస్తున్న జడ్పిటిసి, ఎంపిపి

నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట : మండల కేంద్రంలో గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి పిల్లి రేణుక అధ్యక్షతన జరిగిన సమావేశంలో 452 మంది లబ్దిదారులకు గృహలక్ష్మి ప్రొసిడింగ్స్ అందజేశారు. అనంతరం 24 గ్రామపంచాయతీలకు ప్రభుత్వం ద్వారా మంజురైన స్పోర్ట్స్ కిట్స్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చిరంజీవి, సెస్ డైరెక్టర్ వరుస కృష్ణహరి, సింగిల్ విండో అధ్యక్షులు కృష్ణారెడ్డి, ఏఎంసీ చైర్మెన్ ఎలుసాని మోహన్‌కుమార్, మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు మామిండ్ల తిరుపతి బాబు, ఎంపీటీసీలు పందిర్ల నాగరాణి, ఎనగందుల అనసూయ, మధు పాల్గొన్నారు.

నేడు మండలంలో మంత్రి హరీశ్‌రావు పర్యటన



నవతెలంగాణ - ఇల్లంతకుంట

శుక్రవారం జరిగే మంత్రి హరీష్ రావు పర్యటనను విజయవంతం చేయాలని మానకొండూర్ శాసన సభ్యులు డాక్టర్ రసమయి బాలకిషన్ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో హెలీప్యాడ్ స్థలాన్ని మరియు సభా ప్రాంగణాన్ని పరిశీలించి, వైశ్యభవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు జిల్లా మండల ముఖ్యనాయకులతో సమావేశమై పర్యటన విజయవంతం చేయాలని కోరారు. అనంతరం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన "ఆడబిడ్డ"లకు బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. అనంతరం వికలాంగులకు స్కూటర్లు అందించారు.

గ్రామ పంచాయతీల ప్రారంభోత్సవాలు



నవతెలంగాణ - ముస్తాబాద్ : మండలంలోని వివిధ గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీలను మండల ప్రజా ప్రతినిధులు, ఆయా గ్రామాల సర్పంచులు కలిసి గురువారం ప్రారంభించారు. గూడూరు, మొఖాయిపల్లె, గోపాల్ పల్లె, రామ్ రెడ్డి పల్లెలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీలను సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, ఎంపీపీ శరత్ రావు, జెడ్పిటిసి నరసయ్య మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు గోపాలరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ అక్కరాజు శ్రీనివాస్, పోతుగల్ సహకార సంఘం చైర్మన్ బాపురావు, విద్యుత్ సహకార సంఘం డైరెక్టర్ అంజిరెడ్డి, మాజీ విద్యుత్ సహకార సంఘం డైరెక్టర్ విజయ రామారావు, మాజీ జెడ్పి కోఆప్షన్ సర్వర్ పాషా, సర్పంచులు రమేష్ , సుజాత ఎల్లం, నరేష్, పోచయ్యలతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, నాయకులు, ఉప సర్పంచ్లు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

ప్రగతి భవన్ నిర్మాణానికి భూమి పూజ



భూమి పూజ చేస్తున్న గ్రామపంచాయతీ పాలకవర్గం

నవతెలంగాణ - తంగళ్ళపల్లి : మండలంలోని సారంపల్లి గ్రామంలో ప్రగతి భవన్ నిర్మాణానికి సర్పంచ్ కొయ్యడ రమేష్ ఆధ్వర్యంలో గురువారం భూమి పూజ నిర్వహించారు. సారంపల్లి గ్రామంలో మంత్రి కేటీఆర్ సహకారంతో రూ.20 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్నట్లు సర్పంచ్ తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ గుగ్గిలా లావణ్య, ఉప సర్పంచ్ పర్శరాములు, గౌడ సంఘ అధ్యక్షులు కోల బాలమల్లు, గాదం సురేష్,అమర్,ప్రభాకర్, ఐల్లేష్, ఆంజనేయులు,కోలా బలరాం, గుండి మహేష్, సుంకటి రమేష్ పాల్గొన్నారు.



నవతెలంగాణ - తంగళ్ళపల్లి : మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో గృహలక్ష్మి పథకం కింద ఎంపికైన లబ్దిదారులకు మంజూరు కాపీలను గురువారం ఎంపిపి పడిగెల మానస, జెడ్పీటీసీ పూర్మాణీ మంజుల, ఏఎంసి చైర్మన్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పూసపల్లి సరస్వతి, ఎంపీడీవో లచ్చాలు, సర్పంచ్ల ఫోరం జిల్లా అధ్యక్షులు మాట్ల మధు,మండల అధ్యక్షులు వలగొండ వేణుగోపాలరావు, ప్రజాప్రతినిధులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

పాపయ్య పల్లెలో కాంగ్రెస్ జెండా పండుగ



నవతెలంగాణ - తంగళ్ళపల్లి : రాష్ట్రాన్ని ఆగం జేసింది చాలక.. ఇప్పుడు దేశం వైపు కేసిఆర్ చూస్తున్నారని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కేకే మహేందర్ రెడ్డి అన్నారు. మండలంలోని పాపయ్యపల్లి గ్రామంలో గురువారం కాంగ్రెస్ పార్టీ అదే ఆధ్వర్యంలో జెండా పండుగను నిర్వహించారు. కేకే మహేందర్ రెడ్డి జెండా ఆవిష్కరించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్,జిల్లా ప్రధాన కార్యదర్శి లింగాల భూపతి,జిల్లా కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి ఏరెడ్డి వెంకట్ రెడ్డి,జిల్లా నాయకులు కల్లెపల్లి తిరుపతి రెడ్డి,జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి మునిగల రాజు, మండల ఉపాధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్ మండల మహిళా అధ్యక్షురాలు హారిక రెడ్డి సరితా రెడ్డి పాల్గొన్నారు.

డబుల్ బెడ్రూం ఇండ్ల ప్రారంభం

ముస్తాబాద్ మండలంలోని చిప్పలపల్లి గ్రామంలో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్లు, యాదవ సంఘం, అదనపు తరగతి గదులు, రెడ్డి సంఘం, గ్రామ ప్రగతి ప్రాంగణం భూమి పూజ, గృహలక్ష్మి ప్రెసిడెంట్ కాపీలను గ్రామ సర్పంచ్ జ్యోతి ఎల్లం ఎంపీపీ శరత్‌రావు, జెడ్పీటీసీ నరసయ్య, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు గోపాల్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ అక్క రాజు శ్రీనివాస్, విద్యుత్ సహకార సంఘం డైరెక్టర్ రెడ్డి, మండల ప్రజా ప్రతినిధులు, ఆర్యవైశ్య సంఘం జిల్లా నాయకులు మా చెట్టి లక్ష్మయ్య కలిసి గురువారం ప్రారంభించారు. రాష్ట్ర నాయకులు నర్సింగారావు, మాజీ జెడ్పిటిసి యాదగిరి గౌడ్, మాజీ జడ్పీ కో ఆప్షన్ సర్వర్ పాషా, మండల కో ఆప్షన్ షాదుల్ పాషా పాల్గొన్నారు.

క్రీడా సామాగ్రి పంపిణీ



నవతెలంగాణ - తంగళ్ళపల్లి : మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఆయా గ్రామాల సర్పంచ్లకు ప్రభుత్వం అందజేసిన క్రీడ సామాగ్రిని గురువారం ఎంపీపీ పడిగెల మానస,జెడ్పీటీసీ పూర్మాణీ మంజుల, ఏఎంసీ చైర్మన్ పూసపల్లి సరస్వతి అందజేశారు. ఎంపీడీవో లచ్చాలు, సర్పంచ్ల ఫోరం జిల్లా అధ్యక్షులు మాట్ల మధు,మండల అధ్యక్షులు వలగొండ వేణుగోపాలరావు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, లబ్దిదారులు పాల్గొన్నారు.



విత్తనాలు నాటు తున్న అధికారులు

కుల వృత్తులను ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం

నవతెలంగాణ - చందుర్తి

కుల వృత్తులను ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నదని ఎంపీపీ లావణ్య రమేష్ అన్నారు. గురువారం నర్సింగపూర్ గ్రామంలో తాటి, ఈత విత్తనాలను నాటారు. ఈ కార్యక్రమంలో ఎక్సైంజ్ సీఐ రాము, గౌడ సంఘ సభ్యులు ఉన్నారు.

పాస్‌పోర్టు పోయినది

సమస్త ప్రజలకు తెలియజెయునది ఏమనగా నేను బట్టు శివాజీ తండ్రి వస్య బంజేరు గ్రామం. సెప్టెంబర్ 20 న బైక్ పై ఎల్లారెడ్డిపేట మండలం నుంచి వీర్నపల్లికి వెళుతుండగా వీర్నపల్లి మార్గ మధ్యలో నా పాస్ పోర్ట్ పోయింది. ఎంత వెతికనా దొరక లేదు. పాస్ పోర్ట్ నెం. M1218799 ఎవ్వరికైనా దొరికినచో నా యొక్క సెల్ నెంబర్ 7893016502 ఫోన్ చేసి ఇవ్వగలరు.

క్రీడాకారులకు ప్రభుత్వం ప్రోత్సాహం

• ఎంపీపీ జక్కుల ముత్తయ్య పటేల్

నవతెలంగాణ-ముత్తారం:
గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభ గల క్రీడాకారులను రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని ముత్తారం ఎంపీపీ జక్కుల ముత్తయ్య పటేల్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మంజూరైన క్రికెట్ కిట్లను మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ జక్కుల ముత్తయ్యపటేల్‌తోపాటు ప్రజాప్రతినిధులు క్రీడాకారులకు పంపిణీ చేశారు. మండలంలో 14 గ్రామ పంచాయతీలు ఉండగా, క్రీడా ప్రాంగణాలున్న 10 గ్రామ పంచాయతీలకు ఈ క్రికెట్ కిట్లను అందజేశారు. ఎంపీపీ మాట్లాడుతూ విద్యార్థులు చదువులతోపాటు క్రీడా రంగంలోనూ రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ చెలుకల స్వర్ణలత అశోక్, ఎంపీడీవో శ్రీనివాస్, వైస్ ఎంపీపీ సుదాటి రవీందర్ రావు, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు నూనె కుమార్, ఎంపీవో బైరి వేణు మాధవ్, సర్పంచ్‌లు సతీష్, మహేందర్, సంపత్ రావు, ఎంపీటీసీ బియ్యాని శ్యామల సదానందం తదితరులున్నారు.


క్రికెట్ కిట్లను అందజేస్తున్న ఎంపీపీ జక్కుల ముత్తయ్యపటేల్

కార్మిక క్షేత్రంలో సాధించిన కానిస్టేబుల్ కొలువులు

ఉద్యోగాలు సాధించిన వారిలో కాంట్రాక్ట్, సింగరేణి మాజీ కార్మికుల పిల్లలు

నవతెలంగాణ-యైటింక్లైన్ కాలనీ: పోలీస్ కానిస్టేబుళ్ల ఎంపికకు సంబంధించి తుది ఫలితాలు వెలువడ్డాయి. సింగరేణి కార్మిక క్షేత్రంలో లక్ష్యంతో యువకులు కానిస్టేబుల్ ఉద్యోగం సాధించారు. 16604 ఉద్యోగాలకు గాను అన్ని పరీక్షల అనంతరం పోలీస్ కానిస్టేబుల్‌గా ఎంపికైన 15,750 మంది వివరాలు టీఎస్ఎల్పీఆర్బీ వెబ్సైట్ లో ఉంచుతామని రాష్ట్ర స్థాయి పోలీస్ నియామక బోర్డ్ వెల్లడించింది. 8వ కాలనీలో ఉద్యోగాలు సాధించిన వారిలో కూలీ పని చేసుకునే వారు, రిటైర్డ్ సింగరేణి కార్మికుల పిల్లలున్నారు. కష్టపడి ఉద్యోగాలు సాధించి తల్లిదండ్రుల కల నెరవేర్చారు. యువత కుటుంబానికి భారం కాకుండా పనిచేసుకుంటూ ఉద్యోగం సాధించాలనే కసితో ముందుకెళ్లారు. ఇటీవల ప్రకటించిన ఫలితాల్లో 8వ కాలనీ నుంచి ఉద్యోగాలు సాధించిన వారి అభిప్రాయాలను 'నవతెలంగాణ'తో పంచుకున్నారు.




పట్టుదలతో ఉద్యోగం సాధించా



మాది రామగుండం మండలం రాజీవ్‌నగర్ తండా మా నాన్న ధరావత్ పంతులు ఆర్జీ-2 ఏరియా వకీల్పల్లి మైన్ లో కార్మికుడిగా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందాడు. చిన్నప్పటి నుంచి ప్రభుత్వ ఉద్యోగం సాధించాలని పట్టుదలతో చదివా. తన తల్లిదండ్రులు ప్రభుత్వ ఉద్యోగం సాధించాలని చిన్ననాటి నుంచి ప్రోత్సహించారు. కుటుంబ బాధ్యత, పిల్లల బాధ్యత నా భార్య చూసుకోవడం వల్లనే తను కానిస్టేబుల్ ఉద్యోగం సాధించాను.

- ధరావత్ శ్రీధర్(ఏఆర్ కానిస్టేబుల్)

సోదరి ప్రోత్సహంతో ఉద్యోగం సాధించా..



మాది రామగుండం మండల రాజీవ్‌నగర్‌తండా. తను ఆర్‌-1, ఆర్‌-2లో వెల్డింగ్ సూపర్ వైజర్ కాంట్రాక్ట్ పద్ధతిలో పని చేస్తున్నాను. గతంలో రెండు సార్లు కానిస్టేబుల్ ఉద్యోగం కోసం ప్రయత్నం చేసి త్రుటిలో విఫలమయ్యాను ఈసారి ఎలాగైనా ఉద్యోగం సాధించాలని గట్టి పట్టుదలతో ముందుకెళ్లాను. తన సోదరి ప్రోత్సహం, గైడెన్స్‌తో ఉద్యోగం సాధించా. తనకు ఉద్యోగం రావడానికి ఆర్థికంగా మా కాంట్రాక్టర్ కొల్లూరి సుధాకర్ చాలా సపోర్ట్ చేశాడు. భవిష్యత్‌లో ఎస్ఐ కావాలన్నదే తన లక్ష్యం.

- ఇస్లావత్ భరత్‌కుమార్ (టీఎస్ఎస్పీ కానిస్టేబుల్)

కుంటుంబం సహకారంతో ఉద్యోగం సాధించా..



17 సంవత్సరాలు ఆర్మీలో విధులు నిర్వహించా. ఇటీవలే రిటైర్మెంట్ అయ్యి కానిస్టేబుల్ ఉద్యోగానికి దరఖాస్తు చేసుకుంటే ఏఆర్ కానిస్టేబుల్‌గా ఉద్యోగం వచ్చింది. మొదటి నుంచి కుటుంబం పూర్తిగా సహకరించింది. నా భార్య సహకరించడంతోనే ఉద్యోగం సాధించా. రెండోసారి దేశానికి సేవ చేయడం అదృష్టంగా భావిస్తున్నా.

- ఒడ్నాల మహేష్ (ఏ ఆర్ కానిస్టేబుల్)

భవిష్యత్‌లో ఎస్ఐ సాధించడమే లక్ష్యం



మాది రామగుండం మండలం రాజీవ్‌నగర్ తండా. మా నాన్న ఆర్జీ-2 ఏరియా 7 ఎల్ ఈపీలో కోల్ కట్టర్‌గా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందాడు. చిన్ననాటి నుంచి తన సోదరుడు గుగ్లోత్ కుమార్‌నాయక్ ఎంతో ప్రోత్సహించాడు. మొదటి ప్రయత్నంలోనే ఉద్యోగం సాధించా. తల్లిదండ్రుల ప్రోత్సాహం, మిత్రుల సహకారంతోనే మరువలేనిది. భవిష్యత్‌లో ఎస్ఐ కావాలన్నదే తన లక్ష్యం.

- గుగ్లోత్ వెంకటేష్ (టీఎస్ఎస్పీ కానిస్టేబుల్)

రెండో ప్రయత్నంలో సివిల్ కానిస్టేబుల్ సాధించా..



మాది వెంకటరావుపల్లి కేకే నగర్ గ్రామం. మా నాన్న తాపీ మేస్త్రీ పని చేస్తూ తనను చదివించాడు. మొదటి సారి స్వల్ప తేడాతో ఉద్యోగాన్ని కోల్పోయా. రెండో సారి పట్టుదలతో సొంతంగానే ప్రిపేర్ అయ్యా. ప్రత్యేక శిక్షణ అంటూ ఏం తీసుకోలేదు. గ్రూప్-1 సాధించి డీఎస్పీ ఉద్యోగం సాదించడమే నా కల.

- మంథని శ్యాం (సివిల్ కానిస్టేబుల్)

ఎన్నడు లేని విధంగా పట్టణ అభివృద్ధి

• మున్సిపల్ చైర్ పర్సన్ మమత రెడ్డి

నవతెలంగాణ-పెద్దపల్లి టౌన్
గతంలో ఎన్నడు లేని విధంగా పట్టణ అభివృద్ధి చేస్తున్నామని పెద్దపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతరెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని 2,23,28,30,12,33 వార్డుల్లో ఎస్డీఎఫ్, మున్సిపల్ జనరల్ ఫండ్, టీయుఎఫ్ఐడీసీ,14 ఎఫ్ఎస్సీ నిధులు ద్వార 5 కోట్ల 81 లక్షల 28 వెయ్యిల రూపాయలతో పనులకు చైర్ పర్సన్ డా. దాసరి మమతా రెడ్డి కౌన్సిలర్లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, వార్డ్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మేనేజర్ శివప్రసాద్ , ఏఈ సతీష్,మున్సిపల్ సిబ్బంది, వార్డ్ ప్రజలు పాల్గొన్నారు.


పనులను ప్రారంభిస్తున్న మమతరెడ్డి

కంప్యూటర్ ఆపరేటర్ల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-పెద్దపల్లి టౌన్: పంచాయత్ రాజ్ శాఖలోని టెక్నికల్ వ్యవస్థలో పని చేస్తున్న జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ లు, గ్రామ పంచాయతీలలో పని చేస్తున్న ఈ-పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ల సమస్యలు పరిష్కరించాలని గురువారం ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేతను కలిసి వినతి పత్రం అందజేశారు. మంత్రి కేటీఆర్‌తో చర్చించి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీపీఎమ్ రాజాక్, జిల్లా అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమేష్, సతీష్, రవీందర్, షౌకత్, సరిత, నిర్మల, విజయ, నూతన, చంద్రశేఖర్, కుమార్, ప్రశాంత్, రాజు, గంగాధర్, సురేష్ పాల్గొన్నారు.

ప్రజా దీవెన యాత్ర విజయవంతం చేయండి

• కాంగ్రెస జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్ ఠాగూర్

నవతెలంగాణ-గోదావరిఖని:
రామగుండం నియోజకవర్గంలో నిర్వహించే ప్రజాదీవెన యాత్రను విజయవంతం చేయాలని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రామగుండం నియోజకవర్గ ఇన్‌చార్జి మక్కాన్‌సింగ్ రాజ్ ఠాగూర్ కోరారు. గురువారం ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో విలేకరుల సమావేశంలో వెల్లడించారు. అనెల 6వ తేదీ నుంచి 17వ తేదీ వరకు రామగుండం నియోజకవర్గంలోని కార్పొరేషన్ 50 డివిజన్ల పరిధిలో ప్రజాదీవెన యాత్ర ప్రారంభం కానున్నట్లు తెలిపారు. ప్రజా దీవెన యాత్ర 11 రోజులుగా కొనసాగుతుందని గోదావరిఖని పట్టణ ప్రధాన చౌరస్తా వద్ద పెద్ద ఎత్తున ముగింపు బహిరంగ సభ నిర్వహిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు బొంతల రాజేష్, మహంకాళి స్వామి, ముస్తఫా, సనా ఫక్రుద్దీన్, నాయకులు పెండ్యాల మహేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు


మాట్లాడుతున్న మక్కాన్‌సింగ్

సమాజ హితులు పాత్రికేయులు

• రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్

నవతెలంగాణ-గోదావరిఖని:
సమాజ హితులు పాత్రికేయులు అని ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. గోదావరిఖని ప్రెస్‌క్లబ్ నిర్మాణానికి పూర్తి సహకారం అందించామని, రామగుండం నియోజకవర్గం జర్నలిస్టులకు త్వరలోనే ఇళ్ల స్థలాలు మాంజూరు అయ్యేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. గురువారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ నూతన భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం సమయంలో ఉద్యమ కారులకు ఉద్యమానికి తమకు అండగా గోదావరిఖని ప్రెస్ క్లబ్ నిలిచిందన్నారు. ప్రెస్ క్లబ్ మరో 30 లక్షల రూపాయలు నిధులను అందిస్తామని ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు వంశీ, ప్రధాన కార్యదర్శి పూదరి కుమార్, కోశాధికారి దయానంద్ గాంధీ, డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు, జడ్పిటీసి ఆముల నారాయణ, నాయకులు కౌశిక హరి, ఇంజపురి పులిందర్, సీనియర్ పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.


ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే చందర్

లక్ష రూపాయల బాండ్ అందజేత

నవతెలంగాణ-గోదావరిఖని టౌన్: రామగుండం ప్రాజెక్ట్ న్యూ ఆఫీస్ లో యూడిసిగా విధులు నిర్వహిస్తున్న తాళ్ల సురేష్ ఇటీవల కాలంలో అనారోగ్యంతో అకాల మరణం పొందాడు. వారి కుటుంబ సభ్యులు భార్య తాళ్ల దివ్య, పాప షార్వాణి, బాబు శివానంద్ రాం పేరు మీద అంగన్వాడీ టీచర్స వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో లక్ష రూపాయల ఫిక్స్ డిపాజిట్ చేసి, గురువారం బాండ్‌ను కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు ఎస్.స్వర్ణలత, ప్రధాన కార్యదర్శి ఆర్.శారద, ఉపాధ్యక్షులు విశ్రాజ్ నౌషీన్, వకుల, ఎం.తిరుమల, సబిత, రాజేశ్వరి, జయసుధ, కే.భాగ్యలక్ష్మి, కే.సుజాత, పుష్ప, వహీం సాహిం, రాజేశ్వరి, రజిత, కే రమణ తదితరులున్నారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడిన వారికి జైలు

నవతెలంగాణ-గోదావరిఖని టౌన్: రామగుండం ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికిన నంది వెంకటేష్, చలిమడుగు నాగిరెడ్డిలను గురువారం గోదావరిఖని సెకండ్ అడిషనల్ మేజిస్ట్రేట్ దుర్వ వెంకటేష్ ముందు హాజరుపరుచినట్లు రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ టి.ప్రవీణ్ కుమార్ తెలిపారు. 2వ సారి, అధికంగా మద్యం సేవించి వాహనం నడుపుతూ దొరికినందున నంది వెంకటేష్‌కు 5 రోజులు, చలిమడుగు నాగిరెడ్డికి 03 రోజుల జైలు శిక్షను జడ్జి విధించినట్లు సీఐ తెలిపారు.

పార్లమెంట్ ఎన్నికల్లో మాదిగలకే టికెట్లు ఇవ్వాలి

• మాజీ ఎమ్మెల్యే కాసిపేట లింగయ్య

నవతెలంగాణ-గోదావరిఖని: పార్లమెంట్ ఎన్నికల్లో మాదిగలకే టికెట్లు ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యే కాసిపేట లింగయ్య, ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ అట్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. పెద్దపల్లి జిల్లా గోదావరిఖని పట్టణంలో గురువారం జరిగిన మాదిగల ఆత్మీయ సమ్మేళనంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. పార్లమెంట్ పరిధిలో మూడు లక్షల 60 వేల పైగా మాదిగ ఓటర్లు ఉన్నారని ఏడు దశాబ్దాల కాలంలో ఒక్కసారి మాత్రమే పెద్దపల్లిపార్లమెంటు పరిధిలో మాదిగ కులానికి చెందిన సుగుణ కుమారికి అవకాశం వచ్చిందని అన్నారు. రానున్న ఎన్నికల్లో పార్టీలకతీతంగా మాదిగ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. కోటగిరి పాపయ్య అధ్యక్షతన జరిగిన సమ్మేళన సభలో, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, జాతీయ ఉపాధ్యక్షులు, కురుమ పల్లి సర్పంచ్, మామిడిపల్లి బాపయ్య,తెలంగాణ లేబర్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గొర్రె రమేష్ , సీనియర్ జర్నలిస్టు,ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బొంకూరి మధు, రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్, నాతరి రాయమల్లు, మాదిగ ఆత్మీయ సమ్మేళన నిర్వాహకులు, పల్లె సదానందం అడకపురం ఆనంద్ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కాసిపేట లింగయ్య

కేసీఆర్ పాలనలో వందేళ్ల ప్రగతి

• రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్

నవతెలంగాణ-గోదావరిఖని:
రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పదేళ్ల పాలనలో తెలంగాణ రాష్ట్రం వందేళ్ల ప్రగతి సాధించిందని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. గురువారం ఈసాల తక్కలపల్లి గ్రామంలో 60 లక్షల నిధులతో నూతన రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. మండలంలో బీసీ సంఘం భవన నిర్మాణానికి నేతకాని సంఘం భవన నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో రామగుండం నియోజకవర్గం అభివద్ధి పథంలో పరిగెడుతుందన్నారు. ఈ కార్యక్రమాల్లో పాలకుర్తి మండల ఎంపీపీ అనసూయ రామ్ రెడ్డి, వైస్ ఎంపీపీ ఎర్ర స్వామి, సర్పంచులు వేణుగోపాల్ రావు, మల్లె తుల శ్రీనివాస్, నాయకులు ఇంజపురి నవీన్, విష్ణు, శైలేష్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా రామగుండం కార్పొరేషన్ 27వ డివిజన్‌లో 10 లక్షల రూపాయలతో మోడ్రన్ ఫ్రూట్ మార్కెట్‌కు ఎమ్మెల్యే చందర్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో రామగుండం నగర డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు, కార్పొరేటర్ కలువల శిరీష సంజీవ్, నాయకులు కౌశిక హరి, సిరాజోద్దీన్ తదితరులున్నారు.


పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న రామగుండం

• మేయర్ బంగి అనిల్ కుమార్

నవతెలంగాణ-గోదావరిఖని:
రాష్ట్ర ముఖ్యమంత్రి , మున్సిపల్ శాఖా మంత్రి నేతత్వంలో రామగుండం అభివృద్ధి పథంలో దూసుకు పోతుందని నగర మేయర్ బంగి అనిల్‌కుమార్ అన్నారు. నగర పాలక సంస్థ 14 వ సాధారణ సమావేశం గురువారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలోని కౌన్సిల్ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామగుండం నగర అభివృద్ధికి టీయుఎఫ్ఐడీసీ ద్వారా రూ. 100 కోట్లు మంజూరు చేయడం సంతోషకరమైన విషయమని అన్నారు. రామగుండం నగరాన్ని మున్సిపల్ శాఖామాత్యులు కె టి ఆర్ దత్తత తీసుకుంటానని ప్రకటించడం పట్ల ఆయనకు కౌన్సిల్ పక్షాన కృతజ్ఞతు తెలిపారు. ఈ సందర్భంగా అజెండా లో పలు అంశాలు ప్రవేశ పెట్టి ఆమోదం తెలిపారు. రామగుండం నగర పాలక సంస్థ పేరును రామగుండం- జనగామ మున్సిపల్ కార్పొరేషన్‌గా మార్చడం పై చర్చ జరిగింది. రామగుండం పేరును తొలగించడం లేదని రామగుండం తో పాటు జనగామ పేరును బ్రాకెట్ లో జత చేయాలని మాత్రమే తాము కోరుతున్నామని 8 వ డివిజన్ , 9 వ డివిజన్ కార్పొరేటర్లు ధాతు శ్రీనివాస్ , జనగామ కవితా సరోజినీ వివరణ ఇచ్చారు. రానున్న సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా అద్దె ప్రాతిపదికన ఆయా డివిజన్‌లలో ఎల్ఈడీ లైట్లు, సిరీస్ బల్బులు అద్దె ప్రాతిపదికన ఏర్పాటు చేయడానికి రూ. 25 లక్షలు కేటాయిస్తూ ఆమోదం తెలిపారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, కమిషనర్ సిహెచ్.నాగేశ్వర్, ఎస్ఇ చిన్నరావు, మున్సిపల్ అధికారులు, వివిధ సంస్థలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.
ఐటెం నెంబర్.05


మాట్లాడుతున్న మేయర్ అనిల్‌కుమార్

46వ డివిజన్‌లో కాంగ్రెస్ గ్యారంటీ సభ

నవతెలంగాణ-గోదావరిఖని టౌన్:
రామగుండం కార్పొరేషన్ 46వ డివిజన్‌లో కాంగ్రెస్ గ్యారెంటీ సభను కాంగ్రెస్ పార్టీ మహిళా ప్రెసిడెంట్ జ్యోతి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాం "సింగ్ రాజ్‌ఠాకూర్ సతీమణి, కాంగ్రెస్ నాయకురాలు మనాలీ రాజ్‌ఠాకూర్ హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మహిళ నాయకురాలు, డివిజన్ నివాసులు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాటడుతున్న మనాలీ రాజ్‌ఠాకూర్

అన్ని కార్మిక సంఘాలకు సమాన హోదా అనేది అబద్ధం

• ఏఐటీయూసీ నాయకులు

నవతెలంగాణ-గోదావరిఖని:
సింగరేణిలో ఎన్నికలు జరిగేంతవరకు అన్ని రిజిస్టర్డ్ యూనియన్లకు సమాన హోదా ఇస్తామని చెప్పిన యాజమాన్యం ప్రకటన మోసపూరితమైనదని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, కేంద్ర కార్యదర్శి కే.స్వామి, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం లు పేర్కొన్నారు. గురువారం గోదావరిఖని భాస్కరరావు భవన్‌లో ఏర్పాటు చేసిన ఏఐటీయూసీ కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. గనుల్లో జరుగుతున్న సేఫ్టీ , మైన్స్ కమిటీ సమావేశాలకు అన్ని కార్మిక సంఘాల ను ఆహ్వానించడం లేదని, కంపెనీ ఇచ్చిన సర్క్యులర్ నామ మాత్రమేనని వారు ఆరోపించారు. కొన్ని యూనియన్లు ఎన్నికల వాయిదాకు అంగీకరించడం యాజమాన్యం పన్నిన కుట్రలో భాగమేనని వారు పేర్కొన్నారు. సింగరేణిలో కోడ్ ఆఫ్ డిసిప్లిన్ రద్దు చేస్తే ఏఐటీయూసీ కి సమ్మతమేనని, కానీ అది జరగటం లేదు కనుక ఎన్నికలు నిర్వహించే ప్రజాస్వామ్య ప్రక్రియను కొనసాగించాలని ఏఐటీయూసీ కోరుకుంటుందని వారు పేర్కొన్నారు. ఏఐటీయూసీ నాయకుల గురించి మాట్లాడే అర్హత హెచ్ఎంఎస్ నాయకులకు లేదన్నారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ నాయకులు రంగు శ్రీనివాస్, ఎస్ వెంకట్ రెడ్డి, గుర్రం ప్రభుదాస్, పర్లపెల్లి రామస్వామి, తాళ్లపెల్లి మల్లయ్య, చెప్యాల మహేందర్ రావు, వినయ్, సదా మల్లేశ్, దుర్గయ్య, ఆఫీసు కార్యదర్శి తొడుపునూరి రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఏఐటీయూసీ నాయకులు

16న 32 శాతం లాభాల్లో వాటా చెల్లింపు

నవతెలంగాణ-గోదావరిఖని:
అక్టోబర్ 16 న 32 శాతం లాభాల్లో వాటా చెల్లిస్తారని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య తెలిపారు. గురువారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని పలు విష యాలపై వివరించారు. అమరజీవి కే.ఎల్.మహేంద్ర కషి తో గత 23 సంవత్సరాలుగా లాభాల్లో వాటా తీసుకుంటున్నామని తెలిపారు. యాజమాన్యం పన్నిన కుట్రలో కార్మిక సంఘాలు పావులు కావద్దని అన్నారు. అక్టోబర్ 6 న ఏఐటీయూసీ యూనియన్ నామినేషన్ దాఖలు చేస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ నాయకులు మడ్డి ఎల్లా గౌడ్, కే.స్వామి, ఆరెల్లి పోషం, మాదన మహేష్, బోగ సతీష్, దొంత సాయన్న, సయ్యద్ సోహేల్, మిట్ట శంకర్, పర్లపెల్లి రామస్వామి, నాగేంద్ర కుమార్, ఎం.సంపత్, ఉప్పులేటి తిరుపతి, బిట్టి వెంకటేశ్వర్లు, కుందూరు బుచ్చయ్య, పెర్క రమేష్, ఏ.వి.ఎస్ ప్రకాశ్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న వాసిరెడ్డి సీతారామయ్య

మహిళలకు చీరల పంపిణీ

నవతెలంగాణ-ముత్తారం:
దసరా పండుగను పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ద్వారా వచ్చిన చీరలను ముత్తారం మండలం పోతారం గ్రామంలోని మహిళలకు జడ్పీటీసీ చెలుకల స్వర్ణలత అశోక్ కుమార్ చేతుల మీదుగా గురువారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బియ్యాని శ్యామల సదానందం, పంచాయతీ కార్యదర్శి జీవన్, ఉప సర్పంచ్ తుడూరి నరేందర్, అంగన్‌వాడీ కార్యకర్త శోభారాణి తదితరులున్నారు.


చీరలు పంపిణీ చేస్తున్న జడ్పీటీసీ

ముగింపు సభకు తరలిన నాయకులు

నవతెలంగాణ-ముత్తారం: మంథనిలో జరిగిన జడ్పీ చైర్మన్, మంథని బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్ ప్రజా ఆశీర్వాద యాత్ర ముగింపు సభకు ముత్తారం మండల బీఆర్ఎస్ శ్రేణులు వైస్ ఎంపీపీ సుదాటి రవీందర్ రావు ఆధ్వర్యంలో గురువారం తరలివెళ్లారు. వెళ్లిన వారిలో బీఆర్ఎస్ ముత్తారం గ్రామశాఖ అధ్యక్షుడు అలువోజు రవీందర్, ఉప సర్పంచ్ దేవనూరు సతీష్, సింగిల్ విండో డైరెక్టర్లు గుజ్జ గోపాలరావు, అలగం నిర్మల-పాపయ్య, వార్డ్ మెంబెర్స్ సాంకే కుమార్, రాగుల రవీందర్, ఇనుముల కుమార్, చిలిరెడ్డి బాపురెడ్డి, కాలేవేనా బల్లమల్లు, పలువులు కార్యకర్తలున్నారు.

కాంగ్రెస్‌కు ఒక్కసారి అవకాశం ఇవ్వండి

• 8వ కాలనీలో నేటి నుంచి ప్రజా దీవెన యాత్ర


సమావేశంలో మాట్లాడుతున్న మాజీ కార్పొరేటర్ మారెల్లి రాజిరెడ్డి

నవతెలంగాణ-యైటింక్లైన్ కాలనీ: తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని.. ఒక్కసారి కాంగ్రెస్‌కి అవకాశం ఇవ్వాలని 8వ కాలనీ కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ గుండేటి రాజేష్ అన్నారు. 8వ కాలనీలోని ప్రెస్ క్లబ్లో గురువారం కాంగ్రెస్ నాయకులు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. నేటి నుంచి 8వ కాలనీలో ప్రజా దీవెన యాత్ర ప్రారంభమవుతుందని ప్రజలందరు మద్దతు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్, పార్టీ సీనియర్ నాయకులు మారెల్లి రాజిరెడ్డి మాట్లాడుతూ శుక్రవారం నుంచి నియోజకవర్గ వ్యాప్తంగా ఈ యాత్ర కొనసాగుతుందని ఓసీపీ-3 కృషి భవన్ నుంచి ప్రారంభవుతుందని తెలిపారు. భారీ మెజారిటీతో కాంగ్రెసును గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రేశవేని కేశవులు, యాదగిరి తిరుపతి, తిరుపతి రెడ్డి, దేవనపల్లి చక్రపాణి, మెరుగు రాజేశం, మార్క రాజు, మెతుకు అవినాష్ మహిళా అధ్యక్షురాలు సునీత, అనిత, రజియా బేగం తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి ఎన్నికలపై స్టే ఇవ్వాలి

నవతెలంగాణ-యైటింక్లయిన్ కాలనీ: సింగరేణి ఎన్నికలు వాయిదా వేయాలని లక్షల రూపాయలు ఖర్చుపెట్టి సుప్రీం కోర్డు న్యాయవాది అయిన అరవింద్ సూద్‌ను పిలిపించి హై కోర్ట్ ఫుల్ బెంచ్‌ని సింగరేణి యాజమాన్యం ఆశ్రయించిందని ఏఐటీయూసీ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైకోర్టులో సింగరేణిలో ఉన్న 12 సంఘాలు ఎన్నికల వాయిదాను కోరాయన్నారు. ఇరువర్గాల వాదనాలు విన్న కోర్డు ఈనెల 11వ తేదికి వాయిదా వేసిందని ఆయన తెలిపారు. ఈనెల 7వ తేదీ వరకు నామినేషన్ వేయని సంఘాలు ఎన్నికల్లో పోటీచేసే అవకాశం లేదన్నారు. ఎన్నికల ప్రక్రియపై కొన్నికార్మిక సంఘాలు చేసే దుష్ప్రచారాలను నమ్మవద్దని ఆయన కోరారు.

కాంగ్రెసోళ్ల మాటలు నమ్మొద్దు

• బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్

నవతెలంగాణ-మంథని
కాంగ్రెసోళ్ల మాటలు నమ్మొద్దని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ పిలుపునిచ్చారు. ప్రజా ఆశీర్వాద పాదయాత్రలో భాగంగా గురువారం కమాన్‌పూర్ మండలం జూలపల్లి, రామగిరి మండలం వెంకట్రావుపల్లి, పెద్దంపేట, సుందిల్ల, ముస్త్యాల, సింగిరెడ్డిపల్లె, చందనాపూర్ మీదుగా మంథని మండలంలో కొనసాగింది. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. అనంతరం మంథని జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో ప్రజా ఆశీర్వాద యాత్ర ముగింపు సందర్భంగా బహిరంగ సభను ఏర్పాటు చేసి మాట్లాడారు.


పాదయాత్రలో పాల్గొన్న మధు

రత్నాపూర్‌లో వైద్య శిబిరం

నవతెలంగాణ-రామగిరి: మండలంలోని రత్నపూర్‌లో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ క్యాంప్ ను సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వం అధ్వర్యంలో సీఎస్‌సీ హెల్త్ కేర్ వారు మెడికల్ క్యాంపును నిర్వహించారు. వివిధ రకాల ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ పెండ్లి రమ్య, సిబ్బంది ఏ తిరుమలేశ్వరి, కృష్ణ, కృష్ణ ప్రసాద్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

మహనీయుల ఆశయాలను కొనసాగిద్దాం

• ప్రజా ఆశీర్వాద పాద యాత్రలో పుట్ట మధు

నవ తెలంగాణ-రామగిరి:
మహనీయుల ఆశయాలను కొనసాగిద్దామని జిల్లా జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ అన్నారు. ప్రజా ఆశీర్వాద పాదయాత్రలో భాగం గా రామగిరి మండలంలోని చందనాపూర్ గ్రామంలో మహాత్మ జ్యోతిబా పూలే డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. సర్పంచ్ దాసరి శంకరయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో షమహనీయుల విగ్రహాల కమిటీ మంథని నియోజకవర్గ చైర్మన్ తగరం శంకర్ లాల్,రామగిరి జడ్పీటీసీ మ్యాదరవేన శారద కుమార్ యాదవ్, నాయకులు కొండ శ్రీనివాస్,లక్కకుల శ్రీనివాస్ మున్నూరు కాపు సంఘం రామగిరి మండల అధ్యక్షుడు కుడిది చలం, ఉప సర్పంచ్ వార్డు సభ్యులు సాగర్ రావు, మేకల ప్రశాంత్, ముస్త్యాల పుష్పలత, రామగిరి సౌందర్య, జనగామ రాజు,దాసరి సాయి, వంశీ, ప్రేమ్,సందీప్ సంపత్,సతీష్ కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.


చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న మధు

కనగరిలో 'గడప గడపకు కాంగ్రెస్'

నవతెలంగాణ ఓదెల:
హాథ్ సే హాథ్ జోడో కార్యక్రమంలో భాగంగా గడప గడపకు కాంగ్రెస్ పార్టీ-పల్లె పల్లెకు విజ్ఞన్న అనే నినాదంతో మండలంలోని కనగర్తి గ్రామంలో మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు పాదయాత్ర చేస్తూ కాంగ్రెస్ గ్యారెంటీ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా విజయరమణ రావు మాట్లాడుతూ తుక్కుగూడలో జరిగిన విజయభేరి బహిరంగ సభలో తెలంగాణ తల్లి సోనియా గాంధీ గారు గ్యారంటీ 6 పథకాలు ప్రకటించారన్నారు. ఈ కార్యక్రమంలో మూల ప్రేంసాగర్‌రెడ్డి, చొప్పరి రాజయ్య, పుప్పాల శెంకర్, పిట్టల రవికుమార్, ఎండీ రఫీ, కొసిరెడ్డి మహేందర్, గోసిక శెంకర్, ఉడిగే సదయ్య, అల్ల సుమన్ రెడ్డి,రౌతు మనోజ్, జాగిరి కిశోరె, అంజి, తల్లపల్లి శ్రీనివాస్, రాజు, పైడిపల్లి చింటూ, ఎండీ సాదిక్, కొమురయ్య, రాహుల్ పాల్గొన్నారు.


ప్రచారం చేస్తున్న విజయరమణారావు

ఉచిత చేప పిల్లల పంపిణీ

నవతెలంగాణ ఓదెల: మండల కేంద్రంలో గురువారం మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఆరు లక్షల ఉచిత చేప పిల్లలను అధికారులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మత్స్యశాఖ జిల్లా అధికారి భాస్కర్ నాయక్ మాట్లాడుతూ మత్స్య శాఖ ఆధ్వర్యంలో ఆరు లక్షల చేప పిల్లలను కొలనూరు, ఓదెల, నాంసాన్ పల్లి, గూడెం, ఇందుర్తి, గుంపుల, కొమిరె గ్రామాల వారికి పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓదెల తహసిల్దార్ యాకన్న, ఎంపీడీవో సత్తయ్య,ఎంపీపీ రేణుకాదేవి,నాయకులు ఆకుల మహేందర్, చిన్నస్వామి తదితరులు పాల్గొన్నారు.


చేప పిల్లల పంపిణీ చేస్తున్న అధికారులు

తెలంగాణ లేబర్ పార్టీ ఎన్నికల ప్రచారం


ప్రచారం నిర్వహిస్తున్న టీఎల్‌పీ నాయకులు

నవతెలంగాణ-గోదావరిఖని టౌన్: తెలంగాణ లేబర్ పార్టీ నిర్వహిస్తున్న ఎన్నికల శంఖారావం ప్రచారంలో భాగంగా గురువారం 3 వరోజు ప్రచారం కొనసాగించింది. గోదావరిఖని బస్టాండ్, ఆర్టీసీ డిపో, బిబికాలనీ, మహాత్మ జ్యోతిరావు పూలే చౌరస్తా, మార్కండేయ కాలనీ, ఇందిరానగర్ తదితర ప్రాంతాలు, షాపింగ్ ఏరియాలలో ప్రచారంనిర్వహించారు. రానున్న ఎన్నికల్లో తనను రామగుండం ప్రజలు ఆశీర్వదించి, గెలిపించాలని ప్రజలను పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు గొర్రె రమేష్ కోరారు. తనను గెలిపిస్తే నియోజకవర్గంను అద్భుతంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు అల్లెపు తిరుపతి, గొర్రె అఖిల్ వర్మ, చెరుకు పైడి, చిట్యాల మోహన్ రెడ్డి, జక్కం కవిత, సరిగంటి ఓదెలు, పొన్నం రజిత, కన్నం భాను చందర్, నూనె కనకలక్ష్మి, పెండ్లి కుమారి, పద్మ, ఎండి.సల్మా, రెహానా బేగం, ఎం.సుగుణ, దంతు రజిత, కె.సాగరిక, లక్ష్మి తదితరులున్నారు.

వాసర హాస్పిటల్‌లో అరుదైన ఆపరేషన్

5కిలోల గడ్డ తొలగింపు


ఆపరేషన్ చేస్తున్న వైద్యులు

నవతెలంగాణ - కరీంనగర్ : నగరంలోని వాసర హాస్పిటల్‌లో గురువారం అరుదైన ఆపరేషన్ నిర్వహించారు. రామడుగు మండలం గోపాలరావుపేటకు చెందిన 70ఏండ్ల వీరమ్మ కడుపులో నుంచి సుమారు 5కిలోల పైన ఉన్న గడ్డను ఆపరేషన్ చేసి తొలగించారు. ఈ సందర్భంగా ప్రముఖ స్త్రీ వైద్య నిపుణురాలు డాక్టర్ జ్యోతి నాగసముద్రం మాట్లాడుతూ.. సాధారణంగా ఒకటి నుంచి రెండు కిలోల వరకు ఉండడమే పెద్ద సమస్యగా ఉంటుందని, అలాంటిది బీపీ షుగర్‌తో బాధపడుతున్న పేషెంట్‌కు 5 కిలోల గడ్డ ఉండడం అతిపెద్ద సమస్య అన్నారు. ఆపరేషన్ చేయడం కూడా క్లిష్టతరమైన పని, ఇలాంటి అరుదైన ఆపరేషన్ విజయవంతంగా చేసినట్టు తెలిపారు. ఈ ఆపరేషన్‌లో జనరల్ సర్జన్ డాక్టర్ అరుణ్ కటారి, గైనకాలజిస్ట్ డాక్టర్ జ్యోతి, అనెస్తీషియన్ డాక్టర్ చంద్రశేఖర్, జనరల్ సర్జన్ డాక్టర్ హర్ష, టెక్నీషియన్స్ పాల్గొన్నారు.

మండలం మార్చాలని ఒద్యారం గ్రామస్తుల దీక్ష



ఒద్యారంలో నిరసన దీక్ష చేపట్టిన గ్రామస్తులు

నవతెలంగాణ - గంగాధర : గంగాధర మండలం ఒద్యారం గ్రామాన్ని కొత్తపల్లి మండలంలో చేర్చాలని డిమాండ్ చేస్తూ ఆ గ్రామస్తులు గురువారం నిరసన దీక్ష చేపట్టారు. ఒద్యారం గ్రామ మండల మార్పు పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఆ గ్రామ కూడలిలో గ్రామస్తులు దీక్ష బూనారు. గంగాధర మండల కేంద్రంలోని ఏ కార్యాలయంలో పని ఉన్న ఒద్యారం గ్రామస్తులు 50కిలో మీటర్ల దూరం తిరిగి వెళ్లాల్సి వస్తుందని, దీంతో ఇబ్బందులు తప్పడంలేదని గ్రామస్తులు వాపోతున్నారు. ఒద్యారం నుండి కరీంనగర్ జిల్లా కేంద్రం మీదుగా గంగాధర మండల కేంద్రానికి వెళ్లడానికి రెండు బస్సులు మార్చాల్సి వస్తుందని, తీర వెళ్లిన దూర భారం పెరిగి ఆలస్యం కావడంతో ఒకటికి నాలుగు సార్లు కార్యాలయాల చుట్టు తిరాల్సి వస్తుందని ఒద్యారం జనం ఆవేదన చెందుతున్నారు. తమ గ్రామాన్ని కరీంనగర్ మండలంలోగాని, ఇటు కొత్తపల్లి మండలంలోగాని చేర్చితే గ్రామస్తులు పడుతున్న ఇబ్బందుతు తప్పుతాయని, ఈ విషయాన్ని పేర్కొంటూ ఎన్నిసార్లు మంత్రులు, ఎమ్మెల్యేలకు వినతిపత్రాలు అందించిన ప్రయోజనం లేకుండా పోతుందని మండల మార్పు పోరాట సమితి సభ్యులు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. మండలం మార్పు చేసే వరకు చేపట్టిన నిరసన దీక్షను విరమించేదిలేదని, మంత్రులు, ఎమ్మెల్యే, అధికారులు ప్రజల ఇబ్బందులు గ్రహించాలని వారు కోరారు.

మృతుల కుటుంబాలకు 'విజేందర్‌రెడ్డి' బాసట

ఐదేండ్లలో 90కుటుంబాలకు ఆర్థిక సాయం


ఆర్థిక సాయం అందిస్తున్న సర్పంచ్ విజేందర్‌రెడ్డి

నవతెలంగాణ - గంగాధర : ఆ గ్రామంలో ఎవరు మరణించినా నేనున్నానంటూ ఆ గ్రామ సర్పంచ్ కంకణాల విజేందర్‌రెడ్డి ఆర్థిక సాయం అందిస్తూ అండగా నిలుస్తున్నారు. ఒకరు కాదు ఇద్దరు కాదు.. ఈ ఐదేండ్ల కాలంలో గ్రామంలో మరణించిన సుమారు 90 కుటుంబాలకు ఆర్థిక సాయం అందించి ఔదార్యాన్ని చాటుకుంటున్న తీరిది. గంగాధర మండలం గట్టుభూత్కూర్ గ్రామంలో మృతుడి కుటుంబానికి రూ.5వేలను అందిస్తూ ఆ గ్రామ సర్పంచ్ కంకణాల విజేందర్‌రెడ్డి అండగా నిలుస్తున్నారు. కొత్త జయపాల్‌రెడ్డి మిత్ర మండలి పక్షాన ఈ సాయం అందిస్తున్నారు.

మరో రెండు కుటుంబాలకు ఆర్థిక సాయం

అనారోగ్యంతో గ్రామంలో ఆత్మహత్యకు పాల్పడిన బొల్లి రమేశ్ కుటుంబానికి గురువారం సర్పంచ్ కంకణాల విజేందర్‌రెడ్డి రూ.5వేల ఆర్థిక సాయం అందించారు. అదేవిధంగా ఇటీవల మరణించిన కాంపెల్లి వెంకయ్య కుటుంబానికి మరో 5వేలను అందించి తన ఔదార్యాని చాటుకున్నారు. తాను సర్పంచ్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన నాటి నుండి నేటి వరకు గ్రామంలో ఎవ్వరు మరణించి తన వంతు సాయంగా కొత్త జయపాల్‌రెడ్డి మిత్ర మండలి పక్షాన రూ. 5 వేల చొప్పున అందిస్తున్నట్లు విజేందర్‌రెడ్డి వివరించారు.

మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం


ఆర్థిక సాయం అందిస్తున్న దీవెన

నవతెలంగాణ - గంగాధర : గంగాధర మండలం కాసారం, గంగాధర గ్రామాల్లో మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే సతీమణి సుంకె దీవెన ఆర్థిక సాయం చేశారు. కాసారం గ్రామంలో దుర్గ పోచయ్య అనారోగ్యంతో, గంగాధరకు చెందిన సంపంగి రాము ట్రాక్టర్ కింద పడి మృతిచెందారు. ఇరువురి కుటుంబాలకు కుటుంబానికి 5 వేల చొప్పున ఆర్థిక సాయం అందించి మృతుల కుటుంబ సభ్యులను దీవెన పరామర్శించారు. ఆమెవెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మేచినేని నవీన్‌రావు, కాసారం సర్పంచ్ వేముల దామోదర్, ఏఎంసీ చైర్మన్ లోకిని ఎల్లయ్య, బీఆర్ఎస్ నాయకులు వేముల అంజి, సముద్రాల అజయ్, మహేందర్ పాల్గొన్నారు.

ఎంఈఓ కార్యాలయం ముందు మధ్యాహ్న భోజన కార్మికుల ధర్నా


ధర్నా నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు

నవతెలంగాణ - శంకరపట్నం : శంకరపట్నం మండల కేంద్రంలో ఎంఈఓ కార్యాలయం ఎదుట మధ్యాహ్న భోజన కార్మికులు 16వ రోజు సమ్మెలో భాగంగా గురువారం ధర్నా నిర్వహించారు. ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి పిట్టల సమ్మయ్య, కార్యదర్శి బొజ్జ సాయిలు, కొండ రజిత హాజరై మాట్లాడారు.. మధ్యాహ్న భోజన కార్మికులు 16 రోజులు నిర్వహించినా కానీ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఇప్పటికైనా, ప్రభుత్వం అసెంబ్లీలో మాట్లాడిన రూ.3వేల వేతనం ఇవ్వాలని, 6నెలల బకాయిలు, పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని, నిత్యవసర వస్తువులు నేరుగా ప్రభుత్వమే సప్లై చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికుల మండల అధ్యక్షురాలు సాహెన బేగం, ఉపాధ్యక్షులు కత్తెరమల్ల పద్మ, హాలియా, స్వరూప, తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎంపీ గడ్డం వెంకటస్వామి జయంతి

నవతెలంగాణ - హుజురాబాద్ : పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సొల్లు బాబు ఆధ్వర్యంలో మాజీ ఎంపీ గడ్డం వెంకటస్వామి జయంతిని నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొల్లూరు కిరణ్, టౌన్ అధ్యక్షురాలు యేముల పుష్పలత, జిల్లా ఉపాధ్యక్షురాలు సుశీల, నాయకులు ఎండి.ఆఫ్సర్, పానుగంటి కిరణ్‌రెడ్డి, రత్నాకర్‌రెడ్డి, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే సీఎం కేసీఆర్ ధ్యేయం

వీణవంక ఎంపీపీ ముసిపట్ల రేణుకాతిరుపతిరెడ్డి


సీసీరోడ్లు, మురుగు కాల్వలను ప్రారంభిస్తున్న ఎంపీపీ ముసిపట్ల రేణుకతిరుపతిరెడ్డి

నవతెలంగాణ - వీణవంక : గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా సీఎం కేసీఆర్ పని చేస్తున్నార ని ఎంపీపీ ముసిపట్ల రేణుకా తిరుపతిరెడ్డి అన్నారు. మండలంలోని రెడ్డిపల్లి గ్రామంలో సుమారు రూ.50లక్షల నిధు లతో నిర్మించిన సీసీ రోడ్లు, మురుగు కాల్వలను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడారు. రానున్న రోజుల్లో పల్లెలు మరింత అభివృద్ధి చెందాలంటో కేసీఆర్ ను మూడో సారి సీఎంగా ఎన్నుకోవాలని, మండల అభివృద్ధికి నిరంతరం పాటు పడుతున్న ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి సహకారంతో గ్రామాభివృద్ధికి కృషి

ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ పాడి కౌశిక్‌రెడ్డి సహకారంతో గ్రామాన్ని మరింత అభివృది చేస్తానని రెడ్డిపల్లి సర్పంచ్ పోతుల నర్సయ్య అన్నారు. రెడ్డిపల్లి గ్రామంతో పాటు అనుబంధ గ్రామాలైన అచ్చంపల్లి, కొత్తపల్లిని ఎమ్మెల్సీ సహకారంతో రూ.50 లక్షల నిధులతో ప్రస్తుతం అభివృద్ధి చేశామన్నారు. మరిన్ని పనులకు నిధులు మంజూరు చేయించేందుకు ప్రణాళికలు ఇప్పటికే చేపట్టామని, మంజూరు రాగానే అభివద్ది పనులు చేపడుతామని చెప్పారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రాయిశెట్టి లతాశ్రీనివాస్, ఎంపీటీసీ ఒడ్డెపల్లి లక్ష్మిభూమయ్య, పీఏసీఎస్ డైరెక్టర్లు చెకబండి శ్రీనివాస్ రెడ్డి, కట్కూరి మధుసూదన్‌రెడ్డి, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు, వార్డు సభ్యులు మాడ రవీందర్ రెడ్డి, చింతల రాజయ్య, అంబాల మధునయ్య, చింతల విజయ రాజు, ఉగ్గి మమతసమ్మయ్య పాల్గొన్నారు.

ఆరు నెలలుగా రైతులకు అందని నష్టపరిహారం

- ఆందోళనలో రైతన్నలు
- 7565 మంది రైతుల పంట నష్టం
- నేడు అన్ని రైతు సంఘాల ఆధ్వర్యంలో రైతు మహా ధర్నా

నవతెలంగాణ - చొప్పదండి : ఆరుగాలం కష్టపడి పంట పండించిన రైతన్నకు పంట చేతికందే సమయంలో వడగండ్ల వర్షం దాటికి పూర్తిగా నష్టపోయారు. ఆరు నెలల కింద రైతుకు కోలుకోలేని విధంగా నష్టపోగా ముఖ్యమంత్రి కేసీఆర్ చొప్పదండి నియోజకవర్గంలోని రామడుగు మండలం లక్ష్మీపూర్‌లో పర్యటించి పరిశీలించారు. ఎకరానికి నష్టపరిహారం పదివేల రూపాయలు అందించాలని అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. నష్టాన్ని అంచనా వేసి నష్టపోయిన పంట పొలాలను సర్వే చేసింది. అధికారులు పంట నష్టాన్ని నివేదికను ప్రభుత్వానికి పంపించారు. ఆరు నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు నష్టపరిహారం అందలేదని రైతన్న చొప్పదండి మండలంలో ఆందోళన చెందుతున్నారు. చొప్పదండి మండలంలో 5666.13 ఎకరాల్లో పంట నష్టం జరిగింది. 7565 మంది రైతులు పంట నష్టపోగా, గత ఆరు నెలల నుండి పరిహారం కోసం రైతులు ఎదురుచూస్తున్నారు. రైతులు కౌలు, పంటకు పెట్టు బడి పెట్టి అప్పులు చేశామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ఏప్రిల్ మాసం పంట నష్టపరిహారం కోసం రైతులు పెద్ద ఎత్తు ఆందోళన, ధర్నా చేపట్టగా అప్పుడు పరిహారం అందిస్తామని తెలుపగా రైతులు ఆశతో ఎదురుచూస్తుండగా ఇప్పటివరకు రాకపోవడంతో మరో మారు రైతులు పరిహారం అందించాలని శుక్రవారం పెద్ద ఎత్తు రైతు మహాధర్నకు చొప్పదండి మండలంలోని రైతు సంఘాల ఆధ్వర్యంలో స్వచ్ఛందగా నిర్వహించనున్నారు.


నేల రాలిన వడ్లగింజలు (ఫైల్)


దెబ్బతిన్న మొక్కజొన్న పంట (ఫైల్)

ఆరు నెలలైనా నష్టపరిహారం అందలే



ఆరు నెలలు అవుతున్నా రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటించిన పంట నష్టపరిహారం ఇప్పటివరకు అందలేదు. కౌలుకు తీసుకొని పంట నష్టపోయి పెట్టుబడి రాక అప్పులయ్యా. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నష్టపరిహారాన్ని అందించాలి.

- నూనె శేఖర్, చొప్పదండి

వడగండ్లతో నష్టపోయిన రైతులకు పరిహారం అందుతుంది



చొప్పదండి మండలంలో మార్చి, ఏప్రిల్ నెలలో కురిసిన వడగండ్ల వానకు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందుతుంది. మార్చి నెలలో పడ్డ వడగండ్ల వర్షానికి నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించారు. ఏప్రిల్ నెలలో కురిసిన వడగండ్ల వర్షానికి నష్టపోయిన రైతులకు పరిహారం త్వరలోనే అందుతుంది.

- వి.వంశీకృష్ణ, మండల వ్యవసాయ అధికారి

ప్రజలతో మమేకమై విధులు నిర్వర్తించాలి

రిటైర్డ్ ఐజీ ఆనంద్ శుక్లా


పోలీస్ అధికారులతో రిటైర్డ్ ఐజీ ఆనంద్ శుక్లా



నవతెలంగాణ - కరీంనగర్ క్రైం : ప్రజలతో మమేకమై అంకితభావం కూడిన సేవలను అందించినప్పుడే మనకు విశిష్టమైన గుర్తింపు వస్తుందని రాజస్థాన్ రాష్ట్ర కాడర్ రిటైర్డ్ ఐజీ ఆనంద్ శుక్లా అన్నారు. గురువారం కరీంనగర్ నగరంలోని హెడ్ క్వార్టర్ కాన్ఫరెన్సు హాల్‌లో జిల్లాలో ఉన్న స్టేషన్ హౌస్ అధికారులు, ఏసీపీలకు ఇన్వెస్టిగేషన్, సాఫ్ట్ స్కిల్స్ ప్రాధాన్యత, యాక్టివ్ లిజనింగ్ వల్ల చేకూరే లాభాలపై ప్రసంగించారు. ప్రధానంగా ఇన్వెస్టిగేషన్‌లో సమస్య ఉత్పన్నం చేసే మూలాలను గుర్తించి అందులో ఫిర్యాదు దారుడు, నేరస్తుని మధ్య ఇతివృత్తం సంధానం చేయడం వల్ల త్వరగా ఫలితాలను పొందవచ్చని, అలాగే సీసీ కెమెరాలు క్రమానుగతంగా అమర్చుకోవడం వాటి అనుసంధానాన్ని విశ్లేషణను కలిగి ఉన్నట్లయితే వేగవంతమైన ఫలితాలు ఉంటాయన్నారు. పర్సనాలిటీ డెవలప్మెంట్‌లో భాగంగా ఫిర్యాదుదారుని సమస్యను మనం పూర్తిగా అర్థం చేసుకొని ఆశించే నాలుగు ముఖ్యమైన అంశాలు సహాయం, గౌరవం, రిసెప్షన్, రెస్పాన్స్, రికవరీను అందించటం వల్ల ఫిర్యాదు దారుడు కోరుకునే అంచనాలు మనం చేరుకోగలమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (అడ్మిన్) సి.రాజు, అడిషనల్ డీసీపీ (ఎల్అండ్ఓ) లక్ష్మినారాయణ, టౌన్ ఏసీపీ జి.నరేందర్, రూరల్ ఏసీపీ తాండ్ర కరుణాకర్‌రావు, హుజురాబాద్ ఏసీపీ జీవన్‌రెడ్డి, సీసీఎస్ ఏసీపీ మాధవి, ఏసీపీ వర్టికల్స్ కాశయ్య, ఏసీపీ, ఏఆర్ సి.ప్రతాప్, జిల్లాలో ఉన్న స్టేషన్ హౌస్ అధికారులు, సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

పట్టుదలతో ఏదైనా సాధించొచ్చు

- ఒకే కుటుంబంలో ఇద్దరికి ఉద్యోగాలు రావడం సంతోషం
- వీణవంక ఎంపీపీ ముసిపట్ల రేణుకాతిరుపతిరెడ్డి


అన్నా చెల్లెల్లను సన్మానిస్తున్న ఎంపీపీ రేణుకా తిరుపతిరెడ్డి, సర్పంచ్ పోతుల నర్సయ్య

నవతెలంగాణ - వీణవంక : పట్టుదలతో ఏదైనా సాధించొచ్చని.. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన రైతు బిడ్డలైన అన్నాచెల్లెల్లు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం సంతోషకరమని ఎంపీపీ ముసిపట్ల రేణుకతిరుపతి రెడ్డి అన్నారు. మండలంలోని రెడ్డిపల్లి గ్రామానికి చెందిన పోతుల చంద్రయ్య-ఇందిర కుమారుడు శ్రావణ్ కేంద్ర ప్రభుత్వ సీఐఎస్ఎఫ్‌లో కానిస్టేబుల్, కుమార్తె నవత రాష్ట్ర ప్రభుత్వం ఎక్సైజ్ శాఖలో కానిస్టేబుల్ ఉద్యోగం సాధించారు. కాగా వారికి రెడ్డిపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో గురువారం సర్పంచ్ పోతుల నర్సయ్య ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ సాధారణ రైతు బిడ్డలైన ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం గర్వకారణమని అన్నారు. వారిని ఆదర్శంగా తీసుకుని పట్టుదలతో చదవాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటనారాయణ, వార్డు సభ్యులు చింతల రాజయ్య, ఉగ్గి మమతసమ్మయ్య, అంబాల మధునయ్య, పీఏసీఎస్ డైరెక్టర్ చెకబండి శ్రీనివాస్‌రెడ్డి, కారోబార్ పోతుల నారాయణ, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు ఇట్టవేన రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకులు పరేషాన్ అవుతున్నారు

ప్రజామిత్ర అధ్యక్షుడు కొరివి వేణుగోపాల్



నవతెలంగాణ - కరీంనగర్ : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ 6 గ్యారంటీలను ప్రకటించడంతో బీఆర్ఎస్ నాయకులు పరేషాన్ అవుతున్నారని ప్రజామిత్ర ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడు కొరివి వేణుగోపాల్ అన్నారు. గురువారం ఆయన నివాసంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. కాంగ్రెస్ 6 గ్యారంటీలో ముఖ్యంగా రైతుబంధువు కింద రైతులకు, కౌలు రైతులకు రూ.15వేలు, రైతు కూలీలకు 12వేలు ఇస్తామని ప్రకటించడంతో బీఆర్ఎస్ నాయకులు కేటీఆర్, హరీశ్‌రావు నోటికి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నిలబెట్టుకున్నట్లు కనబడుతుంది అన్నారు. కానీ బీజేపీ, బీఆర్ఎస్ ఇచ్చిన ఎన్నికల హామీలను నిలబెట్టుకున్నట్లు కనబడడం లేదన్నారు.

విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ

నవతెలంగాణ - శంకరపట్నం : శంకరపట్నం మండలం రాజపూర్, తాడికల్ ప్రాథమిక 40మంది విద్యార్థులకు పాఠశాలలో విద్యార్థులకు గురువారం యూత్ సభ్యులైన హన్మండ్ల సాయిచరన్, దుస్స సాగర్, ఎ.అన్నపూర్ణ మధ్యాహ్న భోజన ప్లేట్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం శ్రీనూతి సత్యనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గ్యారేజీ సిబ్బందికి శిక్షణా తరగతులు ప్రారంభం


ప్రారంభిస్తున్న కరీంనగర్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్

నవతెలంగాణ - కరీంనగర్ : కరీంనగర్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ బస్‌స్టేషన్ ఆవరణలోని సమావేశ మందిరంలో టీఎస్ఆర్టీసీ ఏప్రిల్ నుంచి అక్టోబర్ 2023 ట్రెనింగ్ చాలెంజ్‌లో భాగంగా గ్యారేజీ సిబ్బందికి శిక్షణా శిబిరాన్ని కరీంనగర్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సి.వినోద్ కుమార్, కరీంనగర్ రీజనల్ మేనేజర్ ఎన్.సుచరితతో కలిసి ప్రారంభించారు. ఈ నెల 13వ తేదీ వరకు ప్రతిరోజు 60మంది గ్యారేజీ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ రీజనల్ మేనేజర్ (మెకానికల్) కె.సత్యనారాయణ, డిపో మేనేజర్లు కరీంనగర్-1, కరీంనగర్-2 ఎల్.మల్లేశం, వి.మల్లయ్య, పర్సనల్ ఆఫీసర్ ఎం.చంద్రయ్య, డిపో సూపర్‌వైజర్లు కవిత, వీరస్వామి, తిరుపతి, డిప్యూటీ రీజనల్ మేనేజర్ (మెకానికల్), కరీంనగర్ కార్యాలయ మెకానికల్ సూపర్‌వైజర్ రవి కుమార్ పాల్గొన్నారు.

అల్ఫోర్స్‌లో బతుకమ్మ సంబరాలు




బతుకమ్మ వేడుకలో విద్యార్థులతో నరేందర్ రెడ్డి

నవతెలంగాణ - కరీంనగర్ : తెలంగాణ రాష్ట్రంలో బతుకమ్మ పండుగకు ప్రత్యేకత ఉందని, ఆడపడుచులకు గొప్ప పండుగ అని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి అన్నారు. గురువారం స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్నెక్స్ట్ అల్ఫోర్స్ బతుకమ్మ కార్నివల్ కార్యక్రమంలో దుర్గామాత విగ్రహానికి పూజా కార్యక్రమం చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా పాఠశాలలో బతుకమ్మ వేడుకలను సాంప్రదాయ పద్ధతిలో గొప్పగా నిర్వహిస్తున్నట్టు చెప్పారు. సుమారు 150 మంది విద్యార్థినులు సాంప్రదాయ దుస్తుల్లో విచ్చేసి పాఠశాలలో పండుగ వాతావరణాన్ని రెట్టింపు చేశారు. సుమారు 300 పైగా బతుకమ్మలను విద్యార్థులు వివిధ రూపాల్లో తయారుచేసి వారి ఆనందాన్ని కోలాట ద్వారా ప్రదర్శించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బతుకమ్మ చీరలు పంపిణీ


బతుకమ్మ చీరెను అందజేస్తున్న ఎంపీపీ రేణుకతిరుపతిరెడ్డి

నవతెలంగాణ - వీణవంక : మండలంలోని రెడ్డిపల్లి గ్రామంలో సర్పంచ్ పోతుల నర్సయ్య అధ్యక్షతన రాష్ట్ర ప్రభుత్వం దసరా సందర్భంగా అందజేస్తున్న బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని వీణవంక ఎంపీపీ ముసిపట్ల రేణుకతిరుపతిరెడ్డి గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో తహసీల్దార్ తిరుమల్‌రావు, ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీటీసీ ఒడ్డెపల్లి లక్ష్మీభూమయ్య, ప్యాక్స్ డైరెక్టర్ చెకబండి శ్రీనివాస్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి వెంకటనారాయణ, తదితరులు పాల్గొన్నారు.


చీరలు పంపిణీ చేస్తున్న దేవేందర్ రెడ్డి

నవతెలంగాణ - తిమ్మాపూర్ : మండలంలోని నుస్తులాపూర్ గ్రామంలో మహిళలకు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కేతిరెడ్డి దేవేందర్‌రెడ్డి బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రావుల రమేష్, ఉపసర్పంచ్ బేటి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిటిసి కొత్త తిరుపతిరెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ పాశం అశోక్‌రెడ్డి, వంగాల శ్రీనివాస్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

శ్రీ కృష్ణ దేవాలయం శంకుస్థాపనకు అధిక సంఖ్యలో తరలిరావాలి

నవతెలంగాణ - వీణవంక : కరీంనగర్‌లో ఈ నెల 7న నిర్మించే శ్రీ కృష్ణ దేవాలయం శంకుస్థాపనకు యాదవులు అధిక సంఖ్యలో తరలిరావాలని అఖిల భారత యాదవ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన రవియాదవ్ యాదవ్ కోరారు. మండల కేంద్రంలోని బీరన్న ఆలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. శ్రీకృష్ణ దేవాలయ నిర్మాణానికి స్థలం కేటాయించిన మంత్రి గంగుల కమలాకర్, రాష్ట్ర ప్రణాళిక సంఘం అధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్, సుడా చైర్మన్ జివి.రామకృష్ణారావుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రవి యాదవ్, నాయకులు గడ్డి రాములు, మర్రి స్వామి, ఇట్టవేన రాజయ్య యాదవ్, రంజిత్, శ్రీనివాస్, కుమార్, రాజ్ కుమార్, రవీందర్, రమేష్, శివకుమార్ పాల్గొన్నారు.

అఖిలభారత యాదవ మహాసభ మండల అధ్యక్షుడిగా మర్రి స్వామి


స్వామి యాదవ్ కు నియామక పత్రం అందజేస్తున్న రవియాదవ్

నవతెలంగాణ - వీణవంక : మండలంలోని కోర్కల్ గ్రామానికి చెందిన మర్రి స్వామియాదవ్‌ను అఖిలభారత యాదవ మహాసభ మండల అధ్యక్షుడిగా నియమిస్తూ ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు నాగారపు సత్యనారాయణ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి నన్నే బోయిన రవి యాదవ్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆ ఉత్తర్వులను మండల కేంద్రంలోని బీరన్న ఆలయం ఆవరణలో మర్రి స్వామి యాదవ్ కు ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అందజేశారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

పాఠశాలకు ప్రాజెక్టర్, సౌండ్ బాక్స్ అందజేత


ప్రాజెక్టర్ వద్ద దాతలు ఉపాధ్యాయులు

నవతెలంగాణ - గన్నేరువరం : మండలంలోని చీమలకుంటపల్లి ప్రాథమిక పాఠశాలకు గురువారం అదే గ్రామానికి చెందిన దానబోయిన రామయ్య (సైంటిస్ట్) రూ. 25,800 విలువ గల ప్రొజెక్టర్, సౌండ్ బాక్సును బహూకరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కర్ర రేఖ, ఉపసర్పంచ్ జంగిటి ప్రకాశ్, దానబోయిన లక్ష్మయ్య, బామండ్ల రవీందర్, కుసుంబ నవీన, పంచాయతీ కార్యదర్శి అజయ్, హెడ్ మాస్టర్ చంద్రశేఖర్, ఎస్ఎంసి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు ఫార్మసీ విద్య తోడ్పాటు

శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ ముద్దసాని రమేష్‌రెడ్డి


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ముద్దసాని రమేష్ రెడ్డి

నవతెలంగాణ - తిమ్మాపూర్ : విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు ఫార్మసీ విద్య తోడ్పాటు అందిస్తుందని శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ ముద్దసాని రమేష్‌రెడ్డి అన్నారు. మండలంలోని శ్రీ చైతన్య ఫార్మసీ కళాశాలలో బీ ఫార్మసీ, ఫార్మ్-డి విద్యార్థులకు గురువారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడారు. ఫార్మసీలో విద్యనుభ్యసించిన తమ విద్యార్థులు ఉన్నత శిఖరాలను అందుకున్నారని, ఫార్మసీరంగంలో విద్యను అభ్యసించాల్సిన అవసరాన్ని, ఆవశ్యకతను వివరించారు. ఫార్మసీ రంగంలో వస్తున్న నూతన మార్పులను వివరించారు. విద్యార్థులందరూ క్రమశిక్షణ, పట్టుదలతో విద్యను అభ్యసించి తల్లిదండ్రులకు, కళాశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ నరేందర్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రామనర్సింహారెడ్డి, ప్రొఫెసర్ డాక్టర్ అప్పారావు, విభాగాధిపతులు డాక్టర్ చంద్రమౌళి, డాక్టర్ రవీందర్, రాంప్రసాద్, అధ్యాపకులు పాల్గొన్నారు.

అల్వాల మల్లేశం మృతి దళితులకు తీరని లోటు


నివాళులర్పిస్తున్న దళిత సంఘాల నాయకులు

నవతెలంగాణ - తిమ్మాపూర్ : మండలంలోని రామకృష్ణకాలనీకి చెందిన అంబేద్కర్ సంఘ నాయకుడు, దళిత సంఘాల నేత అల్వాల మల్లేశం మృతి దళితులకు, దళిత సంఘాలకు తీరని లోటని సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షుడు బోయిని కొమురయ్య, మాతంగి శంకర్, పారునంది జలపతి అన్నారు. అనారోగ్యంతో గురువారం అల్వాల మల్లేశం మృతిచెందగా మండలంలోని ఆయా గ్రామాల సర్పంచులు, దళిత సంఘాల, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ఆయన అంత్యక్రియలో పాల్గొన్నారు.

జిమ్ సెంటర్ ప్రారంభం


జిమ్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న సిఐ ఇంద్రసేనారెడ్డి

నవతెలంగాణ - తిమ్మాపూర్ : తిమ్మాపూర్ మండల కేంద్రంలోని రాజీవ్ రహదారి పక్కన ఏర్పాటుచేసిన నూతన జిమ్ సెంటర్‌ను సీఐ ఇంద్రసేనారెడ్డి, మానకొండూరు సీఐ రాజ్ కుమార్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కేతిరెడ్డి దేవేందర్‌రెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఎల్ఎండి ఎస్సై ప్రమోద్ రెడ్డి, సిబ్బంది, జిమ్ యజమాన్యం పాల్గొన్నారు.

అల్గునూర్‌లో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన


అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ - తిమ్మాపూర్ : తిమ్మాపూర్ మండలం అల్గునూర్‌లోని 8వ డివిజన్‌లో పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మెన్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ శంకుస్థాపనలు చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సల్ల శారదరవీందర్, పోరండ్ల సహకార సంఘం చైర్మన్ సింగిరెడ్డి స్వామిరెడ్డి, డివిజన్ అధ్యక్షుడు జాప శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు సల్ల మహేందర్, చిందం కిష్టయ్య, సిరిసిల్ల అంజయ్య, సిల్ల పరశురాములు పాల్గొన్నారు.

ఎన్నికలకు రెడీ...

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గడువులోగా రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలను పారదర్శకంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్టు కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ రాజీవ్ కుమార్ తెలిపారు. ఎన్నికల సన్నాహాలను పరిశీలించేందుకు రాష్ట్రానికి వచ్చిన సీఈసీ బృందం రెండు రోజులుగా చేసిన కసరత్తును రాజీవ్ కుమార్ గురువారం హైదరాబాద్‌లో మీడియాకు వెల్లడించారు. ఓటర్లందరూ తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు కేంద్ర ఎన్నికల సంఘం సర్వం సిద్ధం చేస్తున్నదని చెప్పారు. మూడు రోజులుగా రాష్ట్రంలోని రాజకీయ పార్టీలు, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలు, జిల్లా ఎన్నికల అధికారులు, ఎస్పీలు, పోలీస్ కమిషనర్లు, సీఎస్, డీజీపీలతో సమావేశమై అన్ని అంశాలను చర్చించినట్టు తెలిపారు. నగదు, మద్యం పంపిణీని కట్టడి చేయాలనీ, ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఖర్చు పెంచాలనీ, ఓటరు స్లిప్పుల పంపిణీ, బోగస్ ఓట్ల తొలగింపు, ఓటర్ కార్డుకు ఆధార్ లింకు చేయాలని రాజకీయ పార్టీలు తమ దృష్టికి తీసుకువచ్చాయని సీఈసీ చెప్పారు. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకుని అధికారులు, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలకు స్పష్టమైన ఆదేశాలిచ్చినట్టు చెప్పారు. ప్రతి వారం విధిగా నివేదికను ఈసీకి అందజేయాలని ఏజెన్సీలను ఆదేశించామనీ, నగదు జమ, ఉపసంహరణలపై ఆర్బీఐ, ఎస్ఎల్బీసీ, ఇతర సంస్థల నిఘా ఉంటుందని అన్నారు. రాష్ట్రంలో 22 లక్షలకు పైగా ఓట్లను తొలగించామని పేర్కొన్నారు. కొత్తగా 8.11 లక్షల మంది యువ ఓటర్లు ఈ ఎన్నికల్లో తొలిసారి ఓటు హక్కు వినియోగించుకుంటున్నారని చెప్పారు. తెలంగాణలో స్త్రీ, పురుష ఓటర్ల సంఖ్య ఇంచుమించు సమానంగా ఉండటం సంతోషించదగ్గ విషయమని ఆయన అన్నారు. మద్యం, డబ్బు కట్టడికి హైటెక్నాలజీని వినియోగించనున్నట్టు తెలిపారు.

ఈసారి తొలిసారిగా అసెంబ్లీ ఎన్నికల్లో వృద్ధులు, వికలాంగులు ఇంటి నుంచే ఓటు హక్కు వినియోగించుకునే సౌకర్యం కల్పిస్తున్నామని సీఈసీ వెల్లడించారు. రాష్ట్రంలో 80 ఏండ్లకు పైబడిన 4.43 లక్షల మంది సీనియర్ సిటీజన్లకు, 5 లక్షల మంది వికలాంగ ఓటర్లకు దీని వల్ల ప్రయోజనం చేకూరుతుందన్నారు. అయితే నోటిఫికేషన్ వచ్చిన ఐదు రోజుల్లో ఫాం 12డి ద్వారా దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 35,356 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామనీ, 27,798 కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో కనీస సౌకర్యాలు కల్పిస్తున్నట్టు పేర్కొన్నారు. ఎన్నికలను నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు సీ విజిల్ మొబైల్ యాప్‌ను వినియోగించాలనీ, ఎన్నికల అక్రమాలను యాప్‌లో పొందుపరిస్తే గంటన్నరలోగా అధికారులు చర్యలు తీసుకుంటారన్నారు. ఓటర్లు తమ వివరాలను ఓటర్ హెల్ప్‌లైన్ యాప్ ద్వారా తెలుసుకునే అవకాశముందన్నారు. ఆన్‌లైన్‌లో నామినేషన్ల దాఖలుకు సువిధ పోర్టల్ అందుబాటులో ఉందని చెప్పారు. రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన గిరిజన తెగలైన చెంచు, కోలం, తోటి, కొండారెడ్డి జాతుల్లో అర్హులైన అందరికీ ఓటు హక్కు ఉందనీ, ఈ ఎన్నికల్లో 39,186 మంది ఓటు హక్కును వినియోగించుకోనున్నారని వివరించారు. రాష్ట్ర సరిహద్దుల్లో గట్టి నిఘా ఏర్పాటు చేశామనీ, పోలీస్, రోడ్ ట్రాన్స్‌పోర్ట్, కమర్షియల్ ట్యాక్స్, ఎక్సైజ్, ఫారెస్ట్ శాఖలకు సంబంధించి 146 చెక్ పోస్టులను ఏర్పాటు చేసినట్టు వివరించారు. పట్టణాల్లో ఓటింగ్ శాతం పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని సీఈసీ రాజీవ్ కుమార్ తెలిపారు. ప్రజాస్వామ్య ఓట్ల పండుగలో భాగస్వామ్యమయ్యేందుకు ఓటర్లందరూ ఉత్సాహం చూపాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో కేంద్ర ఎన్నికల కమిషనర్లు అనూప్ చంద్ర పాండే, అరుణ్ గోయల్, రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్‌రాజ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుకు రిమాండ్ పొడిగింపు

- సెంట్రల్ జైలు నుంచి వీడియోకాన్ఫరెన్స్ ద్వారా కోర్టుకు హాజరు

రాజమహేంద్రవరం: స్కిల్ స్కామ్‌లో నిందితునిగా ఉన్న టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడుకు ఏసీబీ కోర్టు ఈ నెల 19 వరకూ రిమాండ్‌ను పొడిగించింది. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలోని సెంట్రల్ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న ఆయన్ని గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కోర్టు ఎదుట హాజరుపర్చారు. చంద్రబాబు తరపున సీనియర్ లాయర్ ప్రమోద్ కుమార్ దూబె వాదనలు వినిపించారు.సాంకేతికంగా చంద్రబాబుకు ఈ కేసుతో ఎటువంటి సంబంధమూ లేదని వివరించారు. స్కిల్ కార్పొరేషన్‌కు ఇచ్చిన బ్యాంకు గ్యారంటీలు ఏమిటని? న్యాయమూర్తి ప్రశ్నించారు. స్కిల్ ప్రాజెక్టు ఆమోదం తెలపడంతోనే సీఎంగా చంద్రబాబు పాత్ర పూర్తయిందని దూబె సమాధానం ఇచ్చారు. సీమెన్స్‌తో ఒప్పందం చేసుకుంది స్కిల్ కార్పొరేషనే తప్ప ప్రభుత్వం కాదని, స్కిల్ కార్పొరేషన్, సీమెన్స్ ఇండియా, డిజైన్ టెక్ సంస్థల మధ్య ఒప్పందం కుదిరిందని, అక్కడ అవినీతి అక్రమాలు జరిగితే చంద్రబాబుకు సంబంధం ఎలా ఉంటుదని న్యాయవాది ప్రమోద్‌కుమార్ దూబె ప్రశ్నించారు. ప్రభుత్వ అడ్వకేట్ జనరల్ సీఐడీ తరపున వాదనలు వినిపించారు. స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లో జరిగిన అక్రమాలకు సంబంధించి కీలక డాక్యుమెంట్లను కోర్టుకు సమర్పించారు. డొల్ల కంపెనీల నుంచి నిధులు నేరుగా టీడీపీ ఖాతాలోకి వచ్చాయన్న ఆధారాలను వివరించారు. రూ.27 కోట్లు మళ్లించిన బ్యాంకు ఖాతాల డాక్యుమెంట్లని ఏసీబీ కోర్టుకు సమర్పించారు. దీనికి సంబంధించిన ఆడిటర్ ఈ నెల 10న విచారణకు హాజరవుతున్నట్టు తెలిపారు. స్కిల్ కుంభకోణంలోచంద్రబాబు పాత్రపై ఆధారాలున్నాయని, కస్టడీకి ఇస్తే కేసుకు సంబంధించి లోతైన విచారణ జరుగుతుందని కోరారు. బెయిల్ మంజూరు చేయొద్దని అదనపు అడ్వకేట్ జనరల్ కోర్టును కోరారు. ఈ నేపథ్యంలో న్యాయమూర్తి రిమాండ్‌ను పొడిగిస్తూ ఆదేశాలు జారీ చేశారు.

క్రికెట్ వరల్డ్ కప్ మ్యాచ్‌లకు భారీ బందోబస్తు

- తప్పు చేస్తే డిపార్టుమెంట్ అని కూడా చూడం : రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్

నవతెలంగాణ-సిటీబ్యూరో

వన్డే వరల్డ్ కప్ క్రికెట్ మ్యాచ్‌లకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేస్తున్నామని రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్ తెలిపారు. దేశంలో క్రికెట్ వరల్డ్ కప్ మ్యాచ్‌లు ప్రారంభమైన సంగతి తెలిసిందే. అందులో భాగంగా హైదరాబాద్ ఉప్పల్ రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ క్రికెట్ సేడియంలో ఈ నెల 6 నుంచి 10 వరకు మూడు మ్యాచ్‌లు జరగనున్నాయి. శుక్రవారం నెదర్లాండ్స్, పాకిస్థాన్ జట్ల మధ్య మ్యాచ్ జరగనున్న నేపథ్యంలో గురువారం ఉప్పల్ స్టేడియాన్ని సీపీ పరిశీలించారు. అనంతరం డీసీపీలు శ్రీబాలా, బాల స్వామీ, జానకి దరావత్, ఏసీపీ శ్రీనివాస్, సీఐ గోవింద్‌రెడ్డితో కలిసి మీడియా సమావేశంలో సీపీ భద్రత వివరాలను వెల్లడించారు. స్టేడియం సిట్టింగ్ కెపాసిటీ 39 వేలు ఉంటుందని, స్టేడియం లోపల పరిసరాలలో 360 సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్టు చెప్పారు. స్టేడియం లోపల ప్రత్యేక కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. దాదాపు 1200 మంది పోలీసులు బందోబస్తులో ఉంటారన్నారు. క్రికెట్ చూడటానికి నగరంతోపాటు దేశవిదేశాల నుంచి ప్రేక్షకులు, అభిమానులు వస్తారని, ఇతరులకు ఇబ్బందులు తలెత్తకుండా వ్యవహరించాలన్నారు. ఒకరిని కించ పరిచే విధంగా నినాదాలు చేయొద్దని సూచించారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని ప్రతి ఒక్కరి కదలికల పైనా నిఘా ఉంటుందన్నారు. పోలీస్ శాఖతోపాటు ఏ డిపార్టుమెంట్ వారు తప్పుచేసినా కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు. ఉదయం 11 గంటలకు ప్రేక్షకులను గ్రౌండ్‌లోకి అనుమతిస్తామని, 2 గంటలకు మ్యాచ్ ప్రారంభమవుతుందన్నారు. గ్రౌండ్‌కి వచ్చిన ప్రతి ఒక్కరూ కవర్ అయ్యేలా సీసీ కెమెరాలు పెట్టామని, కంట్రోల్ రూమ్ ద్వారా సెక్యూరిటీని మానిటరింగ్ చేస్తామన్నారు. ప్రత్యేకంగా పార్కింగ్ ప్రాంతాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు చేశామన్నారు. మ్యాచ్ అయిపోయిన తర్వాత అందరూ ఒకేసారి బయటకి వెళ్లకుండా మెల్లగా వెళ్లాలని కోరారు.

షీ బృందాలు, మఫ్టీలో పోలీసుల నిఘా

స్టేడియంలో పోకిరీల ఆగడాలను అరికట్టేందుకు షీ బృందాలు, మఫ్టీలో పోలీసులను ఉపయోగిస్తున్నట్టు తెలిపారు. స్టేడియం లోపలా బయటా మఫ్టీలో ఉండి పరిస్థితిని ఎప్పటికప్పుడూ పర్యవేక్షిస్తారన్నారు. బ్లాక్ టికెట్స్ అమ్మే వారిపై ప్రత్యేక నిఘా పెట్టామన్నారు.

పలు వస్తువులపై నిషేధం

నిషేధిత వస్తువులు తీసుకురావద్దని క్రికెట్ అభిమానులకు సీపీ సూచించారు. హెల్మెట్, పవర్ బ్యాంక్, సిగరెట్లు, మద్యం, తినే పదార్థాలు బయట నుంచి నీళ్ల డబ్బాలను అనుమతించబోమని చెప్పారు. ముఖ్యంగా స్టేడియానికి వచ్చేవారు టిఫిన్ బాక్స్‌లను తీసుకుని రావడాన్ని నిషేధించారు. వాటితోపాటు ల్యాప్‌టాప్‌లు, కెమెరాలు, మ్యాచెస్‌బాక్స్‌లు, బ్యాటరీలు, బైనాకూలర్స్, బ్యాగ్స్, బ్యానర్స్, లైటర్స్, కాయిన్స్, సీతల పానియాలు, ఎలక్ట్రానిక్ వస్తువులు, ప్లాస్టిక్ వస్తువులు, పెన్స్, ఇయర్‌ఫోన్లు తీసుకొని రావడం నిషేధమని సీపీ తెలిపారు.

దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ



(మొదటిపేజీ తరువాయి)

అప్రకటిత ఎమర్జెన్సీని అమలు చేస్తూ మీడియా మీద, పౌర సంస్థల మీద ఉక్కుపాదం మోపడమేంటని ప్రశ్నించారు. న్యూస్‌క్లిక్ పోర్టల్ కార్యాలయంపై, అందులో పని చేస్తున్న 47 మంది జర్నలిస్టులపై ఢిల్లీ పోలీసులు దాడులకు పాల్పడిన తీరు దిగ్భ్రాంతి కలిగిస్తున్నదన్నారు. ఎందుకు సోదాలు జరుపుతున్నారో, ఎందుకు అరెస్టులు చేస్తున్నారో తెలపకుండా చీకటి రోజులను గుర్తు చేసేలా ఢిల్లీ స్పెషల్ బ్రాంచ్ పోలీసులు వ్యవహరించారని విమర్శించారు. కఠినమైన ఉపా చట్టం కింద కేసులు నమోదు చేస్తున్నామని చెప్తున్న పోలీసులు ముందుగా ఎఫ్ఐఆర్ ఎందుకు దాఖలు చేయడం లేదో చెప్పడంలేదని ప్రశ్నించారు. చైనా పెట్టుబడులను బూచిగా చూపి ప్రజాస్వామ్యాన్ని హరించాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కారణం చెప్పకుండా అరెస్టు చేయడం ప్రాథమిక హక్కుకు భంగం కలిగించడమేనన్నారు. ఇందిరా గాంధీ హయాంలో 1975లో ప్రకటిత ఎమర్జెన్సీ అమలు కాగా నేడు నరేంద్ర మోడీ పాలనలో అప్రకటిత ఎమర్జెన్సీని అమలు చేస్తూ ప్రజాస్వామ్య సంస్థలను నిర్వీర్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ దేశంలో కొనసాగుతున్న నిర్బంధకాండ ప్రమాదకర పరిస్థితులను సూచిస్తోందని వ్యాఖ్యానించారు. స్వేచ్ఛ లేని బతుకు అర్ధరహితమన్నారు. దాన్ని కాపాడాల్సిన ప్రభుత్వం అందుకు విరుద్ధంగా వ్యవహరించడం దురదృష్టకరమన్నారు. సీనియర్ సంపాదకులు కె రామచంద్రమూర్తి, ఆంధ్రజ్యోతి సంపాదకులు కే. శ్రీనివాస్‌లు మాట్లాడుతూ మీడియా స్వేచ్ఛ, భావ ప్రకటన స్వాతంత్ర్యంపై జరుగుతున్న దాడులను ప్రతిఘటించడానికి జర్నలిస్టులంతా సమైక్య పోరాటం సాగించాల్సిన అవసరం ఆసన్నమైందని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్, ఐఏఎస్ మాజీ అధికారి ఆకునూరి మురళి, టీజేఎస్ అధ్యక్షులు కోదండరాం, విశాలాంధ్ర సంపాదకులు ఆర్.వి.రామారావు, సియాసత్ సంపాదకులు అమీర్ అలీ ఖాన్, సీనియర్ జర్నలిస్టులు కట్టా శేఖర్ రెడ్డి, వీక్షణం వేణు, పాశం యాదగిరి, గాయకులు జయరాజ్, సామాజిక నిపుణులు రమా మేల్కొటే, సజయ, ఉమెన్ అండ్ ట్రాన్స్ జెండర్ జేఏసీ ఇంచార్జి సంధ్య, ఓపీడీఆర్ నేత జయ వింధ్యాల, మానవ హక్కుల వేదిక నాయకులు జీవన్‌కుమార్, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నగునూరి శేఖర్, కే.విరాహత్ అలీ, ఐజేయూ కార్యదర్శి వై.నరేందర్ రెడ్డి, చిన్న, మధ్యతరహా పత్రికలు మరియు మేగజైన్స్ అసోసియేషన్ అధ్యక్షులు యూసుఫ్ బాబు, తెలంగాణ ఫోటో జర్నలిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గంగాధర్, కేఎస్. హరి, హైదరాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేణుగోపాల్ నాయుడు, సీపీఐ(ఎంఎల్ న్యూడెమొక్రసీ) నేత గోవర్ధన్‌తోపాటు 300 మంది జర్నలిస్టులు, సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు.

జర్నలిస్టుల అరెస్టులపై ఐక్యరాజ్యసమితి ఆందోళన

అరెస్టులు, నిర్బంధాలు, ఆస్తుల జప్తు నివేదికలతో తమ కార్యాలయం ఆందోళన చెందుతోందని తెలిపింది.పత్రికా స్వేచ్ఛకు సంబంధించి తదేశంలో జరుగుతున్న అశుభ పరిణామాలపై స్పందిస్తూ, జర్నలిస్టుల భావ ప్రకటనా స్వేచ్ఛను గౌరవించాలని, వారికి బహిరంగ చర్చ, భావ ప్రకటనకు అవకాశం కల్పించాలని తెలిపింది. జర్నలిస్టులపై దారుణమైన దాడి జరిగినట్లు కనిపిస్తోంది. న్యూస్‌క్లిక్ ఆన్‌లైన్ న్యూస్ పోర్టల్ వ్యవస్థాపకుడు ప్రబీర్ పుర్కాయస్థ, హెచ్ఆర్ డిపార్ట్‌మెంట్ అమిత్ చక్రవర్తి, ఉగ్రవాద నిరోధక చట్టం చట్టవిరుద్ధ కార్యకలాపాల (నివారణ) చట్టం (యూఏపీఏ) కింద నిర్బంధించబడ్డారని తెలిపింది.

న్యూస్‌క్లిక్‌లో పని చేస్తున్న అనేక మంది జర్నలిస్టులను నిర్బంధించడం ప్రజాస్వామ్య విలువలను స్వీకరించే దేశాలలో దిగ్భ్రాంతిని కలిగించిందని జెనీవాలోని ఐక్యరాజ్య సమితి మానవ హక్కుల కమిషనర్ మీడియా విశ్లేషకుడు తెలిపారు. "ఈ సమయంలో పోలీసులు డజన్ల కొద్దీ జర్నలిస్టుల ఎలక్ట్రానిక్ పరికరాలను, ల్యాప్‌టాప్‌లు, టెలిఫోన్‌లను స్వాధీనం చేసుకోవడం భారతదేశంలో సర్వ సాధారణంగా అనిపించింది. పైగా, జర్నలిస్టులను టెర్రరిస్టులుగా పరిగణించడం వంటి ఆరోపించిన క్రూరమైన యూఏపీఏ కింద వారిపై అభియోగాలు మోపడం. "ప్రజాస్వామ్య తల్లి" అని గర్వించుకునే భారతదేశానికి శ్రేయస్కరం కాదు" అని విశ్లేషకులు అన్నారు.మానవ హక్కుల కమీషనర్ కార్యాలయంలోని ప్రతినిధి స్పందిస్తూ "భారతదేశంలో ప్రత్యేకించి స్వతంత్ర జర్నలిస్టులు, కార్యకర్తల కోసం స్పేస్ కుదించబడటం గురించి మేము గతంలో ఆందోళన వ్యక్తం చేసాము. గత రెండు రోజులుగా జరిగిన సంఘటనలు మరింత ఊతమిచ్చాయి" అని అన్నారు. "మరింత కలవర పెట్టే విషయం ఏమిటంటే, టార్గెట్‌కు గురైన వారిలో న్యూస్‌క్లిక్‌తో సంబంధం ఉన్న రచయితలు, జర్నలిస్టులు, వ్యంగ్య వాదులు, చరిత్రకారులు, శాస్త్రవేత్తలు ఉన్నారు. మొత్తం మీద, దాడిలో భాగంగా ఢిల్లీ పోలీసుల ప్రత్యేక విభాగం 40 మందికి పైగా వ్యక్తులను విచారించింది" అని తెలిపారు. గత పదేళ్లలో, ప్రపంచ పత్రికా స్వేచ్ఛ సూచిక ర్యాంకింగ్స్‌లో భారతదేశం 161వ స్థానానికి పడిపోయింది. అంచనా వేయబడిన 180 దేశాలలో దిగువ ఇరవైలో ఉంది.

ప్రజాస్వామ్యంపై దాడి

పేర్కొన్నారు. ధైర్య సాహసాలతో పనిచేసే జర్నలిస్టుల గొంతు నులిమివేసేందుకు ఒళ్ళు గగుర్పొడిచే రీతిలో ప్రభుత్వం ఈ రీతిన దాడులకు పాల్పడిందని వారు విమర్శించారు. ప్రజాస్వామ్యంలో విమర్శ అనేది చాలా అవసరమైనది. ఆ విమర్శకుల నోళ్ళు మూయించడానికి చేసే ఏ ప్రయత్నమైనా అది భారతదేశ ప్రజాస్వామ్య స్ఫూర్తిపైనే దాడి చేయడమేనని వారు పేర్కొన్నారు. ఈ నెల 3న న్యూస్‌క్లిక్‌లో పనిచేసే దాదాపు 46మంది ఇండ్లపై ఢిల్లీ పోలీసులు దాడి చేశారు. వీరిలో చాలామందిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిసిందని, వారిలో చాలామంది ఫోన్లు, ల్యాప్‌టాప్‌లను కూడా స్వాధీనం చేసుకున్నారని ఆ ప్రకటన పేర్కొంది. ఇది వారి గోప్యతా హక్కును ఉల్లంఘించడమే కాకుండా, కోర్టు ఆదేశాలు లేకుండా వారి ఎలక్ట్రానిక్ పరికరాలను స్వాధీనం చేసుకోవడం అక్రమమని వారు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. యుఎపిఎ కింద గతంలో ఇలా అదుపులోకి తీసుకున్నవారి ఫోన్లలో, ల్యాప్‌టాప్‌ల్లో దురుద్దేశపూరితంగా కొన్ని సాక్ష్యాధారాలను ప్రవేశపెట్టిన వార్తలు విన్నామని, తాజా కేసులో న్యూస్ క్లిక్ జర్నలిస్టులపై కూడా ఇటువంటి ప్రయత్నాలు జరిగే అవకాశాలు వున్నాయని ఆందోళన చెందుతున్నామని వారు పేర్కొన్నారు. ఈ రకంగా న్యూస్‌క్లిక్ జర్నలిస్టులు, కంట్రిబ్యూటర్లపై జరిగే వేధింపులకు వ్యతిరేకంగా గళం వినిపించాల్సిందిగా ప్రజలను కోరారు. ఈ తరుణంలో జర్నలిజంలో న్యూస్‌క్లిక్ చేసిన అద్భుతమైన కృషిని అభినందిస్తూ, వారి సిబ్బందికి పూర్తి సంఘీభావాన్ని తెలియచేస్తున్నామని వారు పేర్కొన్నారు.

ఇఇఎఫ్ఐ ఖండన

పత్రికలు, ప్రజాస్వామ్యంపై జరిగిన ఆటవిక దాడిని ఇఇఎఫ్ఐ (ఎలక్ట్రిసిటీ ఉద్యోగుల సమాఖ్య) ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించింది. భావ ప్రకటనా స్వేచ్ఛపై జరుగుతున్న ఈ దాడిని ఖండిస్తూ నిరసనలు తెలియచేయాల్సిందిగా ఇంధన రంగంలోని ఇతర సంస్థలకు, ప్రజలకు పిలుపునిచ్చింది.

ఎఫ్ఐఆర్ కాపీని అందజేయండి

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఉపాచట్టం కింద అరెస్టయిన న్యూస్‌క్లిక్ ఎడిటర్ ప్రబీర్ పుర్కాయస్థా, హెచ్ఆర్ మేనేజర్ అమిత్ చక్రవర్తికి ఎఫ్ఐఆర్ కాపీని అందించాలని ఢిల్లీ పోలీసులను కోర్టు ఆదేశించింది. ఈ దశలో ఎఫ్ఐఆర్ కాపీ ఇవ్వలేమన్న ఢిల్లీ పోలీసుల వాదనను అదనపు సెషన్స్ జడ్జి హర్దీప్ కౌర్ తోసిపుచ్చారు. అదే సమయంలో ఈ కేసులో మరింత మందిని అరెస్టు చేసే చర్యలో భాగంగా ఢిల్లీ పోలీసులు సీనియర్ జర్నలిస్టులైన పరంజోయ్ గుహా ఠాకుర్తా, అభిసార్ శర్మలను విచారణకు హాజరుకావాలని మళ్లీ సమన్లు పంపారు. ఎఫ్ఐఆర్ కాపీని అందజేయడాన్ని వీలైనంత వరకు పొడిగించాలని ఢిల్లీ పోలీసులు చేసిన ప్రయత్నం కోర్టు జోక్యంతో విఫలమైంది. కాపీని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను గురువారం ఢిల్లీ కోర్టు విచారించింది. ఢిల్లీ పోలీసుల తరపున హాజరైన స్పెషల్ పబ్లిక్ ప్రాసి క్యూటర్ అతుల్ శ్రీవాస్తవ.. ఈ దశలో కాపీని ఇవ్వ లేమని వాదించారు. సుప్రీంకోర్టు ఆదేశం ప్రకారం, నిందితులు మొదట కాపీ కోసం కమిషనర్‌ను సంప్రదించాలని, ఆ తరువాత డిమాండ్‌ను పరిశీలించేందుకు కమిటీ వేయాలని అన్నారు. ప్రస్తుత దశలో అటువంటి అభ్యర్థనను కోర్టు స్వీకరించొద్దని, అరెస్టుకు దారితీసిన పరిస్థితులు, ఇతరుల ను రిమాండ్ దరఖాస్తులో పేర్కొనడం జరిగిందని అన్నారు. నిందితులను వివరించామని శ్రీవాస్తవ తెలిపారు.

ఎఫ్ఐఆర్ కాపీని పొందేందుకు ఎలాంటి చట్టపరమైన అడ్డంకులు లేవని ప్రబీర్ తరపు న్యాయవాది అర్షదీప్ సింగ్ ఖురానా అన్నారు. అంతేకాదు, అరెస్టుకు గల కారణాలను కూడా లిఖితపూర్వకంగా అందజేయాలని న్యాయవాది పోలీసులను కోరారు. ఇరువైపులా వాదనలు విన్న కోర్టు కాపీని అందజేయాలని ఆదేశించింది. ప్రబీర్, అమిత్ ప్రస్తుతం వారం రోజుల పాటు పోలీసుల కస్టడీలో ఉన్నారు.

సీనియర్ జర్నలిస్టులకు సమన్లు

సీనియర్ జర్నలిస్టులు పరంజోయ్ గుహా ఠాకుర్తా, అభిసార్ శర్మలకు మరోసారి విచారణకు హాజరు కావాలని పోలీసులు గురువారం సమన్లు జారీ చేశారు. ఈ కేసులో ఢిల్లీ పోలీసులు మంగళవారం 46 మందిని ప్రశ్నించారు. ప్రశ్నలను ఏ, బీ, సీ అనే మూడు జాబితాలుగా విభజించారు. అరెస్టు చేయవలసిన వారిని జాబితా ఏ చేర్చింది. ప్రబీర్, అమిత్‌లతో పాటు ఈ జాబితాలో మరో నలుగురు ఉన్నారని కొన్ని జాతీయ మీడియా కథనాలు ప్రచురించింది. ఠాకుర్తా, అభిసార్‌లను అరెస్టు చేయడానికి మళ్లీ పిలుస్తున్నట్టు చర్చ జరుగుతుంది.

దేశాన్ని కాపాడాలంటే బీజేపీని ఓడించాలి



(మొదటిపేజీ తరువాయి)

సమీపాన ఉన్న స్టీల్‌ప్లాంట్ ఆర్చి వద్ద సీపీఐ(ఎం) ఆధ్వర్యాన జరిగిన 'ఉక్కు రక్షణ బహిరంగ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దేశంలో బీజేపీ విధానాలకు ప్రత్యామ్నాయంగా ఏర్పడిన 'ఇండియా' వేదికలో పార్టీలను పోరుకు తాను సిద్ధం చేస్తానని ఆయన ప్రకటించగానే సభకు హాజరైన వేలాది మంది ప్రజలు హర్షధ్వానాలు చేశారు. అనంతరం సీతారాం ఏచూరి తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ ఇండియా వేదికలోగల పార్టీలు ఇప్పటికే దేశ సంపదైన ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడతామని ప్రకటించిన విషయాన్ని గుర్తుచేశారు. వ్యవసాయ రంగంలో లక్షల మందికి నష్టం చేకూర్చే విధానాలపై రైతులు పోరాడిన తీరుతో మోడీ తన జీవితంలో ఒకసారి వెనకడుగు వేశాడని పేర్కొంటూ ఢిల్లీ రైతాంగ ఉద్యమాన్ని ఉటంకించారు. ఆ పోరాట స్ఫూర్తితో ఉక్కు రక్షణకు కార్మికవర్గం గట్టిగా పోరాడాల్సి ఉందని స్పష్టం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలకు ప్రజలు యజమానులని, పాలకులు మేనేజర్లు మాత్రమేనని, యజమానులకు తెలియకుండా మేనేజర్లు ఎలా అమ్ముతారు ? వారికి అమ్మే అర్హత ఎక్కడిది ? అని ఏచూరి అనగానే సభలో చప్పట్ల వర్షం కురిసింది. దేశ సహజ వనరులు, సంపదలను విదేశాలకు దాసోహం చేసేలా మోడీ విధానం ఉందన్నారు. 1947 తర్వాత ఇంత పెద్ద ఎత్తున నిరుద్యోగం ఏ సంవత్సరమూ లేదన్నారు. 22 నెలలుగా ధరలు ఆకాశాన్నంటుతున్నా కేంద్రంలో చలనం లేదని విమర్శించారు. ఢిల్లీలో ఇటీవల జరిగిన జీ - 20 సమావేశాలకు రూ.4100 కోట్లును మోడీ ఖర్చు చేశారన్నారు. ఎయిర్‌పోర్టు నుంచి అతిథులు బస చేసే హోటళ్లకు మధ్య ఎనిమిది కిలోమీటర్లలో తన కటౌట్లు, ఫొటోల కోసం ఈ ఖర్చుచేయడం చూస్తే దుబారా తీవ్రత ఎంతో తెలుస్తుందన్నారు. తొమ్మిదేళ్లలో మోడీ దేశంలో పెట్టుబడిదారులకు రూ.16 లక్షల కోట్ల రుణాలు మాఫీ చేశారని, స్టీల్‌ప్లాంట్‌కుగల చిన్న నష్టాన్ని మాఫీ చేసే ధైర్యం లేదా ? అని ప్రశ్నించారు. దేశంలో బీజేపీ మతోన్మాద దాడులు పెరగడంపై ఆందోళన వ్యక్తం చేశారు. పురాణాల్లో క్షీరసాగర మథనం జరిగిన వైనాన్ని వివరిస్తూ.. చెడ్డవారిచేతుల్లో నేడు అమృతం ఉందని, ప్రజల చేతుల్లోకి దాన్ని తేవాల్సి ఉందని పేర్కొంటూ అందరిలో ఏచూరి ఉత్తేజం కలిగించారు. స్టీల్‌ప్లాంట్, ఇతర ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకునే ప్రత్యామ్నాయ విధానం కోసం 'ఇండియా' వేదికగా చర్చలు జరిపి ఫలప్రదమైన నిర్ణయాలు చేయనున్నామని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు రైల్వే జోన్ లేదు, కడప స్టీల్‌ప్లాంట్ రాలేదు, నష్టాలు చూపించి వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌ను తెగనమ్మాలని బీజేపీ చూస్తోంది అంటూ మండిపడ్డారు. 'ఇప్పటివరకూ 965 రోజులుగా పోరాడుతున్నారు. గెలిచేవరకూ సిపిఎం మీతోనే ఉంటుంది. మోడీ తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకునే వరకూ పోరాడండి' అని ఉక్కు దీక్షాపరులకు, ప్రజలకు పిలుపునిచ్చారు.

ఉక్కు జోలికొస్తే ప్రజలు అంతు చూస్తారు: వి.శ్రీనివాసరావు

వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌ను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అమ్మితే ప్రజలు వారి అంతు చూస్తారని సీపీఐ(ఎం) ఏపీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు హెచ్చరించారు.

స్టీల్‌ప్లాంట్ కార్మికులు, ప్రజల శ్రమ ఫలితమని అన్నారు. మొన్నటి వరకూ ప్లాంట్‌ను అమ్మేస్తాం అమ్మేస్తాం అన్న మోడీ నేడు చంపేస్తాం...చంపేస్తాం అంటున్నాడని అమ్మితే అంతు చూస్తామని శ్రీనివాసరావు హెచ్చరించారు. అభివృద్ధి నినాదంతో మోడీ అధికారంలోకి వచ్చి దేశాన్ని అంధకారంలోకి నెట్టేస్తున్నాడని, ఇలాంటి ప్రజా ఉద్యమ సభలతో మోడీ కార్మిక వ్యతిరేక విధానాలకు సమాధానం చెబుతామని అన్నారు. ఎపిని అదానీ, అంబానీలకు దారాదత్తం చేసేందుకు చూస్తున్నారని, ఆ క్రమంలోనే రూ.3 లక్షల కోట్ల విలువైన ప్లాంట్ సంపదపై వారి కళ్లు పడ్డాయని అన్నారు. స్టీల్‌ప్లాంట్ విషయంలో వైసిపి, టిడిపి, జనసేన ఎందుకు మౌనం దాల్చాయో ప్రజలకు చెప్పాలని శ్రీనివాసరావు ప్రశ్నించారు. స్టీల్‌ప్లాంట్‌కు మోడీ ఉరివేస్తానంటే తాడును జగన్ అందిస్తాడా ? అంటూ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు.

సీపీఐ(ఎం) విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు అధ్యక్షతన జరిగిన ఈ సభలో సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు, సీపీఐ(ఎం) ఏపీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.లోకనాథం, కిల్లో సురేంద్ర, రాష్ట్ర కమిటీ సభ్యులు బి.ప్రభావతి, సిపిఎం 78వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు, ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ కో - కన్వీనర్ జె.అయోధ్యరాం, సిపిఎం ఉత్తరాంధ్ర జిల్లాల కార్యదర్శులు మాట్లాడారు. వేలాది మంది రాకతో కూర్మన్నపాలెం పరిసరాలు ఉక్కు నినాదంతో హోరెత్తాయి. ప్రజానాట్య మండలి కళాకారుల ప్రదర్శనలు చైతన్యం నింపాయి. వేదికపై ఉక్కు రక్షణ బైకు యాత్రలో పాల్గొన్న వారికి అతిథులు మెమోంటోలు అందజేశారు.

డీఎస్ఈ ముట్టడి ఉద్రిక్తం

- పదోన్నతులతో కూడిన బదిలీలు చేపట్టాలి
- ఎస్టీటీయూ నేతలు మహిపాల్‌రెడ్డి, వెంకటేశం సహా పలువురి అరెస్టు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఉపాధ్యాయులకు పదోన్నతులతో కూడిన బదిలీలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఎస్టీటీయూ ఆధ్వర్యంలో నిర్వహించిన పాఠశాల విద్యాశాఖ సంచాలకుల కార్యాలయం (డీఎస్ఈ) ముట్టడి కార్యక్రమం ఉద్రిక్తతకు దారితీసింది. అప్పటికే పోలీసులు భారీగా మోహరించారు. ధర్నా చేపట్టేందుకు వచ్చిన ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కరివేది మహిపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి అరికెల వెంకటేశం సహా పలువురు నాయకులు, ఉపాధ్యాయులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదోన్నతుల్లేకుండా బదిలీలు చేపట్టడం సరైంది కాదన్నారు. దానివల్ల ఉపాధ్యాయులు తీవ్రంగా నష్టపోతారని చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీలో ప్రకటించిన 10 వేల పీఎస్‌హెచ్ఎం పోస్టులను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. మధ్యంతర భృతి (ఐఆర్) 20 శాతం ప్రకటించాలని కోరారు. ఉపాధ్యాయులకు మొదటి తేదీనే వేతనాలివ్వాలని అన్నారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సీపీఎస్)ను రద్దు చేయాలనీ, పెండింగ్‌లో ఉన్న డీఏలను మంజూరు చేయాలనీ, బిల్లులను చెల్లించాలని చెప్పారు. శాంతియుతంగా నిరసన తెలిపేందుకు వచ్చిన ఉపాధ్యాయులను పోలీసులు అరెస్టు చేయడం బాధాకరమనీ, ఈ సంఘటనను తీవ్రంగా ఖండించారు. అప్‌గ్రేడ్ చేసిన భాషా పండితులు, వ్యాయామ ఉపాధ్యాయ పోస్టుల పదోన్నతుల్లో హైకోర్టు తీర్పును అమలు చేయాలన్నారు. 13 జిల్లాల ఎస్టీటీ స్పౌజ్‌లను వారివారి జిల్లాలకు కేటాయించాలని చెప్పారు. 317 జీవో అమలు కారణంగా స్థానికత కోల్పోయిన వారిని దశల వారీగా వారి స్వంత జిల్లాకు కేటాయించాలని సూచించారు. పీఆర్సీలో ఎస్టీటీలు, ఎస్ఏలకు మధ్య మూలవేతనంలో ఉన్న వ్యత్యాసాన్ని తగ్గించాలన్నారు. ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టీటీయూ రాష్ట్ర సహాయ ప్రధాన కార్యదర్శి పండుగ అంజయ్య, నాయకులు శ్రీరామ్ శ్రీనివాస్, వనం వెంకటేశ్వర్లు, సోమసుందర్‌రెడ్డి, శ్రీకర్, విజేందర్‌రెడ్డి, చంద్రశేఖర్, బి శ్రీనివాస్‌రెడ్డి, శ్రావణ్ కుమార్, రమణ రెడ్డి, గాయత్రి, శైలజ, మంజుల, ఇందుమతి, ఏసుమని, నర్మద, సుజాత, శాంతకుమారి పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలంటూ.. వినూత్న రీతిలో ఆందోళనలు

తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో..

- పలు జిల్లాల్లో మధ్యాహ్న భోజన కార్మికుల నిరసనలు

నవతెలంగాణ- విలేకరులు

సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మధ్యాహ్న భోజన కార్మికులు 16వ రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా సమ్మె చేస్తున్నా నేటికీ ప్రభుత్వం స్పందించకపోవడంతో కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా గురువారం ఖాళీ ప్లేట్లతో, కండ్లకు గంతలు కట్టుకొని, చెవిలో పూలతో.. వినూత్న రీతుల్లో నిరసనలకు దిగారు. కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో నిరసన ఉద్రిక్తతకు దారితీసింది. ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్‌లోని స్థానిక



ఎన్టీఆర్ చౌక్‌లో ఖాళీ ప్లేట్లలో మట్టి వేసుకొని తినే విధంగా నిరసన చేపట్టారు. దాంతో నాలుగు వైపులా పెద్ద సంఖ్యలో వాహనాలు నిలిచిపోయాయి. పోలీసులు రంగప్రవేశం చేసి ఆందోళన చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులను అరెస్ట్ చేసే ప్రయత్నం చేయగా మహిళలు అడ్డుకున్నారు. దాంతో మహిళలు, పోలీసులకు మధ్య తోపులాట జరిగింది. ఈ క్రమంలో సీఐటీయూ నాయకులు ముంజం ఆనంద్ కుమార్‌ను అరెస్ట్ చేసి తీసుకువెళుతుండగా కార్మికులు అడ్డుకున్నారు. మహిళా పోలీసులు కార్మికులను బలవంతంగా పక్కకు లాగారు. అనంతరం మధ్యాహ్న భోజన కార్మికులు మాట్లాడుతూ.. తాము 20 ఏండ్లుగా వెట్టిచాకిరి చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నెలకు రూ. 1000 చెల్లిస్తున్నారని, ఇది కూడా ఆరు నెలలుగా చెల్లించకపోవడంతో తాము ఎలా బతకాలని ప్రశ్నించారు. కార్యక్రమంలో కార్మికులు శ్యామలి, కమల, సురేఖ, చంప, వీరమణి, మౌనిక, లక్ష్మి పాల్గొన్నారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలంలోని కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ముందుగా నవ భారత్ నుంచి కలెక్టరేట్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. ధర్నా అనంతరం కలెక్టరేట్‌లో వినతి పత్రం అందజేశారు. దుమ్ముగూడెంలో చెవిలో పూలు పెట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. దమ్మపేటలో చెవిలో పువ్వు.. చేతిలో చిప్పతో నిరసన తెలిపారు. ఆళ్లపల్లిలో విద్యా శాఖ కార్యాలయంలో సీఆర్‌పీ జి.రామయ్యకు వినతిపత్రాన్ని అందజేశారు. మణుగూరులో చెవిలో పువ్వులు పెట్టుకొని వినూత్నంగా నిరసన తెలియజేశారు. ఏఐటీయూసీ, సీపీఐ మధ్యాహ్న భోజన వర్కర్ల సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలియజేశారు. ఖమ్మం జిల్లా కామేపల్లిలో వంటావార్పు చేశారు. ఎర్రుపాలెం రైల్వే స్టేషన్ ఏరియాలో భిక్షాటన చేశారు. హన్మకొండ జిల్లా అదాలత్ సెంటర్‌లోని అమరవీరుల స్థూపం వద్ద మధ్యాహ్న భోజన కార్మికులు భిక్షాటన చేసి నిరసన తెలిపారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టరేట్ ఎదుట నిరవధిక సమ్మె కొనసాగింది. డీఈవో, ఎంఈఓ కార్యాలయాల ఎదుట ధర్నా నిర్వహించి నిరసన తెలిపారు. సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్ మండలంలో మధ్యాహ్నభోజన కార్మికులు కండ్లకు గంతలు కట్టుకుని వినూత్నరీతిలో నిరసన తెలిపారు. నల్లగొండ జిల్లా కేంద్రంలో జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం ఎదుట సమ్మె కొనసాగింది. కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండల కేంద్రంలో ఎంఈఓ కార్యాలయం ఎదుట మధ్యాహ్న కార్మికులు ధర్నా చేశారు. జగిత్యాల జిల్లా మల్లాపూర్ మధ్యాహ్న కార్మికులు భిక్షాటన చేసి నిరసన తెలిపారు.

కరీంనగర్
శుక్రవారం
6 అక్టోబర్ 2023
నవతెలంగాణ మానవి
www.navatelangana.com

బి పాజిటివ్...!

అనారోగ్య సమస్యలు చుట్టిముట్టినపుడు మనిషికి మొదట ఉండవలసినది సానుకూల దృక్పథం.. ఆలోచనా విధానంలో పాజిటివ్‌నెస్ ఎక్కువగా ఉండాలి. సమస్యను ఎదుర్కొనే గలననే మనోధైర్యాన్ని నింపుకోవాలి. సంతోషంగా గడపాలి. పాజిటివ్ ఎనర్జీతో ఉంటే ఎన్నో అనారోగ్య సమస్యలు దూరం అవుతాయని నిపుణులు సూచిస్తున్నారు. సంతోషంగా, పాజిటివ్‌గా ఉన్నప్పుడు మన బాడీలో కణాలన్నీ ఉత్తేజంతో ఉంటాయి. బాడీలోని మంచి బ్యాక్టీరియా ఫుల్ ఎనర్జీతో ఉంటుంది. అసలు అలా ఎలా ఉండాలో నిపుణులు కొన్ని సూచనలిస్తున్నారు.

- ఆందోళన కలిగించే వార్తలకు దూరంగా ఉండాలి. గతంలో ఎదురైన సమస్యలు, వాటిని ఎదుర్కొన్న విధానం గుర్తు చేసుకోవాలి. వాటిని ఎంత సావధానంగా పరిష్కరించుకున్నామో గుర్తుచేసుకుంటే, మనసు నిబ్బరంగా ఉంటుంది. ప్రస్తుతం వచ్చిన సమస్యా అలాగే తీరిపోతుందని అనుకోవాలి.
- కామెడీ వీడియోలు బాగా చూడాలి. ఇందుకు యూట్యూబ్ ఎలాగో ఉండనే వుంది.
- ఇంట్లో బోర్ కొడితే, పక్కనే ఉండే పార్కుకో, లేదంటే ఇంటి మేడమీదకో వెళ్ళి ప్రశాంత వాతావరణంలో కొంచెం సేపు ప్రకృతిని ఆస్వాదించాలి. ఇలా చేస్తే మనసు తేలికగా ఉంటుంది. పాజిటివ్ వైబ్రేషన్స్ కలుగుతాయి.
- ఇష్టమైన వారికి ఆన్‌లైన్‌లో గిఫ్ట్ ఆర్డర్ చెయ్యండి. అది అందుకున్నాక వారు పడే ఆనందం.. మీలో పాజిటివ్ ఎనర్జీని పెంచుతుంది. చుట్టుపక్కల వారికి చేతనైనంత సాయం చేస్తుండాలి.
- చిన్నప్పుడు ఎన్నో ఇష్టాలు, అభిరుచులు వదులుకోవల్సి ఉంటుంది. వాటిలో ఇప్పుడు చేయగలిగేవి ఎంచుకుని చేయడం మంచిది. అలా చేయడం ద్వారా ఎంతో ఆనందం కలుగుతుంది.
- కొత్తకొత్త వంటలు చెయ్యండి. అందులో మీ క్రియేటివిటీ చూపండి. మీకు కలిగే రిలాక్స్ ఫీల్ అంతా ఇంతా కాదు.
- మొక్కలు పెంచడం వల్ల మనసు ఉల్లాసంగా ఉంటుంది. దానిలా పనిలా కాకుండా ఇష్టంతో చేస్తే ఆనందం రెట్టింపమవుతుంది.
- ఇక ఎక్సర్‌సైజ్ వంటివి చేస్తే ఫిట్‌నెస్ పెరుగుతుంది అలాగే... బాడీలో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది. ఇలా ప్రతి విషయంలో పాజిటివ్ యాటిట్యూడ్‌తో ముందుకు సాగాలంటున్నారు మానసికవేత్తలు.



సాధారణంగా మహిళలు అడుగుపెట్టని రంగంలో అడుగు పెట్టారు శిల్ప మాలిక్. ఒక్కో అడుగూ స్థిరంగా వేస్తూ తన స్థానాన్ని సుస్థిరం చేసుకున్నారు. తనకంటూ ఒక ముద్ర వేసుకున్నారు. ఆమె కంప్యూటర్ ఇంజనీర్, హార్డ్‌వేర్ ఆవిష్కరణలో దశాబ్దం అనుభవం ఉన్న టెక్నో ప్రెన్యూర్, డిఫెన్స్‌లో మిలిటరీ సెన్సార్ సిస్టమ్స్ డిజైన్, మేనేజిమెంట్‌లో పనిచేసిన శాస్త్రవేత్త, ఔత్సాహిక పారిశ్రామికవేత్తనే కాదు మంచి వక్త కూడా. మెదడు నాడీవ్యవస్థలో జరిగే రక్త స్రావాన్ని, గాయాల్ని తెలుసుకునే అద్భుతమైన ఆవిష్కరణ సెరెబో. ఆ పరికరం కనుగొన్న ఆమె పరిచయం నేటి మానవిలో...

టెక్నో ప్రెన్యూర్ శిల్పా మాలిక్



మెదడులో రక్తస్రావం జరిగిన కొన్ని గంటలు చాలా కీలకమైనవి. ఆ సమయంలో రోగికి నిశితమైన వైద్య పర్యవేక్షణ చాలా ముఖ్యం. రక్తస్రావం వల్ల మెదడును చుట్టుముట్టిన రక్తాన్ని వైద్యులు గుర్తించి చికిత్స చేయడానికి శిల్ప ఆవిష్కరించిన పరికరం సెబెరో చాలా ఉపయోగపడుతుంది. మామూలుగా అయితే సమస్య తీవ్రంగా ఉన్న వారికి MRI , CT స్కాన్ వంటి పెద్ద పరికరాలతో పరీక్ష చేస్తారు. అవి అన్ని చోట్ల అందుబాటులో ఉండవు. పైగా ఖరీదైనవి. వాటికి ఏసీ వంటి వసతులు కావాలి. కానీ శిల్ప ఆవిష్కరించిన సెరెబో చాలా చిన్న న్యూరో సర్జికల్ పరికరం. పూర్తిగా ఆటోమేటిక్ పోర్టబుల్, నాన్ ఇన్వాసివ్. మెదడుకైన గాయాలను సత్వరమే గుర్తిస్తుంది.

సైడ్ ఎఫెక్ట్స్ వుండవు

సెరెబో పరికరం ఎటువంటి హానికరమైన రేడియేషన్ ఉపయోగించకుండా మెదడులోని సమస్యను గుర్తిస్తుంది. తద్వారా సమస్యల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. బ్యాటరీతో నడిచే ఈ పరికరం బరువు కిలో మాత్రమే. శిక్షణ పొందిన సిబ్బంది దీన్ని సులభంగా ఉపయోగించవచ్చు. ఈ పరికరాన్ని ఆసుపత్రులు, క్లినిక్‌లలో మాత్రమే కాకుండా మారుమూల గ్రామీణ వైద్య కేంద్రాలకు, సైనిక స్థావరాలకు కూడా సులభంగా చేర్చవచ్చు. ప్రమాదం జరిగిన ప్రదేశానికి కూడా చేర్చవచ్చు. ఆప్టికల్ టెక్నాలజీ పై ఆధారపడిన పరికరం ఇది. రెండు నిముషాల్లో ఫలితాన్ని అంచనావేసి రోగి తదుపరి పరీక్షలకు వెళ్లాలా వద్దా అని నిర్ణయించడంలో సహాయపడుతుంది.

డీఆర్‌డీఓలో శాస్త్రవేత్తగా...

బయో స్కాన్ రీసెర్చ్ ఆప్టిక్స్, ఎలెక్ట్రానిక్స్, మెకానిక్స్, సాఫ్ట్‌వేర్‌ల సహాయంతో తయారైన ఈ పరికరం ప్రాణాంతక వ్యాధులను ముందస్తుగా గుర్తిస్తుంది. కంప్యూటర్ సైన్స్‌లో ఇంజనీరింగ్ డిగ్రీ అందుకున్న శిల్ప మెడికల్ డివైజ్ రూపొందించడం ఓ ఆశ్చర్యం. శిల్ప తండ్రి డిఫెన్స్‌లో పనిచేశారు. పాఠశాల విద్య బెంగుళూరులో పూర్తి చేశారు. ఎన్ఐటీ జంషెడ్ పూర్ నుండి కంప్యూటర్ సైన్స్‌లో ఇంజనీరింగ్ డిగ్రీ పొందారు. తర్వాత డిఫెన్స్ ఇన్సిస్టిట్యూట్ అఫ్ అడ్వాన్స్డ్ టెక్నాలజీలో శిక్షణ పొందారు. డీఆర్‌డీఓలో శాస్త్రవేత్తగా తన కెరీర్ మొదలుపెట్టారు. ఆమె భర్త కూడా పారా మిలిటరీలో పనిచేశారు. తర్వాత ఎంఐసీఏ నుంచి పోస్ట్ గ్రాడ్యుయేషన్ - కమ్యూనికేషన్ మేనేజ్మెంట్ అండ్ ఎంటర్ ప్రైనర్ షిప్‌లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేశారు. కొంతకాలం ఇండియా, సింగపూర్‌లలోని ప్రైవేటు సంస్థల్లో పని చేశారు.

మెదడు గాయం వల్ల...

2013లో పారిశ్రామికవేత్తగా మారాలని నిర్ణయించుకున్నారు. తనది టెక్నాలజీ బ్యాక్ గ్రౌండ్ కాబట్టి ఆ పరంగా ఏదైనా చేయాలను కున్నారు. ఈ నిర్ణయం వెనుక పెద్ద కారణమే ఉంది. ఆమె కుటుంబంలో ఒకరు ప్రమాదంలో మెదడు గాయం వల్ల చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మెదడుకైన గాయాన్ని వెంటనే గుర్తించకపోతే కలిగే నష్టం ఏమిటో అనుభవంలోకి వచ్చింది. అదే ప్రమాదం జరిగిన వెంటనే గుర్తించినట్లయితే చికిత్స జరుగుతుంది. ఎన్నో జీవితాలు కాపాడొచ్చు. అటువంటి ఒక పరికరం మనకు అందుబాటులో లేకపోవడం వల్ల జరుగుతున్న నష్టం పదే పదే ఆమె మెదడును తొలిచేసేది. అప్పటికే సక్సెస్ ఐటీ సొలుషన్స్ కో సహ వ్యవస్థాపకురాలుగా హాస్పిటల్ మేనేజ్మెంట్ కోసం కొన్ని పరికరాలు రూపొందించి అభివృద్ధి పరిచిన అనుభవం ఉంది శిల్పకు. ట్రామాలో ఉన్న వారిని కాపాడేందుకు ఒక వైద్య పరికరం తయారు చేయాలని బలంగా అనిపించి అందులోంచి బయటకు వచ్చేసింది. శాస్త్రవేత్తగా దశాబ్ది పైగా ఉన్న అనుభవం ఆమెను టెక్నో ప్రెన్యూర్‌గా నిలిపింది.



మరణాలను ఆపగలం

'ఏటా దేశంలో ప్రమాదాల బారిన పడి దాదాపు 5 కోట్లకు పైగా ప్రజలు మెదడుకు సంబం ధించిన గాయాలపాలవుతున్నారు. రోడ్డు ప్రమాదాలను ఆపలేం కానీ ప్రమాదం జరిగిన తర్వాత జరిగే మరణాలను ఆపగలం' అంటారు శిల్ప. ప్రస్తుతం రాజస్థాన్, గుజరాత్, మధ్యప్రదేశ్, ఢిల్లీలలోతో పాటు బెంగుళూరులో వారి పరికరం వాడుకలో ఉంది. ఈ పోర్టబుల్ పరికరం అత్యవసర పరిస్థితుల్లో ఉన్న రోగులను పరీక్షించడంతో పాటు సైనిక స్థావరాలు, క్రీడా సంస్థలు, గ్రామీణ ఆరోగ్య కేంద్రాలు, జిల్లా ఆసుపత్రులు, పాఠశాలలు అందరికీ అందుబాటులోకి రావాలన్నది శిల్ప సంకల్పం.

14సార్లు మెరుగుపరుస్తూ...

2013లో బయోస్కాన్ రీసెర్చ్ అహ్మదాబాద్ కేంద్రంగా స్థాపించింది. 2013 నుంచి 2018 వరకు ప్రోడక్ట్ తయారు చేయడంలో గడచింది. తయారు చేసిన పరికరాన్ని 14 సార్లు మెరుగుపరుస్తూ పోయింది. చివరికి 2018లో మొదటిసారి క్లినికల్ ట్రయల్స్ జరిగాయి. క్లినికల్ ఇన్వెస్టిగేషన్ యూనిట్స్‌లో ఈ పరికరం పనితీరు అంచనా వేసినప్పుడు కొన్ని సమస్యలు గుర్తించి నప్పటికీ దాని పనితీరు చూసిన వైద్యులు శిల్పను చాలా ప్రోత్సహించారు. అందులో కొన్ని మార్పులు చేర్పులు చేసి బెంగళూరు, భోపాల్‌లలోని ఆస్పత్రిలో మళ్ళీ క్లినికల్ ట్రయల్స్ నిర్వహించారు. దాదాపు 95 శాతం ఫలితాలు సాధించారు. కాంతి, ఎలక్ట్రానిక్స్, మెకానిక్స్ అండ్ మెషిన్ లెర్నింగ్ లన్నీ కలిపి అధ్యయనం చేసి హాస్పిటల్ గ్రేడ్ డయాగ్నసిస్ కేర్ పాయింట్‌కి తీసుకువచ్చే లక్ష్యంతో తయారైన పరికరం సెబెరో. ఇటువంటి పరికరం కనిపెట్టిన లేదా ఈ సమస్య పై పనిచేసిన భారతీయ కంపెనీలు అప్పటి వరకు లేవు. అమెరికాలో ఒకటి రెండు ఉన్నప్పటికీ ఈ పరికరం అవసరం భారత్‌తో పాటు ఆసియాదేశాల్లో చాలా ఉంది.

20 యూనిట్స్ ఉన్నాయి

2018లో ఆమె భర్త కూడా పూర్తిస్థాయిలో సహ భాగస్వాములయ్యారు. మూడేండ్లు క్లినికల్ రీసెర్చ్ తర్వాత రేగులటరీ అప్రోవల్స్‌తో గడచిపోయింది. వాణిజ్యపరంగా మొదటి సేల్ 2022లో చేశారు. ప్రస్తుతం మొత్తం దేశంలో 20 యూనిట్స్ ఉన్నాయి. హైదరాబాద్‌లో త్వరలో డాక్టర్ విజయశేఖర్ నేతృత్వంలో ట్రయల్ జరగబోతున్నది. ఒక ప్రైవేటు సంస్థ రాష్ట్రమంతా అందించడానికి సిద్ధమవుతున్నది. ఇప్పుడు శిల్ప ధ్యాస, శ్వాస బయోస్కాన్ రీసెర్చ్. 5 పేటెంట్ హక్కులు పొందారు. ఇద్దరికీ అదే జీవితం అయింది. టీం సభ్యులే ఆమె కుటుంబం.

'అందరం కలిసి మా కృషికి తగిన ఫలితాలు ఆనందిస్తున్నాం. ఇప్పుడు రాత్రీ పగలూ నా లక్ష్యం ఒకటే. వచ్చే రెండేండ్లలో 1000 యూనిట్లు నెలకొల్పాలి' అంటారు శిల్ప.

గుర్తింపులు, అవార్డులు

పురుషాధిక్య సమాజంలో ఇంజినీర్స్‌గా, శాస్త్రవేత్తలుగా మహిళల సంఖ్య చాలా తక్కువని తన కెరీర్ మొదట్లోనే గుర్తించింది శిల్ప. స్త్రీ ఇలాగే ఉండాలనే సమాజ పోకడను ఆమె ఒప్పుకోదు. వ్యక్తి పెరిగిన వాతావరణం, ఆ వ్యక్తిత్వాన్ని రూపొందిస్తుంది అని బలంగా నమ్ముతారు ఆమె. శిల్ప రాసిన వివిధ వ్యాసాలు ప్రతిష్టాత్మకమైన మెడికల్ జర్నల్స్ ప్రచురించాయి. 2017 నుండి ఆమె ఎన్నో గుర్తింపులు, అవార్డులు అందుకున్నారు. వాటిలో ముఖ్యమైనవి 2017లో బెస్ట్ హెల్త్ కేర్ స్టార్ట్ అప్ అఫ్ ఇండియా, ఐఐఎం అహ్మదాబాద్ నుండి విన్నర్ అఫ్ ఇన్నోసిటీ పిచ్, ఇండియా ఇజ్రాయిల్ ఇన్నోవేషన్ ఛాలెంజ్ నుండి 2018 బెస్ట్ హెల్త్ కేర్ స్టార్ట్ అప్ అఫ్ ఇండియా, లుఫ్తాన్సా రన్వే సక్సస్ నుండి టాప్ 4 స్టార్ట్ అప్స్ ఇన్ ఇండియా, AICTE కెనడా ఇండియా నుండి టాప్ 10 విమెన్ లెడ్ టెక్ స్టార్ట్ అప్స్ ఆఫ్ ఇండియాగా గుర్తింపు పొందారు. మహిళలు నిర్వహించే మొదటి 15 బయోటెక్ కంపెనీల్లో TIE -BIRAC విజేతగా నిలిచారు. టాటా వారి డిజైన్ ఇంపాక్ట్ అవార్డు పొందారు. ఈమె ఇన్ఫోసిస్ స్టార్ట్ ప్రెన్యూర్ విజేత కూడా.

- వి. శాంతి ప్రబోధ



మతరాజకీయాలు చేసే వాళ్లు అవసరమా?

(మొదటిపేజీ తరువాయి)

పట్టించడానికి బీఆర్ఎస్ పార్టీపై బీజేపీ ఏజెంట్ అని, బీ టీం అని అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని తెలిపారు. త్వరలోనే పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు పూర్తి చేసి రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాకు సాగునీరందిస్తామన్నారు.

మంత్రి కేటీఆర్ బహిరంగ సభలో ఆశాల ఆందోళన



షాద్‌నగర్ పట్టణ కేంద్రంలో నిర్వహించిన కేటీఆర్ బహిరంగ సభలో ఆశావర్కర్లు ఆందోళన నిర్వహించారు. సభా ప్రాంగణంలోకి చొచ్చుకొని వచ్చిన ఆశాలు.. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలంటూ నినాదాలు చేశారు. తమ సమస్యలపై కేటీఆర్ స్పందించాలని బహిరంగ సభలో తమకు హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. దాంతో మంత్రి కేటీఆర్ కల్పించుకుని దేశంలో ఎక్కడా లేనివిధంగా ఆశాలకు అత్యంత ఎక్కువ మొత్తంలో పారితోషకాన్ని ఇస్తున్న రాష్ట్రం తెలంగాణ అని, దీన్ని ఆశావర్కర్లు గుర్తించాలన్నారు. అయినా ఆశావర్కర్లు నిరసన కొనసాగించారు. దాంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వారిని నిలువరించే ప్రయత్నం చేశారు. కేటీఆర్ సభ ప్రాంగణం నుంచి వెళ్లిన తరువాత రోడ్డుపై బైటాయించి ఆందోళనకు దిగారు. వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగించడంతో పోలీసులు రంగంలోకి దిగి బలవంతంగా రోడ్డుపై నుంచి పక్కకు లాగేశారు. దాంతో ఇరువురి మధ్య స్వల్ప తోపులాట జరిగింది. తోపులాటలో ఇద్దరు మహిళలు స్పృహకోల్పోయారు. పోలీసులు ఆశావర్కర్లను పక్కకు తోసి ట్రాఫిక్‌ని క్లియర్ చేశారు. అలాగే కేటీఆర్ పర్యటన నేపథ్యంలో సీపీఐ(ఎం), సీపీఐ, బీఎస్పీ, కాంగ్రెస్ నాయకులను ముందస్తుగా అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. అరెస్టయిన వారిలో బీఎస్పీ ఇన్‌చార్జి దొడ్డి శ్రీనివాస్, సీపీఐ(ఎం) నాయకులు శీనునాయక్, ఈశ్వర్‌నాయక్, సీపీఐ నాయకులు బుద్ధుల జంగయ్య, శ్రీను, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలరాజుగౌడ్ ఉన్నారు.

విద్వేష ప్రసంగాలే కారణం

- మత ఘర్షణలపై నిజ నిర్ధారణ బృందం

న్యూఢిల్లీ : నూహ్, సోహ్నా, గురుగ్రామ్ పట్టణాలలో జరిగిన మత ఘర్షణలకు మైనారిటీలను లక్ష్యంగా చేసుకొని సాగించిన విద్వేష ప్రసంగాలే కారణమని సమాజం-లౌకికవాదంపై అధ్యయనం చేసే కేంద్రానికి (సీఎస్-ఎస్ఎస్) చెందిన నిజ నిర్ధారణ బృందం తేల్చింది. ఇటీవలి కాలంలో దేశంలో ఇలాంటి ఘటనలు పెరిగాయని తెలిపింది. హర్యానా, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలలో వ్యవసాయదారులుగా, పాడి రైతులుగా జీవనం సాగిస్తున్న మియో ముస్లింలను గో సంరక్షకుల పేరుతో మతోన్మాదులు వేధిస్తున్నారని బృందం వివరించింది. 2015లో హర్యానా ప్రభుత్వం గో సంరక్షణ చట్టం తీసుకొచ్చినప్పటి నుండి వీరికి గో సంరక్షణ కంటే దోపిడీ అంటేనే ఆసక్తి ఎక్కువై పోయిందని వ్యాఖ్యానించింది. 2014లో బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుండీ గో రక్షకుల ఆగడాలు మితిమీరిపోయాయి. అధికారంలో ఉన్న వారి అండదండలతో వారు పెట్రేగిపోతున్నారు. వీరి అకృత్యాల కారణంగా మియో ముస్లింల బతుకులు దుర్భరమయ్యాయి. నూహ్ ఘటనలో బాధితులైన ముస్లింలకు ప్రభుత్వం ఎలాంటి రక్షణ కల్పించలేదు. ముస్లింలను సులభంగా కిడ్నాప్ చేసి, హతమారుస్తుంటే ప్రభుత్వం ప్రేక్షక పాత్ర పోషించింది. దుండగులను పోలీసులు అరెస్ట్ చేస్తున్నప్పటికీ సరైన విచారణ జరపడం లేదు. ఆరుగురు అమాయకులను మతోన్మాదులు పొట్టనపెట్టుకోవడమే కాకుండా పైశాచిక ఆనందం పొందుతూ ఆ దారుణాలను కెమేరాలలో ఎక్కించి సామాజిక మాధ్యమాలలో ఉంచారు. చట్టం అంటే వారికి భయమే లేదు. కొందరు ముస్లింలు రహదారి వెంబడి బిర్యానీ అమ్ముకుంటూ జీవిస్తున్నారు. అయితే గో రక్షకుల ఒత్తిడితో పోలీసులు వారి వంట పాత్రలు, ఇతర సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. బిర్యానీలో మాంసాన్ని వాడుతున్నారని నెపం మోపి దానిని లేబొరేటరీకి పంపారు. వేధింపులు తాళలేక ముస్లింలు వ్యాపారానికి స్వస్తి చెప్పాల్సి వచ్చింది. సీఎస్ఎస్ఎస్ తన నివేదికలో బిట్టూ బజరంగీ, మోనూ మనేసర్ వంటి మతోన్మాదుల అకృత్యాలను వివరించింది.

నేటినుంచి ముఖ్యమంత్రి అల్పాహారం

(మొదటిపేజీ తరువాయి)

నియోజకవర్గంలోని రావిర్యాల జెడ్పీహెచ్‌లో ఈ పథకాన్ని ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు, విద్యాశాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి ప్రారంభిస్తారు. అయితే ముఖ్యమంత్రి అల్పాహార పథకానికి సంబంధించిన మెనూను ప్రభుత్వం విడుదల చేసింది. విద్యార్థులకు ఒక్కో రోజు ఒక్కో వంటకాన్ని అందించాలని నిర్ణయించింది. పిల్లలకు అన్ని రకాల పోషకాలు అందేలా వారంలో ఆరు రోజులకు ప్రత్యేక మెనూను రూపొందించింది. ప్రతి రోజూ ఉదయం పాఠశాలల ప్రారంభానికి 45 నిమిషాల ముందే విద్యార్థులకు అల్పాహారం అందించనుంది. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా అల్పాహారాన్ని అందించేందుకు ఉద్దేశించిన 'ముఖ్యమంత్రి అల్పాహార పథకం'ను శుక్రవారం లాంఛనంగా ప్రారంభించనున్నట్టు రాష్ట్ర విద్యా శాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి వెల్లడించారు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో ఒక పాఠశాలలో శుక్రవారం ఈ కార్యక్రమాన్ని మంత్రులు, శాసనసభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు ప్రారంభిస్తారని గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మిగిలిన పాఠశాలల్లో దసరా సెలవులు పూర్తి కాగానే ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని ఆమె వివరించారు. ఇందుకు సంబంధించి పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను పెంపొందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ పథకం అమలు తీరును పర్యవేక్షించే బాధ్యతను పట్టణ ప్రాంతాల్లో మున్సిపల్ కమిషనర్లకు, గ్రామీణ ప్రాంతాల్లో జిల్లా అదనపు కలెక్టర్లకు అప్పగిస్తున్నామని తెలిపారు. విద్యాశాఖ, పంచాయతీరాజ్, స్త్రీ, శిశు సంక్షేమ శాఖలు సమన్వయంతో పనిచేసి ఈ పథకాన్ని సమర్థవంతంగా అమలుచేస్తాయని వివరించారు. ఒకటి నుంచి పదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు అల్పాహారాన్ని అందిస్తామని పేర్కొన్నారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించడంతోపాటు డ్రాపౌట్లను తగ్గించి, హాజరు శాతాన్ని పెంచడంతో పాటు వారికి చదువు పట్ల శ్రద్ధ కలిగేందుకు ఈ పథకం ఉపయోగపడుతుందని భావిస్తున్నామని తెలిపారు. దీన్ని అమలు చేయడం ద్వారా 27,147 పాఠశాలల్లోని దాదాపు 23 లక్షల మంది విద్యార్థులకు ప్రయోజనం కలగనుందని పేర్కొన్నారు. ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం వాటాగా రూ.672 కోట్లు ఖర్చు చేస్తున్నామని వెల్లడించారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా మధ్యాహ్న భోజన పథకంలో సన్న బియ్యంతో కూడిన భోజనం, వారానికి మూడు గుడ్లను అందిస్తున్నామని వివరించారు. సన్న బియ్యం కోసం రూ.187 కోట్లు, గుడ్ల కోసం రూ.120 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం అదనంగా భరిస్తున్నదని తెలిపారు. దేశంలో మధ్యాహ్న భోజన పథకాన్ని ఒకటి నుంచి ఎనిమిదో తరగతి వరకు మాత్రమే అమలు చేస్తుండగా తెలంగాణలో మాత్రం తొమ్మిది, పదో తరగతి విద్యార్థులకు కూడా అందజేస్తున్నామని పేర్కొన్నారు. ఇందుకోసం అదనంగా రూ.137 కోట్లు ఖర్చు చేస్తున్నామని వివరించారు. ఐరన్, సూక్ష్మ పోషకాలతో కూడిన ఆహారాన్ని అందించడంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు రూ.32 కోట్లు వెచ్చించి రాగి జావను ఇస్తున్నామని తెలిపారు. అల్పాహార నాణ్యతను పరిశీలించేందుకు ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు, ఇతర అధికారులు ఎప్పటికప్పుడు పాఠశాలలను తనిఖీ చేస్తారని పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి అల్పాహారం పథకం మెనూ

వారం	మెనూ
సోమవారం	ఇడ్లీ సాంబార్ లేదా గోధుమ రవ్వ ఉప్మా, చట్నీ
మంగళవారం	పూరి, ఆలు కుర్మ లేదా టమాటా బాత్ విత్ రవ్వ, చట్నీ
బుధవారం	ఉప్మా, సాంబార్ లేదా కిచిడీ, చట్నీ
గురువారం	మిల్లెట్ ఇడ్లీ, సాంబార్ లేదా పొంగల్, సాంబార్
శుక్రవారం	ఉగ్గాని/పోహా మిల్లెట్ ఇడ్లీ, చట్నీ లేదా గోధుమ రవ్వ కిచిడీ, చట్నీ
శనివారం	పొంగల్/ సాంబార్ లేదా వెజిటబుల్ పొలావ్, రైతా/ఆలుకుర్మ

సమస్యలపై సర్కార్ స్పందించాలి

నవతెలంగాణ- విలేకరులు



హనుమకొండలో ఆర్ట్స్ కాలేజీ ఆడిటోరియం గ్రౌండ్ నుంచి ప్రదర్శనగా వందలాది మంది ఆశాలు కలెక్టరేట్‌కు బయలుదేరారు. కలెక్టరేట్ గేటు వద్ద పెద్దఎత్తున పోలీసు బలగాలతో మోహరించారు. ముండ్లకంచ, బారికేడ్లు పెట్టి పెద్ద పెద్ద తాడులతో కలెక్టరేట్ లోపలికి వెళ్లకుండా ఆశాలను పోలీసులు అడ్డుకున్నారు. ఆశాలు, సీఐటీయూ నాయకులు తోసుకుంటూ ముందుకు వెళ్లడంతో తోపులాట, వాగ్వాదం జరిగింది. ఆశాలను పోలీసులు జుట్టుపట్టి లాగి దాడి చేశారు. దీంతో 10మందికి తీవ్ర గాయాలయ్యాయి. సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్, ఉపాధ్యక్షులు బొట్ల చక్రపాణిని లాక్కెళ్లి బలవంతంగా పోలీస్ జీపులో వేశారు. సీఐటీయూ నాయకులను అరెస్టు చేయడంతో పోలీసు జీప్‌కు అడ్డంగా ఆశాలు, ఇతర నాయకులు కూర్చొని నినదించారు. వారిని విడుదల చేయాలని ఆశాలు సుబేదారి పోలిస్‌స్టేషన్‌కు ర్యాలీగా బయలుదేరి వెళ్లి అక్కడ బైటాయించారు. ములుగు జిల్లా కేంద్రంలో ర్యాలీగా కలెక్టర్ ఆఫీస్ వద్దకు వచ్చి ధర్నా నిర్వహించారు. అనంతరం సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్‌కు వినతిపత్రం అందించారు.

రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లోకి చొచ్చుకుపోయే ప్రయత్నం చేయగా పోలీసులకు, ఆశావర్కర్లకు మధ్య వాగ్వివాదం జరిగింది. సీఐటీయూ నాయుకులపై, ఆశావర్కర్లపై లాఠీచార్జి చేశారు. ఈ ఘటనలో సీఐటీయూ నాయకులు కురుమయ్య, ఆశావర్కర్ మంజులకు గాయాలయ్యాయి. మరో ఆశావర్కర్ సొమ్మసిల్లి పడిపోయింది. శాంతియుతంగా ధర్నా చేస్తున్న వారిని పోలీసులు బలవంతంగా అరెస్టు చేసి ఆదిభట్ల పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. లాఠీచార్జిని నిరసిస్తూ ఆదిభట్ల పోలీసుస్టేషన్ ఎదుట ఆందోళన చేపట్టారు. వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట సీఐటీయూ జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు అధ్యక్షతన ఆశా కార్యకర్తలు ధర్నా చేపట్టారు. అంతకు ముందు ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పి.జయలక్ష్మి మాట్లాడుతూ.. ఆశావర్కర్లు పారితోషికం లేని అనేక పనులు చేస్తున్నారని తెలిపారు. రిజిస్టర్స్ రాయడం, సర్వేలు చేయడం, ఆన్‌లైన్ నమోదు, ప్రజలకు ఆరోగ్య పరీక్షలు చేయడం లాంటి అనేక పనులు చేస్తున్నా ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రూ.18 వేల ఫిక్స్‌డ్ వేతనంగా నిర్ణయించాలని, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని కోరారు. హెల్త్ కార్డులు ఇవ్వాలని ప్రమాద బీమా సౌకర్యం రూ.5 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. లక్డీకాపూల్‌లోని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఆశావర్కర్లు ధర్నా నిర్వహించారు. అంతకుముందు సీఐటీయూ ప్రతినిధుల బృందం డీఆర్వో ఈ.వెంకటాచారిని కలిసి వినతిపత్రం అందించారు. సూర్యాపేట కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. యాదాద్రిభువనగిరి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ముట్టడి సందర్భంగా పోలీసులు ఆశాలను, నాయకులను అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. అనంతరం సొంతపూచీకత్తుపై విడుదల చేశారు. నల్లగొండ జిల్లా కేంద్రంలో ర్యాలీగా వెళ్లి కలెక్టరేట్‌ను ముట్టడించారు. ఈ సందర్భంగా పోలీసులకు, ఆశాలకు తోపులాట జరిగింది. కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ ఎదుట మహాధర్నా చేశారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలో కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చారు.

బీజేపీని గద్దెదించాల్సిందే

(మొదటిపేజీ తరువాయి)

కూడా ఇది స్పష్టం చేస్తున్నాయని పేర్కొన్నారు. మహిళలపై లైంగిక వేధింపులు, దాడులు జరిగినప్పటికీ, చర్యలు మాత్రం శూన్యమని అన్నారు. కేంద్రంలో, వివిధ రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న బీజేపీ మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు మహిళలపై అవమానకర, అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని, కానీ వారిపై చర్యలు తీసుకోవడం లేదన్నారు. పైగా ప్రభుత్వ పెద్దలు వారికి అండగా నిలుస్తున్నారని విమర్శించారు. పార్లమెంట్ ను కూడా మహిళలను అవమానించేందుకు వేదికగా బీజేపీ నేతలు ఉపయోగించుకోవడం దారుణమన్నారు. మహిళలను వంటింటికే పరిమితం చేయాలనే, మహిళను రెండో తరగతి వ్యక్తిగా గుర్తించే.. ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాన్ని ఓడించాలని, మనుస్మృతిని అంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రస్తుత బీజేపీ, ఆర్ఎస్ఎస్ ప్రభుత్వ క్రూరమైన, నిరంకుశ స్వభావాన్ని ఎత్తిచూపారు. మానవ హక్కులపై తీవ్రమైన దాడికి బీజేపీ ప్రయత్నిస్తోందని దుయ్యబట్టారు. దేశంలో భావ ప్రకటన స్వేచ్ఛకు ముప్పు పొంచి ఉందని, న్యూస్‌క్లిక్‌పై వేటు ఇందుకు ఉదాహరణ అని అన్నారు. న్యూస్‌క్లిక్ వంటి స్వతంత్ర మీడియాపై దాడిని ఆపాలని పిలుపునిచ్చారు. ఈ ఫాసిస్టు ప్రభుత్వం ఉపా చట్టం కింద అరెస్టు చేసిన న్యూస్‌క్లిక్ జర్నలిస్టులను వెంటనే విడుదల చేయాలని సమావేశం డిమాండ్ చేశారు.

దేశం నలుమూలల నుంచి తరలివచ్చిన మహిళల ఉత్సాహం, పోరాటపటిమ మోడీ ప్రభుత్వానికి ఒక హెచ్చరిక పంపించాయన్నారు. వారి కార్పొరేట్ అనుకూల, మహిళా వ్యతిరేక మతపరమైన చర్యలతో ప్రజలు విసిగిపోయారని పేర్కొన్నారు. మహిళలను మతపరమైన మార్గాల్లో విభజించి, ద్వేషపూరిత రాజకీయాలక పాల్పడుతున్న నరేంద్ర మోడీ-అమిత్ షా ద్వయం దుష్ట ప్రణాళికను విఫలం చేయడానికి మహిళలు తమ నిబద్ధతను పునరుద్ఘాటించారు. మహిళల ఈ భారీ సమీకరణతో 2024లో ఈ ప్రజా వ్యతిరేక మోడీ ప్రభుత్వాన్ని జాతీయ ప్రయోజనాల దృష్ట్యా తరిమికొట్టాలని ప్రజాస్వామ్య పౌరులందరికీ పిలుపునిచ్చారు. ఈ ర్యాలీని ఉద్దేశించి ఐద్వా ఉపాధ్యక్షురాలు సుభాషిణి అలీ, మాలిని భట్టాచార్య, సుధా సుందరరామన్, కేకే శైలజ టీచర్, కోశాధికారి ఎస్.పుణ్యవతి, కేరళ రాష్ట్ర కార్యదర్శి సిఎస్ సుజాత, బెంగాల్ రాష్ట్ర కార్యదర్శి కనినైనికా ఘోష్, త్రిపుర రాష్ట్ర అధ్యక్షురాలు రమణి దెబ్బర్మ మాట్లాడారు. ఈ ర్యాలీకి ఏఐకేఎస్ అధ్యక్షుడు అశోక్ ధావలే, సీఐటీయూ అఖిల భారత కార్యదర్శి ఎఆర్ సింధు, డివైఎఫ్ఐ అఖిల భారత ప్రధాన కార్యదర్శి హిమఘ్నరాజ్ భట్టాచార్య, వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి వెంకట్, ఎస్ఎఫ్ఐ అఖిల భారత అధ్యక్షులు విపి సాను, సీపీఐ(ఎం) ఎంపీలు వి.శివదాసన్, ఎఎ రహీమ్ సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అరుణ జ్యోతి, మల్లు లక్ష్మీ, ఏపి నుంచి సత్యవతి, రమణి, పూర్ణ, శ్రీదేవి, ప్రియాంక, మస్తాన్‌బి పాల్గొన్నారు. తొలుత జన నాట్య మంచ్ కళాకారులు గీతాలతో ఆలోపింపచేశారు.

హస్తం హవా

(మొదటిపేజీ తరువాయి)

40 సీట్లల్లో కమ్యూనిస్టులు ప్రభావం చూపుతారు. అధికార పార్టీపై ఉన్న వ్యతిరేకతను సొమ్ము చేసుకోవాలనే బీజేపీ ఆశలు గల్లంతు అవుతున్నట్టు వెల్లడించింది. కారు, కమలం ఒక్కటే అనే అంశాన్ని ఓటర్లు జీర్ణించుకోలేక పోతున్నారని విశ్లేషించింది. ఇన్నాళ్లు వేర్వేరుగా నటించిన బీజేపీ, బీఆర్ఎస్...నేడు కలిసి నటిస్తున్నాయని ఓటర్లు భావిస్తున్నట్టు తెలిపింది. ఈ క్రమంలో కమలం ఆశించిన ఫలితాలను రాబట్టలేకపోతున్నదని చెపుతోంది. పాత బస్తీలో ఎంఐఎం తన పట్టు నిలుపుకునే అవకాశం ఉన్నట్టు పేర్కొంది. అక్కడ ఎంఐఎంను ఢీ కొట్టే బలమైన పార్టీ లేకపోవడంతో ఓటర్లు విధిలేని పరిస్థితుల్లోనే గాలి పటం వైపు మొగ్గుచూపుతున్నట్టు అభిప్రాయపడింది. ఈ కారణంతోనే గాలి పటం స్థిరంగా నిలబడనుంది. కాంగ్రెస్ ప్రకటించిన గ్యారంటీలు ప్రజలను ప్రభావితం చేస్తున్నట్టు తెలిపింది. రైతులు, నిరుద్యోగుల్లో బీఆర్ఎస్ పార్టీపై తీవ్ర వ్యతిరేకత నెలకొంది. బీసీలు, మైనార్టీల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు పెరుగుతున్నట్టు వెల్లడించింది. నిజామాబాద్, మెదక్ లోకసభ స్థానాల్లో బీఆర్ఎస్ పట్టు నిలుపుకోనుంది. ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, నల్గొండ, జహీరాబాద్ లోకసభ స్థానాల్లో ఎక్కువ సంఖ్యలో అసెంబ్లీ స్థానాలను కాంగ్రెస్ దక్కించుకునే అవకాశం ఉందని లోక్‌పోల్ అంచనా వేసింది.



అల్లు అర్జున్

నవచిత్రం

మరో అరుదైన ఘనత

జాతీయ చలన చిత్ర పురస్కారాల చరిత్రలో జాతీయ ఉత్తమ నటుడిగా అవార్డుని కైవసం చేసుకున్న తొలి తెలుగు కథానాయకుడిగా నిలిచిన అల్లుఅర్జున్ తాజాగా మరో అరుదైన ఘనతని సాధించారు. ఆయన మైనపు విగ్రహాన్ని మేడమ్ టుస్సాడ్స్ దుబాయ్‌లో ఉంచేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇదొక విశేషమైతే, 'మేడమ్ టుస్సాడ్స్ దుబాయ్'లో మైనపు విగ్రహం ఉన్న మొదటి తెలుగు నటుడిగా ఐకాన్ స్టార్ అల్లుఅర్జున్ రికార్డ్ క్రియేట్ చేయబోతుండటం మరో విశేషం.

మేడమ్ టుస్సాడ్స్ దుబాయ్ ప్రతినిధులు అల్లు అర్జున్ కొలతలు తీసుకుంటున్న వీడియో ఒకటి వైరల్ రీసెంట్‌గా బాగా అవుతోన్న విషయం తెలిసిందే. ఈ సంవత్సర ప్రారంభంలో దుబాయ్‌లోని మేడమ్ టుస్సాడ్స్‌లో ప్రముఖులు, కళాకారుల మధ్య ఒక సిట్టింగ్ జరిగింది. ఇందులో ఒక్కొక్కరి నుంచి 200కి పైగా కొలతలను వారు సేకరించారు.

అద్భుతమైన మైనపు విగ్రహాలను రూపొందించడానికి డీటైల్డ్‌గా కొలతలు తీసుకునే ప్రక్రియ ఎప్పటి నుంచో ఉంది. ఈ కొలతలతో వారు రూపొందించే విగ్రహాల పక్కన ఒరిజనల్ వ్యక్తులు నిలబడినా.. ఎవరు నార్మల్ పర్సనో కనిపెట్టడం కష్టమయ్యేంత అద్భుతంగా మైనపు విగ్రహాన్ని రూపొందిస్తారు.

'అల్లు అర్జున్ నేడు ప్రపంచానికి తెలిసిన నటుడు. తన విలక్షణమైన నటనతో గ్లోబల్ రేంజ్ గుర్తింపును సొంతం చేసుకున్నారు. ప్రాంతీయ సరిహద్దులను అధిగమించారు. ప్రపంచవ్యాప్తంగా తెలుగు మాట్లాడే వారినే కాకుండా.. ఇతర భాషల వారిని సైతం తన అసాధారణమైన నటనా పటిమతో ఫ్యాన్స్ అయ్యేలా చేసుకున్నారు. అలాంటి అసాధారణ ప్రతిభగల నటుడి మైనపు విగ్రహాన్ని మా మ్యూజియంలో పెట్టడం ఆనందంగా ఉంది' అని దుబాయ్‌లోని మేడమ్ టుస్సాడ్స్ మ్యూజియం ప్రతినిధులు తెలిపారు.

ఇదిలా ఉంటే, లండన్, సింగపూర్‌లల్లో ఉన్న మేడమ్ టుస్సాడ్స్ మ్యూజియంలో ఇప్పటికే మన తెలుగు సెలబ్రిటీలు ప్రభాస్, మహేష్‌బాబు, శ్రీదేవి, కాజల్ తదితరుల మైనపు విగ్రహాలు ఇప్పటికే ఉన్నాయి. అయితే దుబాయ్‌లో ఉన్న మేడమ్ టుస్సాడ్స్ మ్యూజియంలో ఏర్పాటు చేయబోయే తొలి తెలుగు నటుడి మైనపు విగ్రహం అల్లుఅర్జున్‌ది కావడం ఆనందించదగ్గ విషయం. అల్లు అర్జున్, సుకుమార్ కాంబినేషన్‌లో ప్రస్తుతం తెరకెక్కుతున్న 'పుష్ప ది రూల్' వచ్చే ఏడాది ఆగస్ట్15న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీ అవుతోంది.







మాందాపూర్ పేదలకు పాసుపుస్తకాలివ్వాలి

- మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ పట్టిలిస్తే.. ధరణీలో తొలగించారు
- పదేండ్లుగా సాగు చేస్తున్న పేద రైతులకు న్యాయం చేసే వరకు ఉద్యమిస్తాం : తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి శోభన్‌నాయక్
- మాందాపూర్ నుంచి సంగారెడ్డి వరకు మండుటెండలో పాదయాత్ర
- ధరణిలో పేర్లు నమోదు చేయాలని కలెక్టర్‌తో చర్చలు



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

మాందాపూర్‌కు చెందిన పేద రైతులకు వెంటనే పాసుపుస్తకాలివ్వాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి శోభన్‌నాయక్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం మాందాపూర్ గ్రామంలో సర్వే నెంబర్ 22లో మన్మోహన్‌సింగ్ ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు పేదల్ని గుర్తించి పట్టాలిచ్చారు. అప్పటి నుంచి రైతులు భూముల్ని సాగు చేసుకుంటున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ధరణీ పేరిట ఆ పేద రైతుల పేర్లను తొలగించడంతో కొత్త పట్టాదారు పాసుపుస్తకాలు రాలేదు. దాంతో రైతులు పోరాడుతున్నారు. అధికారులపై ఒత్తిడి తెచ్చేందుకు తెలంగాణ రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గురువారం మాందాపూర్ నుంచి సంగారెడ్డి కలెక్టరేట్ వరకు మండుటెండల్లో వందలాది మంది మహిళా రైతులు పాదయాత్ర నిర్వహించారు. పాదయాత్రను ప్రారంభించిన శోభన్‌నాయక్.. కలెక్టరేట్ వరకు రైతులతో కలిసి నడిచారు. అనంతరం జిల్లా కలెక్టర్ శరత్‌కు వినతిపత్రం ఇచ్చి ధరణిలో తొలిగించిన రైతుల పేర్లు నమోదు చేసి పట్టాదారు పాసుపుస్తకాలివ్వాలని కోరారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సర్వే నెంబర్ 22లో ఉన్న ప్రభుత్వ భూమిని నిరుపేద మహిళా రైతులకు ఉమ్మడి రాష్ట్రంలో ఎకరం, అరెకరం చొప్పున పంపిణీ చేయడంతో అప్పటి నుంచి రైతులు భూమిని నమ్ముకుని జీవనం సాగిస్తున్నారన్నారు. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ధరణీ పేరిట నిరుపేద రైతుల పేర్లను తొలగించడంతో వారికి పట్టాదారు పాసుపుస్తకాలు రాలేదన్నారు. దాంతో పంట రుణాలు, రైతు బంధు, రైతు బీమా, పంట నష్టపరిహారం వంటి పథకాలేవీ వర్తించక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అకాల మరణం చెందిన రైతులకు తమ పేర్లు ధరణిలో నమోదు కాకపోవడంతో రైతు బీమా వర్తించలేదని, దీని వల్ల ఆ కుటుంబాలు వీధిన పడ్డాయని గుర్తు చేశారు. మాందాపూర్ రైతులకు కొత్త పాసుపుస్తకాలిచ్చి న్యాయం చేయాలని కలెక్టర్‌ను కోరారు. అనంతరం సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు మాట్లాడుతూ.. మాందాపూరం రైతులకు న్యాయం జరిగే వరకు పోరాడుతామని స్పష్టంచేశారు. ధరణీ వచ్చాక అనేక గ్రామాల్లో పేద రైతులకు అసైన్డ్ చేయబడిన భూములన్నీ కూడా నిషేదిత జాబితాలో పెట్టడం వల్ల వందలాది కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె.రాజయ్య, యాదవరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.నర్సింహులు, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు నరసింహారెడ్డి, నాయకులు అమృతమ్మ, మరియమ్మ, సువర్ణ, రాములు, అంజయ్య, కమలమ్మ సుజాత తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నీచ రాజకీయాలు చేస్తోంది

- ఎరుకల జాతి ఎదుగుదలకు సొసైటీ ఏర్పాటు..
- నామినేటెడ్ ఎమ్మెల్సీగా అవకాశమిస్తే తప్పా : మంత్రులు హరీశ్ రావు, సత్యవతి రాథోడ్

నవతెలంగాణ-మెదక్

దేశంలో బీజేపీ ప్రభుత్వం గవర్నర్‌ను అడ్డంపెట్టుకుని నీచ రాజకీయాలు చేస్తోందని, ఎరుకల కులానికి నామినేటెడ్ ఎమ్మెల్సీ అవకాశం ఇస్తే గవర్నర్ తిరస్కరించారని మంత్రులు హరీశ్‌రావు, సత్యవతి రాథోడ్ తెలిపారు. మెదక్ జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రూ.60 కోట్లతో ఎరుకల సాధికారత కార్యాక్రమాన్ని గురువారం ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ హేమలతతో కలిసి మంత్రులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో మొదటి సారి మెదక్‌లో ఎరుకల కులాల ఎదుగుదలకు సొసైటీలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఎరుకల కులం నుంచి ఎమ్మెల్యేగా గెలవాలంటే కష్టంగా ఉన్న నేపథ్యంలో నామినేటెడ్ ఎమ్మెల్సీగా తీసుకోవాలని అవకాశం ఇస్తే.. గవర్నర్ తిరస్కరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎరుకల, నుంచి ఒకరికి, విశ్వ బ్రాహ్మణ కులంలో ఇంకొకరికి ఎమ్మెల్సీ అవకాశం కల్పించామన్నారు. ఇలాంటి వారిని గవర్నర్ తిరస్కరించం అన్యాయమన్నారు. ఇలా బీజేపీ గవర్నర్‌ను అడ్డుపెట్టుకొని రాజకీయం చేస్తోందని, వారికి గట్టి గుణపాఠం చెప్పాలన్నారు. ఉత్తరప్రదేశ్‌లో బీజేపీ వాళ్ళకు నామినేట్ పదవులు కట్టబెట్టారని, అక్కడ ఒక నీతి, మన రాష్ట్రంలో ఒక నీతా అని ప్రశ్నించారు. కులాలు, జాతుల గురించి ఆలోచించిన వ్యక్తి కేసీఆర్ అని తెలిపారు.

చంద్రబాబు నాయుడు పందులు, మేకలను బ్యాన్ చేశారని, చివరకు అందరూ కలిసి ఆయన్నే బ్యాన్ చేశారని మంత్రి హరీశ్‌రావు అన్నారు. జైల్లో ఉన్న ఆయన గురించి మాట్లాడుకోవడం వద్దులే అని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. విద్యా వైద్యంలో గిరిజనులకు 6 నుంచి 10 శాతం రిజర్వేషన్ వల్ల ఇంజనీరింగ్, వైద్యం లాంటి ఉన్నత చదువుల్లో వారు రాణిస్తున్నారని తెలిపారు. పిల్లల చదువులు, జీవితాలతో రాజకీయం చేస్తున్న బీజేపీ బ్యాక్ డోర్ రాజకీయాలు మానుకోవాలని హెచ్చరించారు.

ఎరుకలకు ప్రాథమికంగా ప్రభుత్వ భూములు ఇచ్చి ఆర్థిక సాయం అందించి సొసైటీలుగా అవకాశం కల్పిస్తామన్నారు. ఇలా 3 దశల్లో వారి అభివృద్ధికి ప్రభుత్వం సహకారం అందిస్తున్నట్టు తెలిపారు. సొసైటీలు, స్లాటర్ హౌస్‌లు, కోల్డ్ స్టోరేజీలు, రవాణా సౌకర్యాలు, ఆన్‌లైన్ వ్యాపార మెళకువలలో ప్రావీణ్యం పెంపొందించడం జరుగుతుందన్నారు. పెంచిన పందులను హైదరాబాద్ తరలించడానికి వాహ నాలు అందుబాటులోకి తెస్తామని తెలిపారు. మెదక్ నుంచి ఇతర ప్రాంతాలకు ఎక్స్‌పోర్ట్ సౌకర్యాన్ని కూడా కల్పిస్తామన్నారు. వచ్చే ఆర్థిక సంవత్స రంలో కుల అభివృద్ధికి మరింత ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు. కార్యక్రమం లో కలెక్టర్ రాజర్షి షా, అదనపు కలెక్టర్లు వెంకటేశ్వర్లు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సమ్మెతో సమస్యల పరిష్కారం

- అంగన్‌వాడీల పోరాటం విజయవంతం

:యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జయలక్ష్మి

నవ తెలంగాణ -వనపర్తి

సమ్మె ద్వారా సమస్యలను పరిష్కరించుకోవడంలో అంగన్వాడీ వర్కర్లు విజయవంతమయ్యారని తెలంగాణ అంగన్‌వాడీ వర్కర్స్ (టీచర్స్) అండ్ హెల్పర్స్ (సీఐటీయూ) యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జయలక్ష్మి అన్నారు. వనపర్తిలో గురువారం అంగన్‌వాడీల సమ్మె విజయోత్సవ సభ నిర్వహించారు. సమ్మెలో చురుకుగా పాల్గొన్న అంగన్వాడీ కార్యకర్తలను సన్మానించారు. ఈ సందర్భంగా జయలక్ష్మి మాట్లాడుతూ.. సమ్మెలో ఉన్నపుడు మాట్లాడబోం అన్న ప్రభుత్వం దిగొచ్చే విధంగా చేశామని చెప్పారు. యూనియన్లతో రెండుసార్లు జరిపిందని, ఆ తర్వాత పీఆర్సీ కమిటీ వేసిందని చెప్పారు. అంగన్‌వాడీలకు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా ఐదు శాతం ఐఆర్ వర్తింపజేయటం, పీఆర్సీ ఫైనల్ చేసేటపుడు వేతనాలు పెంచుతామని ప్రభుత్వం హామీ ఇచ్చిందన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్స్‌కు రూ.2 లక్షలు, ఆయాలకు రూ.లక్ష పెంచుతామని చెప్పారని తెలిపారు. 65 సంవత్సరాల లోపు రిటైర్మెంట్ కోరితే, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇస్తామన్నారని చెప్పారు. మినీ అంగన్వాడీ కేంద్రాలను మెయిన్ అంగన్వాడీ కేంద్రాలుగా కేంద్రం ఇప్పటికే అప్ గ్రేడ్ చేస్తూ గైడ్‌లైన్స్ ఇచ్చిందని, రాష్ట్రం ప్రభుత్వం ద్వారా కూడా గైడ్ లైన్స్ ఇస్తామని మంత్రి చెప్పారన్నారు. రెండు లక్షల ప్రమాద బీమా సౌకర్యం అమలు చేస్తామని చెప్పారన్నారు. సమ్మె కాలం వేతనాలు చెల్లిస్తామన్నారు. మే నెల సెలవులు, టీఏ, డీఏలు, ఆగస్టు 18న ఐసీడీఎస్ మంత్రి సత్యవతి రాథోడ్ ఇచ్చిన హామీల్లో మిగిలిన అంశాలు పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చినట్టు చెప్పారు. సభలో యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు పుట్ట ఆంజనేయులు, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎం.రాజు, జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్, సునీత, అంగన్‌వాడీల యూనియన్ జిల్లా కార్యదర్శి బి.నారాయణమ్మ, జిల్లా ఉపాధ్యక్షులు బి.కవిత తదితరులు పాల్గొన్నారు.

Printed And Published By Nandayala Narsimha Reddy On Behalf Of Navatelangana Printers Private Limited, Printed At Nava Telangana Printers Private Limited Near Manair Hanuman Temple, Godavarikhani Bypass Road, Housing Board Colony, Karimnagar-505001, Telangana State, Published At Navatelangana Printers Private Limited, Near Manair Hanuman Temple, Godavarikhani Bypass Road, Housing Board Colony, Karimnagar-505001, Telangana State. Editor : R.Sudha Bhaskar. TEL TEL/2015/60887.